WWW.nindam.co.in
తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, అక్టోబర్ 11, 2024 | సంపుటి - 21 | సంచిక 24 | వెల - 7 | పేజీలు - 12

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## అంచెలంచెలుగా ఎదిగిన రతన్ టాటా

### దేశ,విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసన

- ఉప్పును అయోడైజ్డ్ ఉప్పుగా మార్చిన మేధావి
- ప్రేమ ఫలించకపోవడంతో బ్రహ్మచారిగా జీవితం
- ఉద్యోగులంటే అమిత ప్రాణం
- వారి సంక్షేమానికి వెనక్కి తగ్గని వైనం
- ముంబై దాడుల సందర్భంగా అండగా నిలిచిన రతన్

04

**ముంబై, నినాదం:** ముంబయిలోని తాజ్ హోటల్‌లో 2008లో ఉగ్రదాడి జరిగింది. ఆ సమయంలో రతన్ టాటా చూపించిన ఉదారత ఎంతో గొప్పది. హోటల్ సిబ్బందితోపాటు బాధితులుగా మారిన వారందరికీ అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. దానికి కట్టుబడి ఉన్నారు. వ్యాపార సామ్రాజ్యాన్ని ప్రపంచ వ్యాప్తంగా విస్తరించే క్రమంలో ఆయన ఎప్పుడూ భారతీయ విలువలు, సంస్కృతిని విస్మరించలేదు. భారతీయుడిగా గర్వప డుతూ.. ఆధునిక వ్యాపారంలోనూ ప్రపంచంతో పోటీ పడ్డారు. ద్యోగుల పట్ల ఆయన ఎంతో శ్రద్ధ చూపేవారు. సంక్షోభ సమయాల్లో ఉద్యోగుల సంక్షేమం కోసం పాటుపడేవారు.

## ఆమ్రపాలి, రొనాల్డ్‌రోస్‌కు.. షాక్

### పలువురు ఐఎఎస్‌లను ఎపికి కేటాయింపు

### వెంటనే రిపోర్టు చేయాలని కేంద్రం ఆదేశాలు



**హైదరాబాద్,అక్టోబర్10(నినాదం):** తెలంగాణలో కొనసాగుతున్న పలువురు ఐఏఎస్ అధికారులను ఏపీ కేడర్‌కు కేటాయిస్తూ కేంద్రం ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు ఆయా ఐఏఎస్ అధికారులు వెంటనే ఏపీలో రిపోర్ట్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా కొనసాగుతున్న ఆమ్రపాలి కాట, విద్యుత్ శాఖ కార్య దర్శిగా కొనసాగుతున్న రోనాల్డ్ రోస్, వాణిప్రసాద్, ప్రశాంతితో పాటు పలువురు అధికారులను ఏపీ కేడర్‌కు కేటాయిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కేడర్ విభజనపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2లో..

## మత్తు'లో ముంచేందుకు సిద్ధం

### దసరా కోసం బెల్ట్ షాపుల్లో మద్యం నిల్వలు

### పట్టించుకోని ఎక్సైజ్ శాఖ

**పెద్దపల్లి ప్రతినిధి(నినాదం):** దసరా అంటేనే చుక్క.. ముక్క. పండక్కి పల్లెలను మత్తులో ముంచేందుకు బెల్ట్ షాప్ నిర్వాహకులు రంగం సిద్ధం చేశారు. సాధారణ రోజుల్లో కంటే దసరా పండుగ వేళ ఉండే గిరాకీని దృష్టిలో ఉంచుకుని బెల్ట్ షాపుల్లో మద్యం నిల్వలు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా2620 అనుమతి పొందిన మద్యం దుకాణాలున్నాయి. వీటి పరిధిలో లెక్కకు మించిన మద్యం బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా వెలిశాయి. రాష్ట్రవ్యా ప్తంగా 12769 గ్రామపంచాయతీలు ఉండగా జనాభాను బట్టి కనిష్టంగా రెండు, గరిష్టంగా పదుల సంఖ్యలో బెల్టు షాపులున్నాయి. గ్రామాల్లో చాలాచోట్ల కిరాణం షాపుల్లో నిత్యా వసర సరుకుల విక్రయాల మాటేలా ఉన్నా మద్యం అమ్మకాలకు కేరాఫ్ గా ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా లక్ష పైనే బెల్ట్ షాపులున్నట్లు అనధికారికా అంచనా. బెల్ట్ షాపులు తొలగి స్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొంది. కానీ అధికారంలోకి వచ్చి 9 నెలల దాటినా ఆ దిశగా కార్యాచరణ ఊసే లేదు. 2లో..

## అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు

- మహారాష్ట్ర ప్రభుత్వ అధికార లాంఛనాలతో నిర్వహణ
- అమిత్ షా, సిఎం షిండే, పారిశ్రామిక దిగ్గజాల నివాళి

2లో..

**రతన్ టాటా అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య పూర్తయ్యాయి. మహారాష్ట్ర ప్రభుత్వ అధికార లాంఛనాలతో నిర్వహించారు. అంతకుముందు పలువురు ప్రముఖులు రతన్ టాటా పార్థివదేహం వద్ద నివాళి అర్పించారు. ప్రజల సందర్శన కోసం టాటా పార్థివదేహాన్ని ఆయన నివాసం నుంచి ఎన్‌సీపీఏ గ్రౌండ్‌కు తరలించారు.**



## తెలుగు రాష్ట్రాలకు కేంద్ర పన్నుల వాటా విడుదల

2లో..

### ఎపికి రూ. 7,211 కోట్లు, తెలంగాణకు రూ. 3,745 కోట్లు



**న్యూఢిల్లీ, నినాదం:** కేంద్ర పనుల్లో రాష్ట్రాలకు చెల్లించాల్సిన వాటాలను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం విడుదల చేసింది. ఇందులో తెలుగు రాష్ట్రాలకు కలిపి దాదాపు రూ.11 వేల కోట్లు విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌కు రూ. 7,211 కోట్లు, తెలంగాణకు రూ. 3,745 కోట్లు విడు దలయ్యాయి. అన్ని రాష్ట్రాలకు కలిపి రూ.1,78,173 కోట్లు రిలీజ్ చేశారు.

## కష్టాలు ఎవ్వరికీ శాశ్వతం కాదు..

### చీకటి తరవాత వెలుగు తప్పదు

- విలువలు, విశ్వసనీయతే శ్రీరామరక్ష
- మోపిదేవికి ఏం అన్యాయం చేశానని వెళ్లాడు
- రేపల్లె నియోజకవర్గ సమీక్షలో జగన్



**అమరావతి, (నినాదం):** 2లో..

కష్టాలు ఎప్పుడూ శాశ్వతంగా ఉండవని.. చీకటి తర్వాత వెలుగు తప్పకుండా వస్తుందని, ఇది సృష్టి సహజమని వైకాపా అధినేత జగన్ చెప్పుకొచ్చారు. విలువలు, విశ్వసనీయతే శ్రీరామరక్ష అని అన్నారు. వ్యక్తిత్వమే మనల్ని ముందుకు నడిపిస్తుంది.. మనం చేసిన మంచి పనులు ఎక్కడికీ పోలేదు. మనం చేసిన మంచి ప్రతి ఇంట్లో ఉందని పేర్కొన్నారు.

## పదవుల కోసం ఏనాడూ పాకులాడలేదు

### సీఎం రేవంత్ ఆరోపణలను తిప్పికొట్టిన వినోద్



**హైదరాబాద్, నినాదం:** 2లో..

తాను పదవుల కోసం ఏనాడూ పాకులాడ లేదు.. నా చరిత్ర అందరికీ తెలుసు అని బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంపై తుపాకీ పెట్టిన రేవంత్ రెడ్డా నా గురించి మాట్లాడేది అని వినోద్ కుమార్ చురక లంటించారు. తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు.నాకు ఓడిపోతే కేసీఆర్ ఉద్యోగం ఇచ్చారని రేవంత్ మాట్లాడారు.






## ఆడి పాడారు.. సాగనంపారు

### ఘనంగా ముగిసిన బతుకమ్మ వేడుకలు

### పలుచోట్ల వర్షంతో అసౌకర్యం




**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్10(నినాదం):**

**బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో..**
**రామ రామ రామ ఉయ్యాలో.. రామనే శ్రీరామ ఉయ్యాలో..**
**కలవారి కోడలు ఉయ్యాలో.. కనకమ హాలక్ష్మి ఉయ్యాలో..**

చిత్తూ చిత్తూల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ..బంగారు బొమ్మ దొరికేనమ్మ ఈ వాడలోనా.. ఏమేమి పువ్వప్పునే గౌరమ్మ.. ఏమేమి కాయప్పునే గౌరమ్మ..

ఇలా అనేక పాటలు తెలంగాణ జిల్లాల్లోని పల్లెలు, పట్టణాల్లో మార్మోగాయి. జానప దులు.. ఇతివృత్తాలు..డీజే పాటలతో ఆడప డుచులు ఆడి పాడారు. చప్పట్ల సందడి, కోలల మోతలతో మహిళా లోకం బతుకమ్మ ఆటలో లీనమయ్యారు. చివరి రోజు కావడంతో అలసట వచ్చేదాకా ఆడి పాడారు. చెరువులకు చేర్చి నిమజ్జనం చేశారు.

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా ముగిశాయి. సద్దుల బతుకమ్మను ఆడపడుచులు ఆడి, పాడి సాగనంపారు. చివరి రోజు కావడంతో మహిళలు బతుకమ్మలను అందంగా ముస్తాబు చేసి వేడుకలకు హాజరయ్యారు. తమ ప్రత్యేకత చాటుతూ వివిధ ఆకృతుల్లో బతుకమ్మలను తీర్చిదిద్దారు. రాత్రి 7 గంటల నుండి అర్ధరాత్రి వరకు మహిళలు బతుకమ్మ ఆట కొనసాగించారు. డీజే పాటలకు నృత్యాలు, కోలాటాలతో సందడి చేశారు. పలుచోట్ల పోటీలు నిర్వహించి అందంగా పేర్చిన బతుకమ్మలకు బహుమతులు అందజేశారు. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన మహిళా నాయకురాళ్లు, ప్రజా ప్రతినిధులు వేడుకల హాజరై బతుకమ్మ ఆడారు. అనంతరం చెరువుల్లో, వాగుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. . తొమ్మిది రోజులపాటు రోజుకోరూపంలో కొలిచిన బతుకమ్మను చివరి రోజున సత్తుపిండి, పెరుగన్నం, పులిహోర, కొబ్బరన్నం తదితర ఆహార పదార్థాలను, పండ్లను నైవేద్యంగా సమర్పించారు. పోయిరా బతుకమ్మ మళ్ళీ రా.. అంటూ వీడ్కోలు పలికారు. పరస్పరం వాయినాలు పుచ్చుకున్నారు. ఇదిలా ఉంటే రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల కురిసిన వర్షం బతుకమ్మ వేడుకలకు అసౌకర్యం కలిగించింది. పంచాయతీలు, మున్సిపాలిటీలు,కార్పొరేషన్లు బక్కమ నిమజ్జనం కోసం చెరువుల వద్ద లైటింగ్ ఏర్పాటు చేశాయి.

## నోబెల్ సాహిత్యం విజేత దక్షిణ కొరియా రచయిత హాన్‌కాంగ్

**స్టాక్‌హోం, నినాదం:** దక్షిణ కొరియా రచయిత హాన్‌కాంగ్‌ను సాహిత్యంలో నోబెల్ బహుమతి వరించింది. గత మూడు రోజులుగా సైన్స్ విభాగాల్లో బహుమతులు ప్రకటిస్తున్న నోబెల్ బృందం వరుసగా గురువారం సాహిత్యంలో ఈ అవార్డును ప్రకటించింది. చారిత్రక గాయాలను ఎదుర్కొంటూ, మానవ జీవితం లోని దుర్బలత్వాన్ని బట్టబయలు చేసే హృద్యమైన కవిత్వానికి నోబెల్ బహుమతి లభించింది. 2లో..




## ఇద్దరు బిజెపి నేతల నగ్న వీడియోలు

### వీడియో వ్యవహారంపై పార్టీ విచారణ

**గుంటూరు, నినాదం:** 2లో..

గుంటూరు జిల్లాలలో ఇద్దరు బిజెపి నేతల నగ్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. బిజెపి పార్టీకి చెందిన మహిళతో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వీడియో కాల్ మాట్లాడుతూ నగ్నంగా కనిపించిన వీడియో ఒకటి సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. ఈ వీడియో బయటకు రావడంతో బిజెపి నాయకత్వం అప్రమత్తమైంది.




## లావోస్ చేరుకున్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, నినాదం:** రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాని మోడీ లావోస్ చేరుకున్నారు. లావోస్ ప్రధాని సోనెక్స్ సిఫాండోన్ ఆహ్వానం మేరకు మేరకు లావోస్ చేరుకున్న ప్రధాని రెండు రోజుల పాటు అక్కడ పర్యటించనున్నారు. ఆసియాన్` ఇండియా సమ్మిట్, తూర్పు ఆసియా సదస్సుల్లో ప్రపంచ నేతలతో చర్చల కోసం ఎదురుచూస్తున్నానని ప్రధాని గురువారం ఎక్స్‌లో పేర్కొన్నారు. సమగ్ర వ్యూహాత్మక భాగ స్వామ్యంలో పురోగతిని సమీక్షించడానికి, సహకారం భవిష్యత్తు దిశను రూపొందించడానికి ఆసియన్ నేతలతో చర్చిస్తానని ప్రధాని మోడీ పేర్కొన్నారు.

## కష్టాలు ఎవ్వరికీ శాశ్వతం కాదు..

**మొదటిపేజీ తరువాయి**

రేపల్లె నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులతో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ...రేపల్లె నియోజకవర్గంలో అనుకోని పరిస్థితులు ఉత్పన్నమయ్యాయన్నారు. కార్యకర్తలు ఏ గ్రామంలోనైనా ఈ పనులన్నీ చేశామని గర్వంగా చెప్పుకోగలరన్నారు. చంద్రబాబులా అబద్దాలు ఆడలేకపోయామని విమర్శించారు. చంద్రబాబు అబద్దాలతో పోటీపడలేకపోయామన్నారు. ఒకవేళ అలాంటి అబద్దాలు చెప్పినా.. ఇవాళ ప్రజల ముందుకు వెళ్లలేని పరిస్థితి ఉండేదన్నారు. తెలుగుదేశం కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లలేని పరిస్థితి ఏర్పడిరదన్నారు. పిల్లలు రూ.15వేలు గురించి అడుగుతారు.. మహిళలు రూ.18వేలు గురించి అడుగుతారు.. పెద్దవాళ్లు రూ.48వేల గురించి అడుగుతారు.. మన హయాంలో ఇసుక మీద ప్రభుత్వానికి డబ్బులు వచ్చేవి.. ఇవాళ ఉచితం లేదు కానీ రెట్టింపు కన్నా, ఎక్కువరేట్లకు అమ్ముతున్నారని అంటూ మండిపడ్డారు. చంద్రబాబు అబద్దాలు చెప్పారని.. ప్రజలను అబద్దాలతో మోసం చేశారన్నారు. ఆ మోసాలకు గురైన ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నారు. అన్నీ చేసిన వైసీపీకే ఇలా అయితే, ప్రజలను ఇంతలా మోసం చేసిన చంద్రబాబును ప్రజలు ఏం చేస్తారో అని... చంద్రబాబుకు సింగిల్ డిజిట్ కూడా ఇవ్వరంటూ వ్యాఖ్యలు చేశారు. పార్టీని వీడి మోపిదేవి వెంకటరమణ వెళ్లిపోవడం బాధాకరమన్నారు. మోపిదేవి వెంకటరమణ విషయంలో ఎప్పుడూ తప్పు చేయలేదన్నారు. ఏరోజైనా మోపిదేవి వెంకటరమణకి మంచే చేశామని చెప్పుకొచ్చారు. తాను ఎమ్మెల్యేగా ఓడిపోయినా మంత్రి పదవి ఇచ్చామని తెలిపారు. మండలిని రద్దు చేయాలన్న ఆలోచన వచ్చినప్పుడు ఆయన పదవిపోకుండా అడిగిన వెంటనే రాజ్యసభకు పంపామన్నారు. ఒక మత్స్యకారుడికి తొలిసారిగా రాజ్యసభ ఇచ్చిన ఘనత వైసీపీదన్నారు. ఇప్పుడు గణెళిష్‌కు మీ మద్దతు చాలా అవసరం.. కష్టాలు కొత్తేమీ కాదు.. రాజకీయాల్లో కష్టాలు శాశ్వతం కాదు. మా నాన్న ముఖ్యమంత్రి.. అయినా కష్టాలు వచ్చాయి. పెద్దవాళ్లంతా ఏకమయ్యారు, తప్పుడు కేసులు పెట్టారు. 16 నెలలు జైల్లో పెట్టారు, వేధించారు. అయినా ప్రజలు ముఖ్యమంత్రిగా ఆశీర్వదించలేదా? మంచివైపు దేవుడు తప్పకుండా ఉంటాడు అంటూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు.

## తెలుగు రాష్ట్రాలకు కేంద్ర పన్నుల వాటా విడుదల

అక్టోబరు, 2024లో చెల్లించాల్సిన సాధారణ వాయిదాకు అదనంగా ఒక ముందస్తు వాయిదా వేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. ముందస్తు వాటాగా రూ. 89,086.50 కోట్లతో కలిపి మొత్తం రూ. 1,78,173 కోట్లు రిలీజ్ చేసింది. పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రాలు మూలధన వ్యయాన్ని వేగవంతం చేయడానికి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని కేంద్రం తెలిపింది. రాష్ట్రాలు అభివృద్ధి, సంక్షేమ వ్యయాలకు ఆర్థిక సాయం అందించడానికి నిధులు విడుదల చేసినట్లు తెలిపింది.

## పదవుల కోసం ఏనాడూ పాకులాడలేదు

తెలంగాణ ఉద్యమంలో ఆరంభం నుంచి నేను ఉన్నాను. నేను తెలంగాణ కోసం ఎంపీగా రాజీనామా చేసి గెలిచాను. ఢల్లీలో తెలంగాణ కోసం 32 పార్టీలను ఒప్పించేందుకు కేసీఆర్‌తో కలిసి ప్రయత్నించాను. ప్లానింగ్ బోర్డు చైర్మన్‌గా నా భాద్యతను తెలంగాణ అభివృద్ధి కోసం నిర్వర్తించాను. నా గురించి సీఎం హేళనగా మాట్లాడారు కనుకే స్పందిస్తున్నానని వినోద్ కుమార్ తెలిపారు.కేసీఆర్ ఉద్యోగాలు ఇచ్చినా మేము ప్రచారం చేసుకోలేదు. మేము ఉద్యోగాలు ఇస్తే నియామక పత్రాలు పోస్టులో వెళ్ళేవి. ఇపుడు ఎల్బీ స్టేడియంలో ఇస్తున్నారు. మేమిచ్చిన నోటిఫికేషన్లకు ఉద్యోగాలు ఇచ్చి ప్రచారం చేసుకుంటున్నారు. 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చాక ప్రచారం చేసుకోండి. కేసీఆర్ వల్లే తెలంగాణ వచ్చిందన్న రేవంత్ ఇపుడు కొరివి దయ్యం అంటున్నారు. రేవంత్ రెడ్డికి ఎన్ని నాలుకలు ఉన్నాయి..? రేవంత్ ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన నోటిఫికేషన్లు లేనే లేవు అని వినోద్ కుమార్ స్పష్టం చేశారు.

## నోబెల్ సాహిత్యం విజేత

కాగా, దక్షిణ కొరియా రచయిత నోబెల్ బహుమతికి ఎంపిక కావడం ఇదే మొదటిసారి. 53 ఏళ్ల హాన్ కాంగ్ 1993లో 'లిటరేచర్ అండ్ సొసైటీ' అనే మ్యాగజైన్‌లో అనేక కవితలను ప్రచురించడం ద్వారా తన వృత్తిని ప్రారంభించింది. 1995లో 'లవ్ ఆఫ్ యెయోసు' అనే చిన్న కథా సంకలనంతో ఆమె గద్య ప్రవేశం జరిగింది, ఆ తర్వాత అనేక ఇతర గద్య రచనలు, నవలలు మరియు చిన్న కథలు రెండూ వచ్చాయి. 2016లో 'ది వెజిటేరియన్' అన్న నవలకు అంతర్జాతీయ బుకర్ ప్రైజ్‌ను గెలుచుకున్నారు. మాంసాహారం మానేయాలని మహిళ తీసుకున్న నిర్ణయం వల్ల కలిగిన వినాశకరమైన పరిణామాలను ఈ నవల వివరిస్తుంది. సాహిత్యంలో నోబెల్ బహుమతిని 1901 నుండి ప్రదానం చేస్తున్నారు, సంవత్సరాలుగా 120 మంది గ్రహీతలతో. మొత్తం 116 సార్లు అవార్డు అందించబడిరది, వారిలో 103 మంది పురుషులకు మరియు 17 మంది మహిళలకు మాత్రమే ఉన్నారు ? ఇది బహుమతి చరిత్రలో కొనసాగిన అద్భుతమైన లింగ అసమానత.అమెరికన్లు విక్టర్ అంబ్రోస్ మరియు గ్యారీ రువ్కున్ అక్టోబర్ 7న మెడిసిన్ బహుమతిని గెలుచుకోవడంతో నోబెల్ ప్రకటనలు ప్రారంభమయ్యాయి. జాన్ హాప్‌ఫీల్డ్, జియోఫ్రీ హింటన్ మంగళవారం ఫిజిక్స్ నోబెల్ గెలుచుకున్నారు. బుధవారం, నవల ప్రోటీన్‌లను డీకోడ్ చేయడానికి మరియు రూపకల్పన చేయడానికి శక్తివంతమైన పద్ధతులను కనుగొన్న ముగ్గురు శాస్త్రవేత్తలకు రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది. నోబెల్ శాంతి బహుమతిని రేపు ప్రకటించనున్నారు. ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని అక్టోబర్ 14న ప్రదానం చేయనున్నారు. 1901 నుండి ప్రతి సంవత్సరం శాస్త్రాలు, సాహిత్యం, శాంతిలో సాధించిన విజయాలకు నోబెల్ బహుమతిని ప్రకటిస్తున్నారు. డైనమైట్‌ను కనిపెట్టిన స్వీడిష్ రసాయన శాస్త్రవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్ వీలునామా మేరకు ఈ బహుమతిని ఏర్పాటు చేశారు.

## ఇద్దరు బిజెపి నేతల నగ్న వీడియోలు

వీడియో వ్యవహారంపై విచారణ చేసి తమకు నివేదిక ఇవ్వాలని పార్టీ పెద్దలు ఒక నాయకుడికి అప్పగించినట్టు సమాచారం. గుంటూరు పార్టీ జిల్లా ముఖ్య నాయకుడి వీడియో వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. రెండు వీడియోలు బిజెపి నేతలవి బయటకు రావడంతో బిజెపి ఉలిక్కిపడిరది. రెండు వీడియోలు సోషల్ మీడియాలో రావడం వెనుక ఆ పార్టీ నేతల హస్తం ఉన్నట్టు ప్రాథమిక విచారణలో తేలింది. 2022వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లోని హిందూపురం వైఎస్ఆర్ సిపి ఎంపి గోరంట్ల మాధవ్ న్యూడ్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన విషయం తెలిసిందే. అప్పట్లో అది ఫేక్ వీడియో అని పోలీసుల విచారణలో తేలింది.

## కెసిఆర్‌ను విమర్శించకుండా ఉండలేరా

**విమర్శలే మీ ప్రభుత్వ విధానమా**

**సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ సబిత**

**హైదరాబాద్:** ఎక్కడ పడితే అక్కడ.. విద్యార్థులు, టీచర్ల ముందు కేసీఆర్‌ను విమర్శించడమే మీ విధానమా..? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా రెడ్డి సూటిగా ప్రశ్నించారు. గడిచిన పది నెలలలో కేసీఆర్ పేరు ఎత్తకుండా ఒక్క సభలో అయినా మాట్లాడారా..? అని అడిగారు. నిన్న డీఎస్సీ నియామక పత్రాల అందజేత సందర్భంగా కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి విమర్శించిన తీరుపై సబితా ఇంద్రారెడ్డి ఎక్స్ వేదికగా స్పందించారు. రేవంత్ రెడ్డి మాట్లాడేటప్పుడు అది ప్రభుత్వ కార్యక్రమా లేక పార్టీ కార్యక్రమా మర్చిపోతున్నారు. మీరు ఇచ్చాం అని చెప్తున్న టీచర్ పోస్టులు కేసీఆర్ మంజూరు చేసినవి కావా..? ఉన్నత విద్యాశాఖలో 3202 పోస్టులు, యూనివర్సిటీలలో 1081 పోస్టులు కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసినవి కావా..? అని సబితా ఇంద్రారెడ్డి నిలదీశారు. ఇంటర్, టెక్నికల్, కాలేజియేట్ ఎడ్యుకేషన్ సంబంధించి 3896 కాంట్రాక్టు ఉద్యోగులను కేసీఆర్ రెగ్యులర్ చేశారు అని చెప్తే బాగుండేది. ఎన్నికల ముందు మీరు చెప్పిన 25,000 టీచర్ పోస్టులు ఎందుకు ఇవ్వలేదు అని ఆ గురువుల ముందు చెప్తే బాగుండేది. ఎన్నికలప్పుడు 6000 పాఠశాలలు మూతపడ్డాయి అని అబద్దం చెప్పిన మీరు, ఆ పాఠశాలల లిస్ట్ విడుదల చేస్తే బాగుండేది. మన ఊరు మన బడి కార్యక్రమం ఎందుకు ఆపేశారో చెప్తే బాగుండేది. 6 లక్షల మంది పేద విద్యార్థులు చదువుతున్న కేసీఆర్ ప్రవేశ పెట్టిన గురుకులాలను ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేద్దాం అనుకుంటున్నది అని చెప్తే బాగుండేది.

# అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు

ముంబై :
పారిశ్రామిక దిగ్గజం,టాటా గ్రూప్స్ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య పూర్తయ్యాయి. మహారాష్ట్ర ప్రభుత్వ అధికార లాంఛనాలతో నిర్వహించారు. అంతకుముందు పలువురు ప్రముఖులు రతన్ టాటా పార్థివదేహం వద్ద నివాళి అర్పించారు. ప్రజల సందర్శన కోసం టాటా పార్థివ దేహాన్ని ఆయన నివాసం నుంచి ఎన్‌సీపీఏ గ్రౌండ్‌కు తరలించారు. అనంతరం గురువారం సాయంత్రం అక్కడ నుంచి వర్లీ వరకు కొనసాగిన అంతిమయాత్రలో భారీ సంఖ్యలో ప్రముఖులు, అభిమానులు పాల్గొన్నారు. వర్లీ శ్మశానవాటికలో రతన్ టాటా పార్థివదేహానికి అంత్యక్రియలు పూర్తిచేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో నిర్వహించింది. అయితే, పార్సీ మతస్థుడైనప్పటికీ ఎలక్ట్రిక్ విధానంలో అంత్యక్రియలు పూర్తయ్యాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్రమంత్రులు పీయూష్ గోయల్, సిఎం ఏక్‌నాథ్ షిండే, డిప్యూటి సిఎం ఫడ్నవీస్, శక్తికాంద్ దాస్, అంబానీ దంపతులు, ఇతర ప్రముఖులు నివాళి అర్పించారు. హిందూ, ముస్లింల మాదిరి కాకుండా పార్సీల అంత్యక్రియలు భిన్నంగా ఉంటాయి. మానవ శరీరాన్ని ప్రకృతి బహుమతిగా భావిస్తారు. అందుకే శరీరాన్ని తిరిగి ఇచ్చే సంప్రదాయాన్ని పాటిస్తారు. దహనం, ఖననం చేయడం వల్ల ప్రకృతి వనరులైన నీరు, గాలి, అగ్ని కలుషితం అవుతాయని జొరాస్ట్రియన్‌ల విశ్వాసం. అందుకే ప్రత్యేక విధానంలో అంత్యక్రియలు చేస్తారు. అంత్యక్రియలకు ముందు పార్సీ సంప్రదాయం ప్రకారం ప్రార్థనలు నిర్వహిస్తారు. అనంతరం పార్థివదేహాన్ని అంత్యక్రియల కోసం నిర్దేశిరచిన ప్రత్యేక ప్రదేశానికి తీసుకెళ్తారు. దాన్ని టవర్ ఆఫ్ సైలెన్స్ లేదా దఖ్మా అని పిలుస్తారు. రాబందులు వచ్చి తినేందుకు వీలుగా ఆ ప్రదేశంలో పార్థివదేహాన్ని ఉంచుతారు. ఈ మొత్తం పద్ధతిని దోఖ్‌మేనాశీనిగా పేర్కొంటారు. మన దేహం ప్రకృతి నుంచి వచ్చింది అలాగే తిరిగి ఐక్యమవ్వాలని వీరి ఆశయం. పార్సీల సంప్రదాయం ఇలా ఉన్నప్పటికీ..మారుతున్న పర్యావరణ పరిస్థితులు, రాబందుల సంఖ్య తగ్గిపోవడం వంటి సమస్యల కారణంగా దఖ్మా పద్ధతిలో అంత్యక్రియలు కష్టంగా మారింది. దీంతో సోలార్ లేదా విద్యుత్ విధానంలో దహన వాటికల్లోనే పార్సీలు అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు. నీరు, అగ్ని, నేల కాలుష్యం కాకుండా జొరాస్ట్రియన్ నియమాలకు అనుగుణంగానే అంతిమ సంస్కారాలు కొనసాగిస్తున్నారు.రతన్ టాటా మరణించిన తర్వాత ఆయన అంత్యక్రియలు ఏ పద్ధతిలో జరుపుతారన్న దానిపై విస్తృత చర్చ జరిగింది. ఆయన పార్థీవ దేహం వద్ద పార్శీ, మస్లిం, క్రిస్టియన్ , సిఖ్ అలాగే హిందూ మతాలకు చెందిన వారు ప్రార్థనలు చేస్తూ కనిపించారు. రతన్ టాటాకు నివాళులు అర్పించేందుకు పెద్ద ఎత్తున ప్రజలు, వీఐపీలు ముంబైకి తరలి వచ్చారు రతన్ టాటా ఒక్క వ్యాపారవేత్తంగానే కాకుండా సేవతత్పరతో చాలా దేశ ప్రజల మన్ననలు పొందారు.

అందుకే ఆయన లేరనే వార్త తెలిసిన తర్వాత అందరూ సంతాపం వ్యక్తం చేస్తున్నారు.



## మత్తు'లో ముంచేందుకు సిద్ధం

**మొదటిపేజీ తరువాయి**

### బెల్ట్ షాపు నిర్వాహకులకు 'పండగే'

సాధారణ రోజుల్లోనే గ్రామాల్లో ని బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. అందుబాటులో మద్యం దొరకడంతో సంతోషానికి, బాధకి మత్తులో మునగడం గ్రామాల్లో సర్వ సాధారణమైంది. యువకుల నుంచి వృద్ధుల దాకా ఇదే పరిస్థితి. ఉదయం నుంచి అర్ధరాత్రి దాకా బెల్ట్ షాపులు
ఇక దసరాకు మత్తులో ముంచడం గురించి ప్రత్యేకంగా చెప్పక్కనక్కర్లేదు. సాధారణ రోజుల్లో అమ్మకాలతో పోలిస్తే పండక్కి రెట్టింపయ్యే అవకాశం ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని బెల్ట్ షాప్ నిర్వాహకులు మద్యం నిల్వలు సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. కొందరు ఇప్పటికే ఆ పని పూర్తి చేసుకున్నారని వినవస్తోంది. సాధారణ రోజుల్లోనే నిర్ణీత ధర కంటే రూ.20–30 లు అదనంగా వసూలు చేస్తున్న బెల్ట్ షాపు నిర్వాహకులకు దసరా ఆదాయాన్ని పెంచే 'పండగే' కానుంది

## ఎక్సైజ్ శాఖ ప్రేక్షక పాత్ర

గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి మద్యం విక్రయాలు జరుపుతున్నా ఎక్సైజ్ శాఖ ప్రేక్షక పాత్ర పోషిస్తుంది. అంతా తెలిసీ'మామూలు'గా తీసుకుంటున్నారు. ఎక్సైజ్ అధికారులకు కనుసన్నల్లోనే గ్రామాల్లో మద్యం అక్రమ విక్రయాలు సాగుతుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అనుమతి పొందిన వైన్ షాపుల్లో బెల్ట్ షాపులకు టోకుగా మద్యం అమ్మకాలు సాగిస్తున్న వైనం ఎక్సైజ్ అధికారుల పనితీరునే ప్రశ్నిస్తోంది. మరి దసరా కోసం బెల్ట్ షాపుల్లో సిద్ధం చేసిన మద్యంపై ఎక్సైజ్ అధికారులు ఏ మేరకు చర్యలు తీసుకుంటారో చూడాల్సిందే.

## సాదాసీదా జీవితం రతన్‌టాకే సొంతం

### సింప్లిసిటీకి దగ్గరగా ఆయన నివాసం

ముంబై :
దేశ చరిత్రలో అక్టోబర్ 9 ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఎందుకంటే వేల కోట్లు, వేల కోట్ల వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్వహించిన రతన్ టాటా లోకాన్ని విడిచి వెళ్లిపోయారు. మీకు అవకాశాలు వస్తాయని ఎదురుచూడకండి, మీ స్వంత అవకాశాలను సృష్టించుకోండి అంటూ టాటా గ్రూప్ సామ్రాజ్యాన్ని విస్తరించిన అసామాన్యుడు రతన్ టాటా. రతన్ టాటా ఎలాంటి శ్రమైకజీవుడో తెలియడానికి రతన్ టాటా నోటి నుండి ఈ ఒక్క మాట చాలు. రతన్ టాటా కంపెనీ టాటా మోటార్స్ ప్రపంచంలోనే అత్యంత విలాసవంతమైన కార్లలో ఒకటైన 'జాగ్వార్', 'ల్యాండ్ రోవర్'లను తయారు చేస్తోంది. ప్రపంచంలో ఏ కారునైనా కొనగలిగేంత సంపద అతని వద్ద ఉంది. కానీ ఆయన చివరి రోజుల్లో ఎప్పుడూ నానో కారులో ప్రయాణించారు! కొన్ని రోజుల క్రితం, అతను ఆసుపత్రిలో చేరినట్లు వార్తలు రావడంతో, ప్రజలు అతని మరణంపై ఊహాగానాలు వెల్లువెత్తాయి. అయితే ఆయనే స్వయంగా తన అధికారిక ట్విట్టర్ హ్యాండిల్ ద్వారా ఖండిరచారు. ఆ తర్వాత అదే నిజమైంది. అనుహ్యంగా ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోయారు. దాదాపు 3 దశాబ్దాల పాటు టాటా గ్రూపునకు నేతృత్వం వహించిన రతన్ టాటా తన చివరి క్షణాలను 'బక్తవార్' అనే ఇంట్లో గడిపారు. ఈ ఇంటిని ఒక్కసారి చూస్తే, ఇందులో ఐశ్వర్యం జాడ కనిపించదు. రతన్ టాటా ఇల్లు ముంబైలోని కొలాబా ప్రాంతంలో ఉంది. 'భక్తవర్' అంటే అదృష్టాన్ని తెచ్చేవాడు. ఇది రతన్ టాటా జీవితాంతం వర్తిస్తుంది. టాటా గ్రూప్‌నకు అధికారంలో ఉన్నప్పుడు, అతను మొత్తం గ్రూపునకు అదృష్టాన్ని తెచ్చే అనేక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో లండన్ స్టీల్ కంపెనీ 'కోరస్', టీ కంపెనీ 'టెట్లీ'లను కొనుగోలు చేయడం జరిగింది. రతన్ టాటా తన చివరి క్షణాలు గడిపిన 'భక్తవర్' ఇంట్లో అతని ప్రత్యక్ష ప్రభావం కనిపిస్తుంది. ఇల్లు సముద్రానికి ఎదురుగా ఉంటుంది. సరిగ్గా కోలాబా పోస్ట్ ఆఫీస్ ఎదురుగా ఉంది. దీని వైశాల్యం 13,350 చ.అ. ఈ బంగ్లాలో 3 అంతస్తులు, 10`15 కార్లు పార్కింగ్ స్థలం ఉంది. ఈ ఇల్లు చాలా సులభమైన, పరిపూర్ణ డిజైన్‌తో రూపొందించారు. ఇది పూర్తిగా తెల్లగా పెయింట్ చేయడం జరిగింది. ఇంట్లో సూర్యరశ్మి పుష్కలంగా ఉండేలా పెద్ద కిటికీలు ఉపయోగించారు. ఇవి ఇంటి లివింగ్ రూమ్ నుంచి పడకగది వరకు కనిపిస్తాయి. మొత్తంగా చెప్పాలంటూ చాలా సింపుల్ ఇంట్లో చివరి వరకు నివసించారు రతన్ టాటా.

## జగిత్యాల జిల్లాలో విషాదం

**ఆర్‌టీసీ బస్సు ఢీకొని హోంగార్డు మృతి**

జగిత్యాల అక్టోబర్10 (ఆర్ఎన్ఎ) : జగిత్యాల జిల్లాలో పండుగపూట విషాదం చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్సు ఢీ కొని హోంగార్డు మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన మెట్‌పల్లి పట్టణ శివారులో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మెట్‌పల్లి పట్టణానికి చెందిన హోంగార్డు సుబ్బరాజు జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. కాగా, సుబ్బరాజు ఓ హోటల్‌లో టిఫిన్ తీసుకొని తన ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా నిజామాబాద్ నుంచి వరంగల్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు సుబ్బరాజు బైక్‌ను బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో హోంగార్డు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సుబ్బరాజు మృతితో బంధువుల రోదనలు మిన్నంటాయి.

## పారిశుధ్య కార్మికులకు బాసటగా రతన్ టాటా

ముంబై: దిగ్గజ పారిశ్రామికవేత్త టాటా గ్రూప్స్ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా (86) కన్నుమూశారు. ఈనేపథ్యంలో గతంలో పారిశుద్ధ్య కార్మికుల జీవితాలపై ఆయన పెట్టిన ఓ పోస్ట్ వెలుగులోకి వచ్చింది. 2020లో ఓ విద్యార్థి తన పాఠశాలలో చెప్పిన కవితకు సంబంధించిన వీడియో అది. ఆ వీడియోను రతన్‌టాటా రీ ట్వీట్ చేశారు. పారిశుద్ధ్య కార్మికుల స్థితిగతులను వివరిస్తూ వారిపై భారం తగ్గించేందుకు టాటా గ్రూప్ చేస్తున్న కృషిని వివరించారు. 'ముంబయిలో రోజూ 50వేల మంది పారిశుద్ధ్య కార్మికులు క్లిష్ట పరిస్థితుల్లో పని చేస్తున్నారు.

## ఛోటూ అంటూ యవతి పిలుపునకు స్పందన

నెటిజన్ల విమర్శలను తోసిపుచ్చుతే చేయూత

ముంబై : రతన్ టాటా ఈ పేరంటే సగటు భారతీయుడికి చాలా ఇష్టం. ఒక వ్యాపారవేత్తగానో.. లక్షల కోట్ల సామ్రాజ్యానికి అధిపతిగానో కాదు.. మానవతామూర్తిగా. సోషల్ మీడియాలో టాటాకు పెద్ద ఫ్యాన్‌బేసే ఉంది. ఆయన చేసే ప్రతి చిన్న పనిలోను సమాజం పట్ల బాధ్యత కనిపిస్తుంది. నానో ఆవిష్కరణ.. తాజ్ హోటల్.. సోషల్ మీడియా.. ఇలా చెప్పుకొంటూపోతే ఆ జాబితా చాలా ఉంటుంది. ముఖ్యంగా సమాజాన్ని సరైన దిశలో నడిపేందుకు ఆయన చివరి రోజుల వరకు తనకు చేతనైనంత ప్రయత్నం చేశారు. రతన్ టాటాకు ఇన్‌స్టాలో ఖాతా ఉంది. దానికి ఫాలోవర్ల సంఖ్య మిలియన్ దాటిన సందర్భంగా ధన్యవాదాలు చెబుతూ ఆయన ఒక ఫొటో పోస్టు చేశారు. వినయంగా నేలపై కూర్చొని నవ్వుతున్న ఫొటోను పోస్టు చేశారు. 'అనుకోకుండా దొరికిన అద్భుతమైన కుటుంబం' అని ఆ మైలురాయిని అభివర్ణించారు. దీనికి ఓ యువతి స్పందిస్తూ.. 'కంగ్రాట్యూలేషన్స్ ఛోటూ' అని ఓ హార్ట్ ఎమోజీని జత చేసింది. దీంతో రతన్ టాటాతో అమర్యాదగా వ్యవహరిస్తావా.. ఆమెపై ట్రోలింగ్ మొదలుపెట్టారు. దీంతో భయపడిపోయిన ఆ యువతి కామెంట్‌ను డిలీట్ చేసింది. ఇది టాటా వరకు వెళ్లింది. దీంతో ఆయన ఆమె రక్షణకు స్వయంగా రంగంలోకి దిగారు. ఓ సుదీర్ఘ ఇన్‌స్టా స్టోరీని షేర్ చేశారు. నిన్న ఒక అమాయక యువతి తన మనోభావాలను హృదయపూర్వకంగా వ్యక్తం చేసింది. నన్ను 'కిడ్'గా సంబోధించింది. ఈ కారణంగా ఆమెను వేధించారు. దీంతో సదరు యువతి ఆ కామెంట్‌ను తొలగించింది. కానీ, ఆమె చేసిన కామెంట్‌ను గౌరవిస్తాను, అభినందిస్తాను. ఆమె భవిష్యత్తులో కూడా నిర్భయంగా పోస్టింగ్‌లు చేయవచ్చని అండగా నిలిచారు.

## తేనటీగల దాడిలో తండ్రి మృతి

రాజన్నసిరిసిల్ల : తండ్రీకొడుకులపై తేనెటీగలు దాడి చేయగా..దవాఖనలో చికిత్స పొందుతూ తండ్రి మృతిచెందాడు. కొడుకుతోపాటు మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం స్తంభంపల్లిలో గురువారం చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. స్తంభంపల్లి గ్రామానికి చెందిన కందాడి లచ్చిరెడ్డి(61), కందాడి నవీన్‌రెడ్డి తండ్రీకొడుకులు. లచ్చిరెడ్డి రోజువారీ మాదిరిగా గురువారం తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లాడు. పత్తి చేను వద్ద వ్యవసాయ పనులు చేస్తున్నాడు. ఈ క్రమంలో అక్కడ ఓ చెట్టుకు ఉన్న తేనెటీగ తెట్టెపై చెట్టు కొమ్మ విరిగిపడడంతో తేనెటీగలు లేచాయి. సమీపంలో ఉన్న రైతులు కందాడి లచ్చిరెడ్డి, కందాడి నవీన్‌రెడ్డి, అల్లూరి రవీందర్‌రెడ్డి, నోముల రాజిరెడ్డితోపాటు కూలీ సుభాష్‌పై దాడి చేశాయి. స్థానికులు వెంటనే వీరిని వేములవాడలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ లచ్చిరెడ్డి మృతిచెందాడు.

## ఆమ్రపాలి, రోనాల్డ్‌రోస్ తతదితరులకు షాక్

**మొదటిపేజీ తరువాయి**

తెలంగాణకు కేటాయించాలన్న ఐఏఎస్, ఐపీఎస్‌ల అభ్యంతరాలను తోసిపుచ్చింది. వాకాటి కరుణ, రోనాల్డ్ రోస్, ఆమ్రపాలి, వాణీ ప్రసాద్, మల్లెల ప్రశాంతి తదితర అధికారులు తమను తెలంగాణకు కేటాయించాలని కేంద్రాన్ని అభ్యర్థించారు. అయితే, వారందర్నీ తెలంగాణ నుంచి ఏపీకి వెళ్లాలని కేంద్రం ఆదేశించింది. ఈ మేరకు ఐఏఎస్ అధికారుల పేరుతో లేఖను రాస్తూ.. వాటి కాపీలను తెలంగాణ, ఏపీ చీఫ్ సెక్రెటరీలకు కేంద్రం పంపింది. అయితే, తెలంగాణ కేడర్ కావాలంటూ 11 మంది అధికారులు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అయితే, అధికారుల వినతిని కేంద్రం తిరస్కరించింది. అధికారులంతా సొంత రాష్ట్రంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందిన అనంతరం ఆమ్రపాలి కేంద్ర సర్వీసుల నుంచి తెలంగాణ సర్వీసుల్లో చేరారు. ఆ తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ఆమెకు కీలక బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్, మూసీ రివర్ ఫ్రంట్ మేనేజింగ్ డైరెక్టర్, హెచ్‌జీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్, హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ కమిషనర్‌గా కొనసాగుతున్న సమయంలోనే జీహెచ్ఎంసీ కమిషనర్ బాధ్యతలు అప్పగించారు. రాష్ట్రంలో ఎంతో మంది సీనియర్ ఐఏఎస్ అధికారులు ఉన్నప్పటికీ ఆమెకే ఐదు కీలక పోస్టులను సీఎం రేవంత్‌రెడ్డి కేటాయించారు. ఆ తర్వాత జరిగిన బదిలీల్లో మిగతా పోస్టులను నుంచి ఆమెను జీహెచ్ఎంసీ కమిషనర్‌గా పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగించారు. గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్ పోస్టుతోపాటు పలు కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ఐఏఎస్ అధికారి కాటా అమ్రపాలికి కేంద్ర సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ షాక్ ఇచ్చింది. తనను తెలంగాణ క్యాడర్‌లోనే కొనసాగించాలని పెట్టుకున్న దరఖాస్తును తిరస్కరించింది. ఆమెను విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ కు కేటాయిచారు. ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌లో జాయినవ్వాలని ఉత్తర్వులు జారీ చేసింది. 2010 బ్యాచ్ కు చెందిన ఐఏఎస్ అధికారి అయిన అమ్రపాలి తనను తెలంగాణ స్థానికత ఉన్న అధికారిగా గుర్తించాలని చేసిన విజ్ఞప్తిని తోసి పుచ్చారు. ఖండేకర్ కమిటీ చేసిన సిఫారసుల ఆధారంగా ఆమె ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కే చెందుతారని కేంద్ర సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. రాష్ట్ర విభజన తర్వాత సివిల్ సర్వీసు అధికారుల కేటాయింపు కోసం ఖండేకర్ కమిటీని నియమించారు. ఆ కమిటీ నిబంధనల ప్రకారం విభజించింది. అయితే ఆ నివేదికలో పేర్కొన్న పలువురు తమ క్యాడర్‌పై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ కేంద్రానికి,క్యాట్‌కు దరఖాస్తుకు పెట్టుకున్నారు. ఏపీకి కేటాయించిన ఎక్కువ మంది తాము తెలంగాణ స్థానికతతో ఉన్నామని తమకు తెలంగాణ క్యాడరే కావాలని ఉండిపోయారు. అలాంటి అధికారి అయిన సోమేష్ కుమార్ ఏపీలో సీఎస్‌గా ఉండగా కోర్టు ఏపీకి వెళ్లాల్సిదేనని స్పష్టం చేసింది. దాంతో ఆయన తెలంగాణ నంచి రిలీవ్ అయి ఏపీలో రిపోర్ట్ చేసి వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్నారు. ఇప్పుడు అమ్రపాలికి కూడా దాదాపుగా అదే పరిస్థితి వచ్చింది. హైదరాబాద్ కమిషనర్ గా ఉన్న ఆమె ఉన్న పళంగా ఏపీలో రిపోర్టు చేయాల్సిన పరిస్థితి వస్తోంది. ఖండేకర్ కమిటీ సిఫారసులు చేసిన సమయంలో స్థిర నివాసం అనే కాలమ్‌ను కీలకంగా తీసుకున్నారు. యూపీఎస్సీకి దరఖాస్తు చేసిన సమయంలో కాట అమ్రపాలి తన పర్మినెంట్ అడ్రస్‌గా విశాఖ పట్నంను పేర్కొన్నారు. ఖండేకర్ కమిటీ నివేదిక ఇచ్చిన తర్వాత ప్రత్యూష్ సిన్హా కమిటీ ఆ నివేదిక ఆధారంగా క్యాడర్ ను కేటాయించింది. దీన్ని పరిగణనలోకి తీసుకున్న ఖండేకర్ కమిటీ ఆమెను ఏపీకి కేటాయించింది. అయితే తనను తెలంగాణ స్థానికురాలిగా పరిగణించి.. తెలంగాణకే కేటాయించాలని ఆమె అప్పీల్ చేసుకున్నారు. ప్రత్యూష్ సిన్హా కమిటీ మొదట్లోనే ఆమె అభ్యర్థనను తిరస్కరించింది. హైకోర్టు కూడా ఖండేకర్ కమిటీ ఆధారంగా ప్రత్యూష్ సిన్హా కమిటీ చేసిన సిఫారసులనే అమలు చేయాలని స్పష్టం చేసింది. కాట అమ్రపాలికి ప్రస్తుతం అన్ని మార్గాలు మూసుకుపోయినట్లేనని ఆమె ఖచ్చితంగా తెలంగాణలో రిలీవ్ అయ్యి.. ఏపీలో రిపోర్టు చేయాల్సిందేనని భావిస్తోంది.



తెలంగాణ ఏర్పడిన తర్వాత వరంగల్ జిల్లాకు కలెక్టర్ గా చేసిన అమ్రపాలి తర్వాత కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఓఎస్డీగా.. ప్రధానమంత్రి కార్యాలయంలోనూ పని చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్లీ తెలంగాణకు వచ్చారు రేవంత్ సర్కార్ లో ఆమెకు కీలక పోస్టులు దక్కాయి. అయితే ఇప్పుడు ఏపీకి తప్పక వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# వెళ్లిరా బతుకమ్మ...చల్లంగా చూడు మాయమ్మ





- అకాల వర్షంతో ఆగం అయిన సద్దుల బతుకమ్మ
- వర్షంలోను బతుకమ్మ ఉత్సాహంగా ఆడిన మహిళలు.
- సంస్కృతిని ప్రతిబింబించేలా పూల పండుగ
- తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చిన మహిళలు
- జమ్మికుంట పట్టణంలో 'సద్దుల' సంబురాలు
- ఆటపాటలతో మహిళలు, యువతుల సందడే సందడి
- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి వొడితల ప్రణవ్

**జమ్మికుంట, అక్టోబర్ 10( నినాదం న్యూస్) :** ఆడబిడ్డలకు ప్రీతిపాత్రమైన పండుగ. తొమ్మిది రోజులపాటు ఊరువాడను ఒక్కటి చేసే వేడుక. ఎనిమిది రోజులపాటు బతుకమ్మ ఆడిన మహిళలు తొమ్మిదో రోజు సంబురంగా సద్దుల బతుకమ్మ పండుగను జరుపుకున్నారు...అకాల వర్షంతో బతుకమ్మలను మైదానంకు తీసుకువచ్చే సమయంలో అకాల వర్షం కురవడంతో మైదానం మొత్తం బురుదామయం అయింది.. దీంతో సద్దుల బతుకమ్మ ఆటకు కొంచెం ఆటంకం కలిగినప్పటికీ సంవత్సరానికి ఒక దినమని ఆడపడుచులు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు..జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మున్సిపల్ పాలకవర్గం ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాల, సౌండ్ సిస్టం ల మధ్య మహిళలు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు..

తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చిన మహిళలు గౌరమ్మను ప్రతిష్ఠించి నియమ నిష్టలతో పూజలు చేశారు...తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ ఊరూరా సందడి తెచ్చింది. పండుగ సంబురాన్ని అంబరాన్నంటేలా చేసింది. సప్తవర్ణాలు పులుముకున్న తీరొక్క పూలను సేకరించిన మహిళలు.. ఆకర్షణీయంగా రంగులద్దడంతో మరింత శోభను సంతరించుకున్నది. సద్దుల బతుకమ్మ పండుగకు పుట్టింటికి చేరిన ఆడబిడ్డలు రంగుల పూలను వరుసగా పేర్చి శిఖరంలా అందంగా ముస్తాబు చేశారు. పైన గౌరమ్మను ప్రతిష్ఠించి మదినిండా తలుస్తూ భక్తిశ్రద్ధలతో బతుకమ్మకు పూజలు చేశారు...బతుకమ్మలను దించి 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.., చిత్తూ చిత్తూల బొమ్మ.. అంటూ మహిళలు, యువతులు పాటలు పాడుతూ సందడి చేశారు. .బతుమ్మలను గంగమ్మ ఒడికి చేర్చి వెళ్లి రావమ్మా అంటూ వీడ్కోలు పలికారు. వాయినాలు ఇచ్చిపుచ్చుకొని వెంట తెచ్చిన పిండి పదార్థాలను పంచుకొని ఇంటిదారి పట్టారు...

**సద్దుల బతుకమ్మ , దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**

జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకలకు హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరై పట్టణ ప్రజలకు ఆడపడుచులకు సద్దుల బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపారు.. ఈ విజయదశమి కి నియోజకవర్గ ప్రజలందరికీ అష్ట ఐశ్వర్యాలు ఆరోగ్యంతో ఉండాలని, దుర్గామాత ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరారు..

**సద్దుల బతుకమ్మ వేడుకలకు హాజరైన వొడితల ప్రణవ్.**

ప్రకృతికి మానవాళి మనుగడకు ప్రతిరూపం బతుకమ్మ పండుగ అని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సద్దుల బతుకమ్మ సందర్భంగా జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో ఆయన పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు.బతుకమ్మ వేడుకల్లో వరణుడు నేను సైతం అంటూ తన జల్లులతో మహిళల వేడుకలకు ఉత్సాహాన్ని కలిగించగా,అటు ప్రణవ్,ఇటు వరణుడి రాకతో బతుకమ్మ ప్రాంగణమంతా సంబరాలతో మారుమ్రోగింది...

## ఘనంగా సద్దుల బతుకమ్మ



**అల్వాల్, అక్టోబర్10 (నినాదం న్యూస్):** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలలో మహిళలకు ప్రత్యేకంగా నిర్వహించుకోనున్న పండుగ బతుకమ్మ పండుగ తొమ్మిది రోజులపాటు గౌరమ్మను పూజించి పూలలతో చేసిన బతుకమ్మ ఆటపాటలతో సంబరాలు చేసుకున్నారు. గురువారం సద్దుల బతుకమ్మ అల్వాల్ కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, తన ఇంటి ఆవరణలో బతుకమ్మ పండుగ నిర్వహించుకున్నారు

## భక్తిశ్రద్ధలతో దేవి శరన్నవరాత్రిఉత్సవాలు



**అల్వాల్, అక్టోబర్ 10 (నినాదం న్యూస్):** అల్వాల్ సర్కిల్ పరిధి లోని మచ్చ బొల్లారం ఏడు గుడ్ల అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రావణ్ ముదిరాజ్ భక్తితో అమ్మవారు ఉత్స వాలను జరుపుకోవాలని అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అమ్మవారిని కోరుకో వడం జరిగిందన్నారు.



## భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు

**అల్వాల్ సురేష్ ఎలక్ట్రికల్ అండ్ మిత్ర బృందంతో నెలకొల్పిన అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదం అందజేశారు.**

- అల్వాల్, అక్టోబర్ 10 (నినాదం న్యూస్):

## అమ్మవారికి పసుపు కొమ్ములతో అలంకరణ

- అమ్మవారికి పసుపు కొమ్ములతో అలంకరణ
- మహాశక్తి ఆలయంలో ఘనంగా శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు
- భవానీ శరణు ఘోషతో మారుమ్రోగిన అమ్మవార్ల ఆలయం
- 8వ రోజు దుర్గాష్టమి సందర్భంగా శ్రీ మహాదుర్గగా అమ్మవారి దర్శనం




**కరీంనగర్, అక్టోబర్ 10(నినాదం న్యూస్ ):** కరీంనగర్ మహాశక్తి ఆలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు తుదిదశకు చేరుకున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురు వారం 8వ రోజు అమ్మవారు దుర్గా ష్టమి సందర్భంగా శ్రీ మహాదుర్గగా దర్శనమిచ్చారు. దేవీ దర్శనం కోసం ఉదయం నుంచి సాయంత్రం దాకా భక్తుల ఆలయానికి పోటెత్తారు. భవానీ మాత శరణు ఘోషతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. నవరాత్రి ఉత్సవాలు ముగింపుకు మరో రోజు మాత్రమే మిగిలి ఉండడంతో ఇతర ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకు న్నారు .కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేంద్రమంత్రితోపాటు కరీంనగర్ జిల్లా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జి ప్రతిమ పూజల్లో పాల్గొన్నారు.ప్రత్యేక పూజలు అనంతరం సంజయ్ ప్రజా సమస్యలపై దృష్టి సారించారు. తనని కలవడానికి వచ్చిన పార్టీ శ్రేణులను కలిసి ముచ్చటించారు. అభిమానులతో సెల్ఫీలు దిగారు. ఇక సద్దుల బతుకమ్మ సందర్భంగా మహాశక్తి ఆలయంలో మహి ళలు,యువత ఆటపాటలతో సందడి చేశారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా బతుకమ్మ పాటలతో అలరించారు.తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలు తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడేలా కనువిందు చేశాయి.

## పడగ విప్పిన పగ ...

### పండుగ పూట హత్య ... యైటింక్లైన్ కాలనీలో కలకలం

**పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ 10( నినాదం):** పండగపూట పగ పడగ విప్పింది. పచ్చని కాపురంలో చిచ్చు రేపాడనే కారణంతో ఓ యువకుడిని ప్రత్యర్థులు కత్తితో పొడిచి చంపారు. ఈ సంఘటనలో వడ్డాడి సాయి వినయ్(26) మృతి చెందాడు. గోదావరికి చెందిన ఇద్దరు నిందితులను పోలీసులు గుర్తించారు. గోదావరిఖని టూ టౌన్ సిఐ ప్రసాదరావు కథనం ప్రకారం.. గోదావరిఖని హనుమాన్ నగర్ కు చెందిన శివరామ్ కు, అదే కాలనీకి చెందిన అంజలి తో పదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు సంతానం. కాగా యైటింక్లైన్ కాలనీకి చెందిన సాయి వినయ్, అంజలి మధ్య ఏర్పడ్డ పరిచయం ప్రేమకు దారి తీసింది. ఇద్దరు పిల్లలు ఉన్నప్పటికీ అంజలి మూడు నెలల క్రితం సాయి వినయ్ ను పెళ్లి చేసుకుని వెళ్లిపోయింది. ఇది జీర్ణించుకోలేని అంజలి భర్త శివరాం, సోదరుడు కుమార స్వామిలు కుటుంబ పరువు పోయిందని లోలోపల నలిగిపోయారు. సాయి వినయ్ పై పగ పెంచుకున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం యైటింక్లైన్ కాలనీ హనుమాన్ నగర్ కు వచ్చిన శివరాం, కుమారస్వామిలు సాయి వినయ్ ను ఇంట్లోనే కత్తితో పొడిచి హత్య చేశారు. సంఘటన స్థలాన్ని గోదావరిఖని ఏసిపి రమేష్, సిఐ ప్రసాదరావు పరిశీలించారు. మృతుని తండ్రి కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సద్దుల బతుకమ్మ పండుగ వేళ యైటింక్లైన్ కాలనీలో జరిగిన హత్య కలకలం రేపింది.



## సద్దుల బతుకమ్మ వేడుకలు



**ఆళ్లపల్లి అక్టోబర్ 2 నినాదం న్యూస్):** ఆళ్లపల్లి మండల పరిధిలోని మర్కోడు, అంబేద్కర్ కాలనీలోని, జిన్నెలగూడెం పలు గ్రామాలలో తెలంగాణ సాంప్రదాయం ప్రకారం అతి పెద్ద పండుగ దసరా పండుగను పురస్కరించుకొని ఎంగిలిపూల బతుకమ్మ మొదలుకొని తొమ్మిది రోజులు బతుకమ్మ ఆడపడుచులు ఆడిపాడి గురువారం సద్దుల బతుకమ్మ సంబురాలను అంబరాన్నంటిగా నిర్వహించారు. తొలుత చిన్నారులు, తిరోక్క పూలను సేకరించి బతుకమ్మలను ఆడపడుచులు అందంగా పేర్చి ఒకేసి, పువ్వేసి చందమామ అంటూ ఆటపాటలతో డిజె సౌండ్ సిస్టంతో నృత్యాలు వేస్తూ ఘనంగా వేడుకలు నిర్వహించి తెల్లవారుజామున గంగమ్మ నదిలో నిమజ్జనం చేశారు.

## దుర్గామాత ఆశీస్సులు అందరి పైన ఉండాలి

**ప్రత్యేక పూజలు నిర్వహించిన మ్యూమాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి**



**చేవెళ్ల అక్టోబర్ 10 (నినాదం న్యూస్):** దుర్గామాత అమ్మవారి చల్లని ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని మ్యూడిమాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని రచ్చబండ దగ్గర ప్రతిష్టాపించిన దుర్గామాత అమ్మవారిని ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గామాత చల్లని కృప ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని అమ్మవారిని కోరారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ సహకార సంఘం మాజీ చైర్మన్ దేవర శ్రీధర్ రెడ్డి, గ్రామస్తులు అర్ధ శేఖర్ రెడ్డి, భక్తులు ఉన్నారు.

## బిగ్‌బాస్‌లో గాడిదను కూడా కంటెస్టెంట్‌గా..



ప్రస్తుతం తెలుగుతో పాటు తమిళ,కన్నడ నాట బిగ్ బాస్ రియాల్టీ షో ప్రారంభమై విజయవంతంగా దూసుకెళుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా హిందీ బిగ్‌బాస్ 18 సల్మాన్ ఖాన్ వ్యాఖ్యాతగా ఈ ఆదివారం (అక్టోబర్ 6) ప్రారంభమైంది. ఈ సందర్భంగా సల్మాన్ ఆ షోలో పాల్గొంటున్న ఒక్కొక్కరిని పరిచయం చేస్తూ హౌజ్‌లోకి పంపించారు. ఈ క్రమంలో ఓ గాడిదను కూడా హౌజ్‌మెట్‌గా పరిచయం చేసి లోనికి పంపించారు. ఒక్కసారిగా జరిగిన ఈ పరిణామంతో ప్రేక్షకులు స్టన్ అవగా అసలు ఏం జరుగుతుందో తేరుకుని తెలుసుకునే లోపు గాడిద లోపలికి వెళ్లడం కూడా జరిగిపోయింది.

Protium
**ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్**
(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, Off. ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

**స్వాధీనతా ప్రకటన**
(స్థిరాస్తి కొరకు)
**(అనుబంధం- IV ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువబడు విధంగా)**

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ నెం. 2002 యొక్క 54) (SARFAESI యాక్ట్) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) (ఇకముందు ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ గా వ్యవహరించబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు తేది : 08-జూలై-24తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం రుణగ్రహీతలు: ఎ ఆర్ కె ఎంటర్‌ప్రైజెస్ మరియు సహ-రుణగ్రహీతలు: 1. అరుణ్ అలకుంట, 2. ఎల్లమ్మ అలకుంట వారికి చెందిన రుణ ఖాతా నెం.GS019EEL205187 క్రింద నోటీసులో తెలిపిన బకాయి మొత్తం తేదీ: 05 జూలై, 2024 నాటికి రూ.2790967.83/- (రూపాయలు ఇరవై ఏడు లక్షల తొంభై వేల తొమ్మిది వందల అరవై ఏడు మరియు పైసలు ఎనభై మూడు మాత్రమే)ను తనోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీతలు బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదవబడు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు తేది: 08 అక్టోబర్, 2024న స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ వారికి చెందవలసిన బకాయి మొత్తం తేది: 05 జూలై, 2024 నాటికి రూ.2790967.83/- (రూపాయలు ఇరవై ఏడు లక్షల తొంభై వేల తొమ్మిది వందల అరవై ఏడు మరియు పైసలు ఎనభై మూడు మాత్రమే) మరియు దానిపై తదుపరి వడ్డీ + వెచ్చించిన వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చుల క్రింద వర్తించును.
**స్థిరాస్తి వివరణ:** తెలంగాణ, హైదరాబాద్, సికింద్రాబాద్, లాలాగూడ గ్రామం, తార్నాక వద్ద ఉన్న సర్వే నెం. 161లోని ప్లాట్ నెం.57లో ఆవరణ నెం. 12-13-763లోని 311 చ.గ.లలో 68 చ.గ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు 100 చ.అ.ల ఒక కార్ పార్కింగ్ ఏరియా మరియు 1000 చ.అ.ల విస్తీర్ణము, "శ్రీ శ్రీనివాస టవర్"గా పిలువబడే భవనములోని 2వ అంతస్తులో ఫ్లాట్ నెం.202 (నెం. 12-13-763/202గా అస్సెస్ చేయబడినది) యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం మరియు రోడ్డు (దిగువ), **తూర్పు:** కారిడార్, స్టైయిర్‌కేస్ & ఫ్లాట్ నెం.201, **పడమర:** ఖాళీ ప్రదేశం మరియు రోడ్డు (దిగువ).

తేది: 08-10-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్, తెలంగాణ ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

Protium
**ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్**
(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, Off. ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

**స్వాధీనతా ప్రకటన**
(స్థిరాస్తి కొరకు)
**(అనుబంధం- IV ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువబడు విధంగా)**

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ నెం. 2002 యొక్క 54) (SARFAESI యాక్ట్) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) (ఇకముందు ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ గా వ్యవహరించబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు తేది : 08-జూలై-24తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం రుణగ్రహీతలు: స్నేహా పూల శాండ్, సహ-రుణగ్రహీతలు: 1. దేవేందర్ కళ్యాణి, 2. సురేష్ కళ్యాణి, 3. ధర్మేందర్ కళ్యాణి, 4. కె.కళావతి, 5. పూజ కళ్యాణి, 6. మహేష్ కళ్యాణి వారికి చెందిన రుణ ఖాతా నెం.GS019EEL1513523 క్రింద నోటీసులో తెలిపిన బకాయి మొత్తం తేది: 05 జూలై, 2024 నాటికి రూ.4196105.59/- (రూపాయలు నలభై ఒక్క లక్షల తొంభై ఆరు వేల నూట ఐదు మరియు పైసలు యాభై తొమ్మిది మాత్రమే)ను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీతలు బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదవబడు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు తేది: 08 అక్టోబర్, 2024న స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ వారికి చెందవలసిన బకాయి మొత్తం తేది: 05 జూలై, 2024 నాటికి రూ.4196105.59/- (రూపాయలు నలభై ఒక్క లక్షల తొంభై ఆరు వేల నూట ఐదు మరియు పైసలు యాభై తొమ్మిది మాత్రమే) మరియు దానిపై తదుపరి వడ్డీ + వెచ్చించిన వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చుల క్రింద వర్తించును.
**స్థిరాస్తి వివరణ: ఐటం 1:** తెలంగాణ, హైదరాబాద్, చూడి బజార్, జీన్సీ చౌరస్తా వద్ద ఉన్న 28.42 చ.మీ.లకు సమానమైన లేదా 34 చ.గ.ల విస్తీర్ణము గల మున్సిపల్ నెం. 14-11-1170 గల గృహం యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి ఇల్లు, **దక్షిణం:** రోడ్డు, **తూర్పు:** పొరుగువారి ఇంటి నెం. 14-11-1169, **పడమర:** పొరుగువారి ఇంటి నెం. 14-11-1171. ఇతర అన్ని హక్కులు, భవనములు, పెంపుదలలు మరియు అనుబంధపు అనుభవ హక్కులు అదనము. **ఐటం 2:** తెలంగాణ, హైదరాబాద్, చూడి బజార్, జీన్సీ చౌరస్తా వద్ద ఉన్న 21.08 చ.మీ.లకు సమానమైన లేదా 25.22 చ.గ.ల విస్తీర్ణము గల మున్సిపల్ నెం. 14-11-1178 గల గృహం యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి ఇల్లు, **దక్షిణం:** రోడ్డు, **తూర్పు:** పొరుగువారి ఇంటి నెం. 14-11-1177, **పడమర:** పొరుగువారి ఇంటి నెం. 14-11-1179.

తేది: 08-10-2024 సం/- ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున
ప్రదేశం: హైదరాబాద్, తెలంగాణ (అధీకృత అధికారి)

SMFG Grihashakti
Nayi Asha. Naya Vishwas.
**SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
(పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
కార్పొరేట్ కార్యాలయం: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051.
రిజిస్టర్డ్ కార్యాలయం: మేఫ్ టవర్స్, 3వ అంతస్తు, ఓల్డ్ నెం. 307, న్యూ నెం. 165, పూనమల్లే హై రోడ్, మధురవోయల్, చెన్నై-600095

**స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) లోని నిబంధనల క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు 30 రోజుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తులను ("సెక్యూర్డ్ ఆస్తులు") SMFG ఇండియా హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్) (ఇకమీదట SMHFCగా రిఫర్ చేయబడును) ("సెక్యూర్డ్ క్రెడిటార్") వారి అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి SMHFC సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి రావలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు విడిపించుకొనే తేదీ వరకు దానిపై తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో వసూలుచేసుకొనేందుకు దిగువ తెలిపిన తేదీ మరియు సమయమున "ఎక్కడ ఎలా ఉందో" "ఏది ఎలా ఉందో" మరియు "ఏదైతే ఎలా ఉందో అది" అలానే ప్రాతిపదికన అమ్మబడును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేరు రుణ ఖాతా నెం. | ఆస్తుల వివరణ | రిజర్వు ధర / ధరావత్తు | ఇ-వేలం తేది & సమయం | ధరావత్తు దాఖలు తేది |
|---|---|---|---|---|---|
| 1. | Lan No. 606107510308101 1. కొమ్ము ప్రభాకర్ 2. కొమ్ము నందిని 3. బ్రిల్లియంట్ సర్ఫేస్ కోటింగ్ టెక్నాలజీస్ | మేడ్చల్ జిల్లా, కూకట్‌పల్లి జిహెచ్‌ఎంసి సర్కిల్ క్రింద, కూకట్‌పల్లి గ్రామం & మండలం వద్ద ఉన్న ఎస్.నెం. 1011/5, 1011/6, 1011/7ఎ, 1011/8, 1011/9 & 1011/11లలోని ప్లాట్ నెం.192లో కామన్ ఏరియాతో కలుపుకొని 775 చ.అ.ల కట్టుబడి ప్రదేశముతోపాటు 271 చ.గ.లలో 21 చ.గ.లు లేదా 17.55 చ.మీ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు భవ్యశ్రీ రెసిడెన్సీలోని 4వ అంతస్తులో సగం పూర్తి అయిన ఫ్లాట్ నెం.402 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** స్టెయిర్‌కేస్ & కారిడార్, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** ఖాళీ ప్రదేశం. | రూ. 28,80,000/- / రూ. 2,88,000/- | 18.11.2024 న ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 1.00గం॥ల వరకు | 16.11.2024 |

అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు మా/సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ లో ఏర్పాటు చేసిన లింక్/వెబ్ సైట్ చిరునామా: (https://disposalhub.com and https://www.grihashakti.com/pdf/E-Auction.pdf)కు రెఫర్ చేస్తూ అనుసంధానం చేయడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు గిరీష్ కుమార్, మొబైల్ నెం. 9176914699, ఇ-మెయిల్ Girish.Kumar2@grihashakti.com మరియు శ్రీ నిలాయ్ దే, మొబైల్ నెం. 9920697801, ఇ-మెయిల్: Niloy.Dey@grihashakti.comను కూడా సంప్రదించవచ్చును.
ప్రదేశం: మేడ్చల్, తెలంగాణ సం/- అధీకృత అధికారి,SMFG ఇండియా హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
తేది: 26.09.2024 (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

SMFG Grihashakti
Nayi Asha. Naya Vishwas.
**SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
(పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
కార్పొరేట్ కార్యాలయం: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051.
రిజిస్టర్డ్ కార్యాలయం: మేఫ్ టవర్స్, 3వ అంతస్తు, ఓల్డ్ నెం. 307, న్యూ నెం. 165, పూనమల్లే హై రోడ్, మధురవోయల్, చెన్నై-600095

**స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) లోని నిబంధనల క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తులను ("సెక్యూర్డ్ ఆస్తులు") SMFG ఇండియా హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్) (ఇకమీదట SMHFCగా రిఫర్ చేయబడును) ("సెక్యూర్డ్ క్రెడిటార్") వారి అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి SMHFC సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి రావలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు విడిపించుకొనే తేదీ వరకు దానిపై తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో వసూలుచేసుకొనేందుకు దిగువ తెలిపిన తేదీ మరియు సమయమున "ఎక్కడ ఎలా ఉందో" "ఏది ఎలా ఉందో" మరియు "ఏదైతే ఎలా ఉందో అది" అలానే ప్రాతిపదికన అమ్మబడును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేరు రుణ ఖాతా నెం. | ఆస్తుల వివరణ | రిజర్వు ధర / ధరావత్తు | ఇ-వేలం తేది & సమయం | ధరావత్తు దాఖలు తేది |
|---|---|---|---|---|---|
| 1. | Lan No. 605607510553735 1) బండి చంద్ర మౌళి తండ్రి నర్సయ్య బండి 2) దేవి బండి 3) జగదీశ్వరి ఫుట్ వేర్ | రిజిస్ట్రేషన్ జిల్లా మరియు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ భీమదేవరపల్లి పరిధిలోని వరంగల్ అర్బన్ జిల్లా, ధర్మసాగర్ మం॥, పెద్ద పెండియాల్ గ్రా॥ మరియు గ్రా॥ పంచాయతీ వద్ద ఉన్న ఎస్.నం. 373/బిలోని 400 చ॥గ॥లు లేదా 334.44 చ॥మీ॥ల విస్తీర్ణము గల ఓపెన్ ప్లాట్ నంలు. 45 & 48. **సరిహద్దులు:** తూర్పు: 33' వెడల్పు రోడ్డు, పడమర: ఇతరుల భూమి, ఉత్తరం: ప్లాట్ నం. 46, దక్షిణం: ప్లాట్ నం. 44. | రూ. 13,30,000/- / రూ. 1,33,000/- | 28.10.2024 న ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 1.00గం॥ల వరకు | 26.10.2024 |

అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు మా/సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ లో ఏర్పాటు చేసిన లింక్ వెబ్ సైట్ చిరునామా: (https://disposalhub.com and https://www.grihashakti.com/pdf/E-Auction.pdf)కు రెఫర్ చేస్తూ అనుసంధానం చేయడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు శ్రీ గిరీష్ కుమార్, మొబైల్ నెం. 9176914699, ఇ-మెయిల్ Girish.Kumar2@grihashakti.com మరియు శ్రీ నిలాయ్ దే, మొబైల్ నెం. 9920697801, ఇ-మెయిల్: Niloy.Dey@grihashakti.comను కూడా సంప్రదించవచ్చును.
సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: వరంగల్, తెలంగాణ SMFG ఇండియా హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
తేది: 26.09.2024 (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

## పండుగలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి



**అల్వాల్, అక్టోబర్ 10 (నినాదం న్యూస్):** దుర్గాష్టమి పురస్కరించుకొని జిహెచ్‌ఎంసి అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో పూజలు నిర్వహించిన డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి. అల్వాల్ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలియజేశారు. తదనంతరం సానిటేషన్ ఏ ఎమ్ హెచ్ ఓ రజిని తో కలిసి పరిశుద్ధ కార్మికులకు రిక్షాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, సూపర్డెంట్ స్వామి ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీకాంతి ,నారాయణ, ఏ ఎమ్ హెచ్ ఓ రజిని, జిహెచ్‌ఎంసి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రుషితుల్యుడు.. మన రతన్ టాటా !

సంపాదకీయం

భారతదేశం నిజంగానే పుణ్యదేశం...ఈ మట్టి మహిమేమో కానీ పలు సందర్భాల్లో పుణ్యపురుషులు ఉద్భవిస్తూనే ఉంటారు. మన అదృష్టం ఏమంటే రతన్ టాటా లాంటి ఓ పుణ్య పురుషుడిని మనతరంలో మనమంతా కళ్లముందు చూశాం. నమంతా ఇప్పుడు రతన్ టాటా అనే ఓ మహానుభావుడిని ప్రత్యక్షంగా చూశాం. ఆయన గురించి తెలుసుకున్నాం. ఆయన చర్యలను గమనించాం. ఆయన దేశం కోసం తపించి.. ఈ దేశ యువతకు మర్గనిర్దేశనం చేసేందుకు పడిన శ్రమను చూశాం. ఓ పారిశ్రామిక దిగ్గజంలా కాకుండా ఈ దేశాన్ని ముందుకు నడిపించే చోదకుడిలా టాటా ఎప్పుడూ ఆలోచించేవారు. ఇతర పారిశ్రామికవేత్తలకు రతన్ టాటా భిన్నం. ఆయన ఆలోచనలు భిన్నం. ఆయన నడవడి భిన్నం. ఆడంబరాలకు ఆయన దూరం. సన్మానాలంటే పెద్దగా ఇష్టం ఉండదు. రతన్ టాటా జీవితమంతా సింప్లిసిటీకి మారు పేరు. ఆయన జీవితాన్ని పరిశీలిస్తే రామాయణంలో జనకుని పాత్ర లాంటి ఎన్నో ఉదాహరణలు దొరుకుతాయి! అలాంటి ఓ మహానుభావుడు టాటా సంస్థను దిగ్గజ సంస్థగా ప్రపంచ వ్యాపార రంగంలో తీర్చి దిద్దారు. అలాగే నిజాయితీగా వ్యాపారం చేశారు. ఉప్పు నుంచి..విమానం వరకు స్పృషించని రంగాలు లేవు. నిజంగా యువతకు ఆయన ఓ రోల్ మోడల్. ఎలా ఎదగాలో..ఎలా మసలు కోవాలో..ఎలా వ్యాపారాన్ని నిజాయితీగా విస్తరించాలో అన్నదానికి కూడా ఆయన రోల్ మాడల్. తన వ్యాపారం కోసం ఏనాడూ రాజకీయ నేతల చుట్టూ తిరిగిన సందర్భాలు లేవు. ఆయన చుట్టే రాజకీయ నేతలు తిరిగి..తమ రాష్ట్రాల్లో వ్యాపారాన్ని పెట్టాలని అర్థించేవారు. రతన్ టాటా మరణంతో భారత దేశ పారిశ్రామిక చరిత్రలో ఒక శకం ముగిసింది! జాతీయ, అంతర్జాతీయ వాణిజ్య యవనికపై తనదైన ముద్ర వేసిన పారిశ్రామిక వేత్త, చైర్మన్ ఎమెరిటస్ ఆఫ్ టాటా సన్స్.. రతన్ నావల్ టాటా (86) ఇక లేరు అన్న విషయం నిజంగానే జీర్ణించుకోలేని వార్త. దేశం కోసం తపించిన ఓ తపస్వి నింగికేగాడు. తన జ్ఞాపకాలను , తన వ్యాపార సామ్రాజ్యాన్ని మనకు వదిలేసి కనిపించని లోకాలకు చేరుకున్నాడు. ఎంతటి పుణ్యం చేసుకుంటే తప్ప ఇంత గొప్ప జన్మ దక్కదు. వంటగదిలో వాడే ఉప్పు నుంచి.. ఆకాశంలో ఎగిరే విమానాల దాకా.. ఎన్నెన్నో ఉత్పత్తులు, సేవలతో భారతీయుల నిత్యజీవితంలో భాగమైన టాటా సామ్రాజ్యాన్ని రెండు దశాబ్దాలపాటు నడిపించిన ఆ పారిశ్రామిక దిగ్గజం.. మరలిరాని లోకాలకు తరలిపోయారు! అత్యంత నిరాడంబరంగా జీవించిన రతన్ టాటా అవివాహితుడు. ముంబయిలోని అత్యంత చిన్న ఇంట్లో ఆయన నివసించేవారు. తన టాటా సెడాన్ కారును ఆయనే నడిపేవారు. ప్రైవసీని ఎక్కువగా ఇష్టపడేవారు. మీడియా ప్రచారానికి దూరంగా ఉండేవారు. తనతోపాటు పుస్తకాలను, సీడీలను, పెంపుడు కుక్కలను ఉంచుకునేవారు. రతన్ టాటా సేవాగుణంలో అత్యున్నతుడు. 1970లలోనే ఆయన సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. ఆగాఖాన్ ఆసుపత్రి, వైద్య కళాశాలకు శ్రీకారం చుట్టారు. 1991లో ఆయన టాటా సన్స్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టాక, టాటా గ్రూప్ సేవా కార్యక్రమాలు కొత్త రూపును సంతరించుకున్నాయి. టాటా ట్రస్టులను మరింతగా విస్తరించారు. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్‌ను స్థాపించారు. విద్యా రంగానికి మరింత ప్రోత్సాహమిచ్చారు. దేశంలోని అతిపెద్ద వ్యాపార సామ్రాజ్యానికి అధినేత రతన్‌టాటా. కానీ, ఆయన ఎంతో వినయంగా ఉంటారు. ప్రచారాలకు, ఆర్భాటాలకు దూరంగా.. సాధారణ జీవనశైలితో ఉండటానికి ఇష్టపడతారు. రతన్ టాటా నాయకత్వంలో.. టాటా గ్రూప్ ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది, జాగ్వార్, ల్యాండ్ రోవర్, కోరస్ స్టీల్ వంటి పెద్ద పెద్ద కంపెనీలను కొనుగోలు చేసింది. ఆయన టాటా కంపెనీని బహుళజాతి కంపెనీగా మార్చారు. సంస్థ విలువను నిలుపుకుంటూనే టాటా గ్రూప్‌ను ప్రపంచ బ్రాండ్‌గా మార్చారు. రతన్ టాటా దాతృత్వానికి పెట్టింది పేరు. టాటా గ్రూప్ సంపదలో అధిక భాగం టాటా ట్రస్ట్‌ల ద్వారా ధార్మిక కార్యక్రమాలకు కేటాయించేవారు. ఆయన ఎల్లప్పుడూ నైతిక వ్యాపార పద్ధతులను పాటిస్తూ.. సామాజిక బాధ్యత తీసుకోవాలని చెబుతుంటారు. రతన్ టాటా ఎప్పుడూ వినూత్నంగా ఆలోచించేవారు. ఆయన తీసుకున్న ఎన్నో సాహసోపేత నిర్ణయాలు సంస్థను ముందుకు తీసుకెళ్లేందుకు దోహదపడ్డాయి. ప్రపంచంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలలో రతన్ టాటా ఒకరు. అయితే ఆయన చెప్పుకో దగ్గ వ్యాపార దిగ్గజాలతో కలసి ఎక్కడా కనిపించే వారు కాదు. ఉప్పు నుంచి ఉక్కు వరకు టాటాలు ప్రవేశించని రంగమే లేదు. ఏ వ్యాపారమైనా నాణ్యతే, నమ్మకమే లక్ష్యంగా అంచెలంచెలుగా ఎదిగిన టాటా గ్రూప్ ప్రస్థానంలో రతన్ టాటా కృషి అసామన్యమైనది. ఆయన దగ్గరుండి వ్యవపారాన్ని నమ్మంతో ముందుకు నడిపించారు. టాటా ఉత్పత్తి అంటే నమ్మకం అన్న భావన కలిగించారు. అది భారతీయుల్లో విడదీయరాని బంధంగా మారింది. అత్యంత సాధారణ జీవితం గడుపుతూనే 6 ఖండాల్లోని వందదేశాల్లో టాటా గ్రూపునకు చెందిన 30 కంపెనీలకు ఆయన నేతృత్వం వహించారు. నిత్య మార్గదర్శ కుడిగా, దాతృత్వశీలిగా, మానవతావాదిగా నిలిచిన రతన్ టాటా.. ప్రపంచంలోనే దిగ్గజ వ్యాపారవేత్తల్లో ఒకరిగా ఎదిగారు. రతన్ టాటా ఎప్పుడూ లాభాల కంటే చిత్తశుద్ధికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చేవారు. ఆయన ఎంతో వినయంగా ఉంటారు. ప్రచారాలకు, ఆర్భాటాలకు దూరంగా.. సాధారణ జీవనశైలితో ఉండటానికి ఇష్ట పడతారు. రతన్ టాటాకు ఉన్న ఈ ప్రత్యేక లక్షణాలే ఆయనను కార్పొరేట్ టైటాన్‌గా నిలబెట్టాయి. కార్ల రంగంలో దిగ్గజ కంపెనీగా నిలబెట్టినా.. సామాన్యులకు కారును అందుబాటులోకి తీసుకుని రావాలని తపించారు. ఆయన తపనలోంచి వచ్చిందే నానో కారు. కేవలం లక్షకే నానో కారును మార్కెట్లో ప్రవేశ పెట్టారు. అలా రతన్ టాటా 2009లో సామాన్యుల కోసం రూ. లక్షకే నానో పేరుతో చీపెస్ట్ కారును మార్కెట్లోకి తీసుకొచ్చారు. ప్రజలపట్ల ఉన్న ప్రేమకు ఇది నిదర్శనంగా చూడాలి. ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన గొప్పతనం అంతాఇంతాకాదు. ఆయన మన నేలపై నడయాడిన ఓ రుషితుల్యుడు.

# అంచెలంచెలుగా ఎదిగిన రతన్ టాటా



### దేశ,విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసన
### ఉప్పును అయోడైజ్డ్ ఉప్పుగా మార్చిన మేధావి
### ప్రేమ ఫలించకపోవడంతో బ్రహ్మచారిగా జీవితం

**ముంబై, నినాదం:**

రతన్ టాటా 1937 డిసెంబరు 28వ తేదీన నావల్ టాటా, సోనూలకు రతన్ టాటా ముంబైలో జన్మించారు. 8వ తరగతి వరకు ఆయన ముంబయిలోని కాంపియన్ పాఠశాలలో చదివారు. ఆ తరువాత కేథడ్రల్ అండ్ జాన్ కానన్ పాఠశాలలో చదువు కొనసాగించారు. శిమ్లాలోని బిషప్ కాటన్ పాఠశాలలోనూ చదివారు. 1955లో న్యూయార్క్‌లోని రివర్‌డేల్ కంట్రీ స్కూల్‌లో డిగ్రీ పూర్తి చేశారు. ఆ తరువాత కార్నెల్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్కిటెక్చర్ అండ్ స్ట్రక్చరల్ ఇంజినీరింగ్‌లో పట్టా అందుకున్నారు. అనంతరం హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లో చేరి అడ్వాన్స్‌డ్ మేనేజ్‌మెంట్ కోర్సు పూర్తి చేశారు. 1948లో ఆయన తల్లిదండ్రులు విడిపోయిన తర్వాత అమ్మమ్మ నవాజ్‌బాయి టాటా వద్ద పెరిగారు. రతన్ టాటా ఇప్పటికీ అవివాహితుడు. నాలుగు సార్లు పెళ్లి దాకా వచ్చారు కానీ మూడు ముళ్ల బంధంతో ఒక్కటి కాలేదు. లాస్ ఏంజెల్స్‌లో ఉన్నప్పుడు ఒకమ్మాయితో ప్రేమలో పడ్డాను అని టాటా చెప్పారు. 1962 ఇండో`చైనా యుద్ధం కారణంగా ఆమె తల్లిదండ్రులు ఇండియాకు పంపించేందుకు అంగీకరించ లేదు. అలా లవ్ మ్యారేజ్‌కు బ్రేక్ పడిరదని తెలిపారు. టాటా గ్రూప్ వ్యవస్థాపకుడు జంషెట్జీ టాటాకు ముని మనవడైన రతన్ టాటా ముంబైలో జన్మించారు. తల్లిదండ్రులు సూని టాటా, నావల్ టాటా.. ఆయన పుట్టిన పదేళ్లకు విడిపోయారు. ఇది కూడా టాటా జీవితంలో ఓ విషాదకరంగా మిగిలిపోయింది. ముంబై, సిమ్లాల్లో కొంతకాలం చదివిన అనంతరం.. ఉన్నత విద్యాభ్యాసం నిమిత్తం అమెరికాకు వెళ్లారు. అమెరికాలోని రివర్‌డేల్ కంట్రీ హైస్కూల్‌లో పట్టా పుచ్చుకున్న అనంతరం కార్నెల్ యూనివర్సిటీలో ఆర్కిటెక్చర్ అండ్ స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ విద్యను అభ్యసించారు. 1959లో డిగ్రీ పట్టా పుచ్చుకున్న రతన్ టాటా.. 2008లో అదే కార్నెల్ యూనివర్సిటీకి 50 మిలియన్ డాలర్ల విరాళం ఇచ్చారు. ఆ విశ్వవిద్యాలయ చరిత్రలోనే అతిపెద్ద అంతర్జాతీయ దాతగా నిలిచారు. అమెరికాలో పట్టభద్రుడైన అనంతరం.. 1961లో ఆయన టాటా గ్రూపులో చేరారు. తొలుత టాటా స్టీల్‌లో చిరుద్యోగిగా చేరిన ఆయన గ్రూపులోని వివిధ కంపెనీల్లో విభిన్న హోదాల్లో పనిచేశారు. 1971లో నేషనల్ రేడియో అండ్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ డైరెక్టర్ ఇన్‌చార్జిగా.. 1981లో టాటా ఇండస్ట్రీస్ చైర్మన్‌గా.. ఇలా పలు బాధ్యతలు నిర్వర్తించారు. రెండేండ్లు తిరిగే సరికి 1983లో సాల్ట్ ఇండస్ట్రీలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. తొలిసారిగా అయోడైజ్డ్ ఉప్పును ప్రవేశపెట్టారు. టాటా నామక్ దేశ్ కా నామక్ ప్రచారంతో వినియోగదారులను విశేషంగా ఆకట్టుకున్నారు. 1991లో జేఆర్‌డీ టాటా నుంచి టాటా సన్స్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. 1990 నుంచి 2012 వరకు టాటా గ్రూప్‌నకు చైర్మన్‌గా ఉన్నారు. మళ్లీ అక్టోబర్ 2016 నుంచి ఫిబ్రవరి 2017 వరకు తాత్కాలిక చైర్మన్‌గా వ్యవహరించారు.

**1962లో టాటా స్టీల్‌లో చేరడం ద్వారా తన..** వృత్తి జీవితాన్ని రతన్ టాటా ప్రారంభించారు. 1991లో టాటా సన్స్ ఛైర్మన్‌గా జేఆర్‌డీ టాటా వైదొలగారు. రతన్ టాటాను వారసుడిగా ప్రకటించారు. టాటా సన్స్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన రతన్ టాటా.. సంస్థను భారీగా విస్తరించారు. పేదవాడి కారైన టాటా నానోతోపాటు టాటా ఇండికా కార్లను మార్కెట్‌కు పరిచయం చేశారు. 2012 డిసెంబరు 28న తన 75వ పుట్టిన రోజునాడు టాటా సన్స్ ఛైర్మన్ పదవి నుంచి రతన్ టాటా వైదొలగారు. సైరస్ మిస్త్రీని ఛైర్మన్ చేశారు. టాటా గ్రూప్ ఛైర్మన్‌గా21 ఏళ్లపాటు రతన్ టాటా పని చేశారు. గ్రూప్‌ను భారీగా విస్తరించడంలో ఆయన కీలక పాత్ర పోషించాడు. ఆయన హయాంలో గ్రూప్ ఆదాయం 40 రెట్లు, లాభాలు 50 రెట్లు పెరిగాయి. 2016 అక్టోబరు 24వ తేదీన మిస్త్రీని తొలగించి మళ్లీ రతన్ టాటా, టాటా గ్రూప్‌నకు తాత్కాలిక ఛైర్మన్ అయ్యారు. 2017 జనవరి 12వ తేదీన నటరాజన్ చంద్రశేఖరన్‌ను గ్రూప్ ప్రధాన సంస్థ టాటా సన్స్ ఛైర్మన్‌గా నియమించారు. అప్పటి నుంచి రతన్ టాటా గ్రూప్ గౌరవ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. పదవీ విరమణ తర్వాతా రతన్ టాటా వ్యాపారంలో క్రియాశీలకంగా వ్యవహరించారు. ఆయన వ్యక్తిగత హోదాలో 30 అంకుర సంస్థల్లో పెట్టుబడులు పెట్టారు. అందులో ఓలా ఎలక్ట్రిక్, పేటీఎం, స్నాప్‌డీల్, లెన్స్‌కార్ట్, జివామే వంటివి ఉన్నాయి. దేశంలో ఆర్థిక సంస్కరణల సమయంలో టాటా గ్రూపును రతన్ టాటా పునర్వ్యవస్థీకరించారు. అదే సమయంలో స్థానికంగా రూపొందించిన టాటా నానో, ఇండికా కార్లను విడుదల చేసి, సంచలనం సృష్టించారు. 2004లో టీసీఎస్ పబ్లిక్ ఇష్యూ తీసుకొచ్చారు. అంతర్జాతీయంగానూ టాటా గ్రూపును విస్తరించడంలో రతన్ టాటా కృషి ఎనలేనిది. ఆంగ్లో`డచ్ స్టీల్ కంపెనీ కోరస్‌ను టేకోవర్ చేశారు. బ్రిటిష్ వాహన దిగ్గజం జాగ్వార్ ల్యాండ్ రోవర్‌ను కొనుగోలు చేశారు. బ్రిటిష్ టీ కంపెనీ టెట్లీనీ కొన్నారు.

991లో 5.7 బిలియన్ డాలర్లుగా ఉన్న టాటా గ్రూపు సంపదను 2016 నాటికి 103 బిలియన్ డాలర్లకు చేర్చడంలో రతన్ టాటా కృషి ఎనలేనిది. తన 25 లిస్టెడ్ కంపెనీల ద్వారా టాటా గ్రూప్ 2024లో రూ.85,510 కోట్ల లాభాలను ఆర్జించింది.

# ఉద్యోగులంటే అమిత ప్రాణం



### వారి సంక్షేమానికి వెనక్కి తగ్గని వైనం
### ముంబై దాడుల సందర్భంగా అండగా నిలిచిన రతన్

ముంబయిలోని తాజ్ హోటల్‌లో 2008లో ఉగ్రదాడి జరిగింది. ఆ సమయంలో రతన్ టాటా చూపించిన ఉదారత ఎంతో గొప్పది. హోటల్ సిబ్బందితోపాటు బాధితులుగా మారిన వారందరికీ అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. దానికి కట్టుబడి ఉన్నారు. వ్యాపార సామ్రాజ్యాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరించే క్రమంలో ఆయన ఎప్పుడూ భారతీయ విలువలు, సంస్కృతిని విస్మరించ లేదు. భారతీయుడిగా గర్వపడుతూ.. ఆధునిక వ్యాపారంలోనూ ప్రపంచంతో పోటీ పడ్డారు. ద్యోగుల పట్ల ఆయన ఎంతో శ్రద్ధ చూపేవారు. సంక్షోభ సమయాల్లో ఉద్యోగుల సంక్షేమం కోసం పాటుపడేవారు. టాటా స్టీల్‌లో కంపెనీలో పనిచేసే ఉద్యోగులు మరణించినప్పుడు వారి కుటుంబ బాధ్యత తీసుకున్నారు.రక్తపోటు స్థాయిలు అకస్మాత్తుగా పడిపోవడం తో మూడు రోజుల క్రితం ముంబైలోని బ్రీచ్‌క్యాండీ ఆస్పత్రిలో చేరిన రతన్ టాటా ఆరోగ్య పరిస్థితి విషమించి.. బుధవారం రాత్రి తుది శ్వాస విడిచారు. తన ఆరోగ్యంపై సోషల్ మీడియాలో ఆందోళన వ్యక్తం కావడంతో.. 'నేను బాగానే ఉన్నా.. ఆందోళన వద్దు' అంటూ ప్రకటన చేసిన మూడు రోజులకే ఆయన కన్నుమూశారు. ఇక వ్యాపార రంగంతోపాటు దాతృత్వంలో ఆయన సేవలకు గుర్తింపుగా కేంద్రం పలు ప్రతిష్టాత్మక అవార్డులు ప్రదనాం చేసింది. 2000 ఏడాదిలో రతన్ టాటాకు కేంద్రం పద్మభూషణ్, 2008లో పద్మ విభూషణ్‌తో సత్కరించింది. ఇక రతన్ టాటాకు ఇటీవల ప్రతిష్టాత్మక 'పీవీ నర్సింహారావు స్మారక అవార్డు' లభించింది. సామాజిక సంక్షేమం, మానవతా దృక్పథంతో అసాధారణ అంకిత భావం ప్రదర్శించిన వారికి మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు పేరిట స్మారక పురస్కారం అందజేస్తారు. ఈ ఏడాది మార్చిలో రతన్ టాటా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. రతన్ టాటా.. మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉద్యోగరత్న అవార్డును కూడా అందుకున్నారు. గతేడాది ఆగస్టులో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్య మంత్రులు అజిత్ పవార్, దేవేంద్ర ఫడ్నవీస్ రతన్ టాటా నివాసంలో ఉద్యోగ రత్న అవార్డుతో ఆయన్ని సత్కరించారు. మహారాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా 'ఉద్యోగ రత్న' అవార్డును తీసుకువచ్చింది. విశిష్ట వ్యక్తులకు ఇచ్చే మహారాష్ట్ర భూషణ్ అవార్డు మాదిరిగానే రతన్ టాటాను ఉద్యోగ రత్న అవార్డుతో సత్కరించింది. రతన్ టాటా సేవా గుణంలో అత్యున్నతుడు. వేల కోట్ల రూపాయలు విరాళాలు ఇచ్చిన పారిశ్రామిక వేత్తల్లో రతన్ టాటా ఒకరు. టాటా ట్రస్టుల కింద వ్యక్తిగత స్థాయిలో రూ.లక్షల విరాళాలు అందించారు. ఆరోగ్య రక్షణ, విద్య, గ్రామీణాభివృద్ధి తదితర రంగాలకు భారీగా విరాళాలు అందించారు. పెంపుడు జంతువుల కోసం రూ.165 కోట్ల వ్యయంతో టాటా ట్రస్ట్స్ స్మాల్ యానిమల్ హాస్పిటల్ నిర్మించారు. 1970లలోనే సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. ఆగాఖాన్ హాస్పిటల్, మెడికల్ కాలేజీని ప్రారంభించారు. ఆయన టాటా సన్స్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత సేవా కార్యక్రమాలను మరింత విస్తరించారు. కరోనా మహమ్మారిపై పోరు కోసం రూ.1500 కోట్ల భూరి విరాళం ప్రకటించారు.



# దుర్గాదేవీగా విజయవాడ అమ్మవారు

విజయవాడ :

ఇంద్రకీలాద్రి పై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రుల్లో భాగంగా ఎనిమిదవరోజు గురువారం అమ్మవారు దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. దుర్గాదేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. జై దుర్గా జై జై దుర్గ అన్న నామస్మరంతో ఇంద్రకీలాద్రి మారుమోగుతోంది. కాగా దుర్గమును దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భవానీలు వచ్చారు. దుర్ఘతలను పోగొట్టే దుర్గాదేవిని దర్శించుకుంటే సద్గతులు ప్రాప్తిస్తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. కాగా ఇంద్రకీలాద్రిపై దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. మూలానక్షత్రం (అమ్మవారి జన్మనక్షత్రం) కావడంతో రాష్ట్ర నలుమూలల భారీగా తరలివచ్చారు. మంగళవారం అర్ధరాత్రి నుంచే క్యూలైన్లన్నీ భక్తులతో నిండిపోయాయి. అన్ని క్యూలనూ ఉచితంగా వదిలేశారు. సామాన్య భక్తులతోపాటు, వీఐపీల తాకిడి ఎక్కువవ్వడంతో కొండ కిటకిటలాడిరది. అమ్మవారు బుధవారం సరస్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి ఆలయం మూసివేసే సమయానికి సుమారు 1.50 లక్షల నుంచి 2 లక్షల మంది అమ్మవారిని దర్శించుకున్నారని దుర్గగుడి అధికారుల అంచనా. సీఎం చంద్రబాబు దంపతులు, మంత్రి లోకేశ్ దంపతులు ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. శరన్నవరాత్రి మహోత్సవాలలో అత్యంత కీలకమైన మూలా నక్షత్రం నాడు ఎలాంటి వివాదాలు, ఆటంకాలు లేకుండా భక్తులు దుర్గమ్మను సరస్వతీ అలంకారంలో దర్శించుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రణాళిక, పోలీసు, రెవెన్యూ, దేవదాయశాఖల మధ్య సమన్వయం కారణంగా సామాన్య భక్తులు సైతం తమకు అసౌకర్యం కలిగిందని ఎక్కడా ఫిర్యాదులు రాకపోవడం విశేషం. మూలానక్షత్రంనాడు అన్ని టిక్కెట్ దర్శనాలను ఉచితం చేశారు. లక్షల్లో అమ్మవారిని దర్శించుకోవటానికి వచ్చిన భక్తులను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికలు రూపొందించటంలో.. క్యూలైన్ల క్రమబద్ధీకరణలో అన్ని శాఖలు విజయం సాధించాయి.

# రతన్ టాటా మృతికి రాష్ట్రపతి , ప్రధాని సంతాపం

### దిగ్గజ పారిశ్రామికవేత్తను కోల్పోయామని నివాళి
### రతన్ మృతికి రాహుల్ గాంధీ సంతాపం

న్యూఢిల్లీ :

దిగ్గజ పారిశ్రామికవేత్త, టాటా గ్రూప్స్ గౌరవ చైర్మన్ రతన్ టాటా కన్నుమూశారు. వయోసంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన ముంబైలోని బ్రీచ్ క్యాండీ దవాఖానలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి 11.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. రతన్ టాటా మరణ వార్తతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోదీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సహా పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. రతన్ టాటా అంత్యక్రియలను అధికార లాంఛనాలతో నిర్వహిస్తామని మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. దిగ్గజ వ్యాపారవేత్తకు నివాళి అర్పిస్తూ గురువారాన్ని సంతాప దినంగా ప్రకటించింది. అలాగే రతన్ టాటా మృతికి సంతాపం తెలుపుతూ జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ గురువారం సంతాప దినం ప్రకటించారు. రతన్ టాటా మరణం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతాపం వ్యక్తం చేశారు. భారత్ ఒక దిగ్గజ పారిశ్రామికవేత్తను కోల్పోయిందన్నారు. ఆయన చేసిన సేవలు ప్రపంచంలోని ఎందరికో స్ఫూర్తిదాయకమని ఎక్స్ వేదికగా ఆమె కొనియాడారు. రతన్ టాటా మరణం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం తెలిపారు. రతన్ టాటా దూరదృష్టి ఉన్న వ్యాపార వేత్త అని మోదీ కొనియాడారు. ప్రతిష్టాత్మక వ్యాపార సంస్థలకు స్థిరమైన నాయకత్వం అందించారని, మెరుగైన సమాజం కోసం ఆయన కృషి చేశారన్నారు. వ్యాపారం, దాతృత్వంలో రతన్ టాటా శాశ్వత ముద్ర వేశారని ఏఐసిసి అగ్రనేత రాహుల్ ప్రశంసించారు. పారిశ్రామికవేత్త, గొప్ప మానవతావాదిని భారత్ కోల్పోయిందని బాధను వ్యక్తం చేశారు. రతన్ టాటా నిష్క్రమణ పారిశ్రామికరంగానికి, దేశానికి తీరనిలోటు అని అన్నారు. నిబద్దత, విలువలకు కట్టుబడిన గొప్ప వ్యక్తి రతన్ టాటా అని ప్రశంసించారు.



# ఘనంగా బతుకమ్మ సంబరాలు



**కొల్చారం, అక్టోబర్ 10:(నినాదం న్యూస్)**
కొల్చారం మండల వ్యాప్తంగా గురువారం 9వ రోజు సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన కొల్చారంలో వీరభద్రాలయం, శివాలయం ప్రాంగణాలలో బతుకమ్మ నుంచి స్త్రీలు సాంప్రదాయ పాటలతో నృత్యాలు చేశారు. అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకువెళ్లి స్థానిక కోతుల చెరువులో వదిలారు. అనంతరం కులాల అంతరాలు మరిచి పప్పు ప్రసాదాలు అందరికీ పంచుకుంటూ సామాజిక సమానత చాటారు. బతుకమ్మ సాంప్రదాయంలో ప్రజలు తమ బతుకును కోరడమే కాకుండా అందరికీ ప్రసాదం పంచుతూ ఇతరుల ఆఖలి తీర్చాలని, అందరూ సమానమనే సాంప్రదాయం ప్రతిబింబిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, ప్రజలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

**వరిగుంతం గ్రామంలో** మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ముత్యం గారు మేఘమాల సంతోష్ కుమార్ గురువారం సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు నూతన వస్త్రాలు ధరించి, భక్తిశ్రద్ధలతో బతుకమ్మను నెత్తిన ఎత్తుకొని స్థానిక హనుమాన్ ఆలయ ప్రాంగణంలో బతుకమ్మలు ఉంచారు. అనంతరం సాంప్రదాయ పాటలతో వలయాకారంలో హాలో లయబద్ధంగా చప్పట్లు కొడుతూ సాంప్రదాయ బతుకమ్మ నృత్యం చేశారు. బతుకమ్మ పాటలలో పండుగ సాంప్రదాయాలు, మంచి బతుకు ప్రసాదించాలని గౌరీ అమ్మవారిని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.





**సద్దుల బతుకమ్మను నెత్తిపై మోస్తున్న చిన్నారి సాధ్యతారెడ్డి**
సద్దుల బతుకమ్మ వేడుకల్లో భాగంగా చిరంజీవి చిన్నారి సాధ్యతా రెడ్డి పేర్చిన సద్దుల బతుకమ్మను, తోడుగా పేచే గౌరమ్మ బతుకమ్మను బతుకమ్మ ఆడే స్థలం వరకు తీసుకెళ్లింది.
**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 10 (నినాదం న్యూస్)**



## అవుల రాజిరెడ్డి సుడిగాలి పర్యటన



**కొల్చారం అక్టోబర్ 10 (నినాదం న్యూస్)**
మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని నర్సాపూర్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి గురువారం నాడు సుడిగాలి పర్యటన చేశారు. చిన్న ఘనాపూర్ గ్రామంలో దుర్గా భవాని అమ్మవారికి ఘనంగా బోనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి జన్మదిన సందర్భంగా అమ్మవారి ఆధీనంలో కేక్ కట్ చేసి కాంగ్రెస్ కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రంగంపేట, కిష్టాపూర్, రాంపూర్, పోతం శెట్టిపల్లి, కొల్చారం, వరిగుంతం గ్రామాలలోని ప్రతిష్టించిన అమ్మవార్లను దర్శించుకుని మండలంలోని ప్రజలందరులు అమ్మవారు చల్లంగా చూడాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్, రెడ్డిపల్లి ఆంజనేయులు, సోమన్న గారి రవీందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి,అప్పాజీపల్లి మాజీ సర్పంచ్ వెంకట్ గౌడ్(గజిని), సంగాయిపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగాల సంజీవరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు సంగన్న గారి ఆగం గౌడ్, రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గుండా కృష్ణ,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లూరి అనిల్ కుమార్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అక్రమ్, పోతాంశెట్టిపల్లి మాజీ సర్పంచ్ నాగరాణి నర్సింలు, సీనియర్ నాయకులు సంగమేశ్వర్ రెడ్డి వెంకట్ రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విచ్ఛిన్నకర విదేశీ సంస్కృతి నుండి దేశాన్ని కాపాడుదాం



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 నినాదం న్యూస్:**
స్వాతంత్రము కోసం ఎందరో మహనీయుల కృషి వుంది, కానీ సమాజంను సంగటితము చేయడానికి కృషి చేస్తాను అని డాక్టర్ హెడ్గేవర్ ఆర్ఎస్ఎస్‌ని స్థాపించారని సేవా భారతి ప్రాంత సంఘటన మంత్రి వాసు అన్నారు. ఆర్ఎస్ఎస్ స్థాపించి వంద సంవత్సరాలు అవుతున్నాదున్న జిల్లా కేంద్రంలో స్వయం సేవక్‌లు పట్టణంలోని పాత శిశు మందిరం నుండి బిటీఎస్ కాలనీ, బసవేశ్వర్ చౌరస్తా, మహశక్తి చౌరస్తా, బి జె ఆర్, తెలంగాణ చౌరస్తాల మీదుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకి పదసంచలాన్ చేసారు. ఈ కార్యక్రమానికి ఆర్ ఎస్ ఎస్ అనంతగిరి జిల్లా సంఘ చలాక్ సత్యనారాయణ గౌడ్ అతిధి హాజరు కాగా, ముఖ్య వక్త గా సేవా భారతి ప్రాంత సంఘటన్ మంత్రి వాసు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వతంత్రము రావడానికి ఎందరో కృషి వుంది, ధర్మ రక్షణలో అంతిమ విజయం సంఘానిది,నేడు 150 దేశాలలో సంఘము తన కార్యక్రమం నడిపిస్తుందని, దేశాన్ని అన్ని రంగాలలో అగ్రగామి సంఘం ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తుందని, అదే లక్ష్యంతో మనం ముందుకు వెళుతున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ , బీజేవైఎం,, తపస్ ఉపాధ్యాయ సంఘం, వ్యాపారా సంఘాల వారు పాల్గొన్నారు.

## ఘనంగా విజయరామరెడ్డి జన్మదిన వేడుకలు

**- ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజులను కలిసి ఆశీస్సులు పొందిన విజయ్ రామ్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 10 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయరామిరెడ్డి జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, అభిమానులు, పార్టీ ముఖ్య నేతల సమక్షంలో ఘనంగా నిర్వహిం చారు.



విజయరామరెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా ఆయన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందును, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజులను వారి కార్యాలయాలలో మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీస్సులు పొందాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు విజయరామ్ రెడ్డికి శాలువా కప్పి కేక్ కట్ చేయించి స్వయంగా విజయరామ్ రెడ్డికి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు ఆత్మీయ సహోదరుడిగా ఉంటూ డివిజన్ పార్టీ కార్యకర్తలను, నాయకులను సమన్వయపరిచి పార్టీ అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడుతున్న విజయరామరెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా పలువురు పార్టీ శ్రేణులు, స్నేహితులు, అభిమానులు హాజరై శాలువాలు కప్పి పుష్ప గుచ్ఛాలు అందించి, కేక్ కట్ చేయించి, మిఠాయిలు పంచుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## నిరుపేదల పెన్నిది సీఎం సహాయ నిధి పథకం : డిప్యూటీ మేయర్

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 10 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మంజూరు చేయించిన 48 వేలు, 17,500/- వేల రూపాయల విలువగల "సీఎం సహాయనిధి" లబ్ధిదారులైన ప్రసాద్ యాదవ్, లక్ష్మి లకు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించడంలో సీఎం సహాయ నిధి పథకం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. అర్హులైన పేద ప్రజానీకం ముఖ్యమంత్రి సహాయనిధి పథకమును ఆరోగ్యమును సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రవి కిరణ్, బాలాజీ నాయక్, 14వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొబ్బా శ్రీను, యువకులు ప్రవీణ్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

**– నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**

**కొల్చారం, అక్టోబర్ 10 (నినాదం న్యూస్)**
ఆటలతోనే మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని, శారీరక, మానసిక దృఢత్వం కలుగుతుందని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు. బిఆర్ఎస్ యువ నాయకులు సంతోష్ రావు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కోనాపూర్ కబడ్డీ ప్రీమియర్ లీగ్ సీజన్ 3 విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆసక్తిగా కబడ్డీ ఆటను వీక్షించారు. అనంతరం విజేతలకు కప్పులతోపాటు మొదటి బహుమతి 12 వేల రూపాయలు, రెండవ బహుమతి ఆరు వేల రూపాయలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోనాపూర్‌లో ప్రతి సంవత్సరం యువకులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్న యువ నాయకుడు సంతోష్ రావును అభినందించారు. టోర్నమెంట్‌కు ఆర్థిక సహాయం అందించిన మోత్కు మల్లేశంతో పాటు పలువురు దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఆటగాళ్లు మెరుగైన ప్రతిభ కనబరిచారని, ఉత్కంఠమైన ఆట తీరు ఆసక్తి కలిగించిందన్నారు.



ఆటలతో యువకులలో సృజనాత్మకత పెరుగుతుందని, మంచి ఆలోచన, మెరుగైన ప్రణాళిక రచన, చురుకుదనం పెంపొందుతాయి అన్నారు. ఆటలతో స్నేహభావం పెరుగుతుందని, సామాజిక ఐక్యత చేకూరుతుందన్నారు. యువకులు సెల్ ఫోన్స్ వదిలేసి ఆటల వైపు మొగ్గు చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా, మాజీ ఎంపీపీ సభ్యురాలు కోరబోయిన మంజులా కాశీనాథ్, నాయకులు ముత్యం గారి సంతోష్ కుమార్, వేమారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, సోమ నర్సింలు, ఎల్లేశం, యువకులు ప్రజలు పాల్గొన్నారు.

## లింగోటం గ్రామంలో సద్దుల బతుకమ్మ సంబరాలు

**చౌటుప్పల్ అక్టోబర్ 10 (నినాదం న్యూస్)**
చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం గ్రామంలోని జూబ్లీహిల్స్ కాలనీలో సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభ వంగా జరిపారు. వయో బేధాన్ని మరిచి చిన్నా, పెద్ద తేడా లేకుండా మహిళలందరూ ఆనందో త్సహల మధ్య బతుకమ్మలను చేత పట్టి కోలాటం ఉయ్యాల డీజే పాటలతో బతుకమ్మ తల్లిని కోలుస్తూ ఆడి పాడారు. ముఖ్యంగా పిల్లలు పండుగల పాల్గొని వారి ఆటపాటను ఆస్వాదించారు. అనంతరం బతుకమ్మను గంగమ్మ వడికి చేర్చారు.





## శరన్నవరాత్రి ఉత్సవాలలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 10 (నినాదం న్యూస్)**
దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గామాత సరస్వతి దేవి అమ్మవారి అవతారంలో దర్శనమిచ్చారు. ఈ వేడుకలను కుబ్బులాపురం ఎమ్మెల్యే కేపీ వివేకానందు పలు అమ్మవారి మండపాలను సందర్శించి దేవతామూర్తులను ప్రత్యేకంగా పూజించారు. 128 - చింతల్ డివిజన్ హనుమాన్ దేవాలయం, ఎన్. ఎల్.బి నగర్, పద్మశాలి బస్తీ, వల్లభాయ్ పటేల్ నగర్, వివేకానంద నగర్ బస్తీలలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొని సరస్వతి అమ్మవారి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహంతో ప్రజలంతా సంతోషంగా, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, బస్వరాజు, శేఖర్ రావు, శౌకత్ అలీ, ఆయా మండపాల నిర్వాహకులు, అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యులు, పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.





## ఆటో నెంబరింగ్‌తో నేరాలకు చెక్ : ఎస్సై మహమ్మద్ గౌస్

**కొల్చారం, అక్టోబర్ 10:( నినాదం న్యూస్)**
ఆటోలకు నెంబర్ ఇవ్వడంతో నేరాలను అరికట్టవచ్చని కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ అన్నారు. మండల కేంద్రమైన కొల్చారం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో గురువారం ఆటోలకు నంబర్ వేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఇప్పటివరకు మండల వ్యాప్తంగా 250 ఆటోలకు నెంబర్ వేయటం పూర్తయిందన్నారు. మిగతా ఆటోలకు పండగ తర్వాత నెంబర్ వేస్తామన్నారు. కొందరు ఆటో డ్రైవర్ల వలన అక్కడక్కడ కొన్ని మోసాలు జరుగుతున్నాయని, ఆటో నెంబర్ వలన ఆటో డ్రైవర్లు బాధ్యతాయుతంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటోడ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

**Protium ప్రోటీయం ఫైనాన్షియల్ లిమిటెడ్**
(పూర్వము గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్‌గా పిలువబడింది)
నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి) బి-2, ఏడవ అంతస్తు, పహాడీ గ్రా॥, వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే ఎదురుగా, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరేగావ్ (ఈస్ట్), ముంబై, మహారాష్ట్ర- 400063

**స్వాధీనతా నోటీసు**
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదవబడుతూ అనుబంధము-4 మరియు సెక్షన్ 13(4) ప్రకారం)
ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం నెం. 2002 యొక్క 54) (SARFAESI చట్టం) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **ప్రోటీయం ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) (ఇకపై ప్రోటీయం ఫైనాన్స్ లిమిటెడ్‌గా రెఫర్ చేయబడుతుంది)** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు **తేదీ: 08-జులై-24న జారీ చేసిన డిమాండ్ నోటీసు** ప్రకారము **రుణగ్రహీతలు సుధాకర్ ట్రాన్స్‌పోర్ట్ మరియు సహ-రుణగ్రహీతలు: 1. సుధాకర్ గూగులోత్, 2. గూగులోత్ శిరీష వారి యొక్క రుణ ఖాతా నెం. GS012EEL1638650** వారిని నోటీసులో తెలిపిన రుణబకాయి మొత్తం **తేదీ: జులై 05, 2024** నాటికి గల **రూ. 27,56,875.43 (రూపాయలు ఇరవై ఏడు లక్షల యాభై ఆరు వేల ఎనిమిది వందల డెబ్బై ఐదు మరియు పైసలు నలభై మూడు మాత్రమే)**లను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీతలు బకాయి మొత్తము చెల్లించుటలో విఫలమైనందున సదరు చట్టములోని రూల్ 9తో చదవబడుతూ సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింది సంతకముదారు దిగువ తెలిపిన ఆస్తిని **8 అక్టోబర్, 2024**న స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపకూడదనీయు ఒక వేళ జరిపినట్లయితే **ప్రోటీయం ఫైనాన్స్ లిమిటెడ్** వారికి చెందవలసిన రుణ బకాయి మొత్తం **తేదీ: జులై 05, 2024** నాటికి గల **రూ. 27,56,875.43 (రూపాయలు ఇరవై ఏడు లక్షల యాభై ఆరు వేల ఎనిమిది వందల డెబ్బై ఐదు మరియు పైసలు నలభై మూడు మాత్రమే) మరియు** దానిపై తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీల క్రింద వర్తించును.
**స్థిరాస్తి వివరణ:** యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి రెవెన్యూ మం॥, మల్కాపూర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 84/బి/^బిలో 302 చ॥గ॥ల విస్తీర్ణములో 760 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన ఆర్‌సిసి రూఫ్ నివాస గృహము ఇం.నెం. 3-107/3గా కలిగిన యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** జి. దేవ్‌సింగ్ యొక్క వ్యవసాయ భూమి, **దక్షిణం:** జి. శంకర్ యొక్క గృహము మరియు 14" వెడల్పు రోడ్డు, **తూర్పు:** జి. జాని యొక్క వ్యవసాయ భూమి, **పడమర:** జి. రూప్‌సింగ్ యొక్క వ్యవసాయ భూమి.
**తేది: 08.10.2024,** సం/- అధీకృత అధికారి
**ప్రదేశం: భువనగిరి, తెలంగాణ** ప్రోటీయం ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు

**Protium ప్రోటీయం ఫైనాన్షియల్ లిమిటెడ్**
(పూర్వము గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్‌గా పిలువబడింది)
నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి) బి-2, ఏడవ అంతస్తు, పహాడీ గ్రా॥, వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే ఎదురుగా, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరేగావ్ (ఈస్ట్), ముంబై, మహారాష్ట్ర- 400063

**స్వాధీనతా నోటీసు**
(స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదవబడుతూ అనుబంధము-4 ప్రకారం)
ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం నెం. 2002 యొక్క 54) (SARFAESI చట్టం) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **ప్రోటీయం ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) (ఇకపై ప్రోటీయం ఫైనాన్స్ లిమిటెడ్‌గా రెఫర్ చేయబడుతుంది)** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు **తేదీ: 15-జులై-24న జారీ చేసిన** డిమాండ్ నోటీసు ప్రకారము **రుణగ్రహీతలు నరేష్ డైరీ ఫామ్ మరియు సహ-రుణగ్రహీతలు: 1. నరేష్ యాదుల, 2. యాదుల బీరమ్మ వారి యొక్క రుణ ఖాతా నెం. GS045EEL276500** వారిని నోటీసులో తెలిపిన రుణబకాయి మొత్తం **తేదీ: జులై 15, 2024** నాటికి గల **రూ. 23,37,616.70 (రూపాయలు ఇరవై మూడు లక్షల ముప్పై ఏడు వేల ఆరు వందల పదహారు మరియు పైసలు డెబ్బై మాత్రమే)**లను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీతలు బకాయి మొత్తము చెల్లించుటలో విఫలమైనందున సదరు చట్టములోని రూల్ 9తో చదవబడుతూ సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింది సంతకముదారు దిగువ తెలిపిన ఆస్తిని **8 అక్టోబర్, 2024**న స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపకూడదనీయు ఒక వేళ జరిపినట్లయితే **ప్రోటీయం ఫైనాన్స్ లిమిటెడ్** వారికి చెందవలసిన రుణ బకాయి మొత్తం **తేదీ: జులై 15, 2024** నాటికి గల **రూ. 23,37,616.70 (రూపాయలు ఇరవై మూడు లక్షల ముప్పై ఏడు వేల ఆరు వందల పదహారు మరియు పైసలు డెబ్బై మాత్రమే) మరియు** దానిపై తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీల క్రింద వర్తించును.
**స్థిరాస్తి వివరణ:** రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా నిజామాబాద్ మరియు నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇటీవల విలీనం చేయబడిన ముప్కాల్ మం॥లోని బోర్గాం (పి) గ్రా॥ & గ్రామపంచాయతీ పరిధి నందు సర్వే నెం. 254/ఎలోని మొత్తం ఏరియా 351.33 చ॥గ॥ల విస్తీర్ణము నుండి 175.66 చ॥గ॥లు లేదా 146.85 చ॥మీ॥ల భూమి అవిభాజ్యవాటా నందు 880.87 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో నిర్మించబడిన ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ నివాస గృహము ఖాళీ స్థలంతో సహా మున్సిపల్ ఇం.నెం. 4-54 కలిగిన గృహము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** 24'0" వెడల్పు రోడ్డు, **దక్షిణం:** జిపి నెం. 4-54 యొక్క మిగిలిన భాగము, **తూర్పు:** 9'-0" వెడల్పు కామన్ ప్యాసేజ్, **పడమర:** బెండ్ల లింగయ్య యొక్క గృహము మరియు ఇతరులు.
**తేది: 08.10.2024,** సం/- ప్రోటీయం ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు
**ప్రదేశం: నిజామాబాద్, తెలంగాణ** (అధీకృత అధికారి)

**యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**
లీగల్ & సపోర్ట్ టీమ్, 2వ అంతస్తు, డోర్ నెం. 31, పాత నెం. 14, సౌత్ మాద స్ట్రీట్, మైలాపోర్, చెన్నై- 600004

**డిమాండ్ నోటీస్**
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI యాక్ట్)లోని సెక్షన్ 13(2) క్రింద)
దిగువ తెలిపిన రుణగ్రహీతలు అయిన మీ అందరికీ తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మీ పై బ్యాంక్ వారు ప్రొసీడింగ్స్ చేపట్టినారు మరియు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన తేదిన తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా డిమాండ్ నోటీసులు మీకు పంపగా, అవి అందజేయబడకుండా తిరిగి వచ్చినవి. మీ అందరినీ కోరడమేమనగా నోటీసును తీసుకుని, ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా దిగువ తెలిపిన రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా మిమ్మల్ని కోరుతూ, విఫలమైనచో బకాయి మరియు వడ్డీ & వ్యయాలతో రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన సెక్యూరిటీని అమలు చేయుట ద్వారా చట్టములోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (4) క్రింద హక్కులను వినియోగించుకొనుట ద్వారా మీ అందరిపై బ్యాంక్ వారు ముందుకుసాగెదరు. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సూచనలను అనుసరించి మీ ఖాతాలను నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించడమైనది. బ్యాంక్‌కు లభించే ఏదేని ఇతర పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా మీ అందరికీ ఈ నోటీస్ జారీ చేయబడినదని తెలియజేయాల్సిన అవసరం లేదు. యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు సదరు రుణమును తిరిగి చెల్లించుట కొరకు సెక్యూరిటీగా మీ అందరూ రుణ పత్రములను అమలు చేసినారు మరియు దిగువ తెలిపిన ఆస్తి యొక్క టైటిల్ డీడ్స్‌ను డిపాజిట్ చేయటం ద్వారా చట్టబద్ధ తనఖా కూడా కల్పించినారు. సెక్యూరిటైజేషన్ యాక్ట్‌లోని సెక్షన్ 13(8) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం లేదా బదిలీ కొరకు నిర్ణయించిన తేదీలోగా ఏదేని సమయాన సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావల్సిన బకాయి మొత్తం మరియు అన్ని వ్యయాలు, చార్జీలు మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ వెచ్చించిన ఖర్చులతో మీరు చెల్లించినచో, సెక్యూర్డ్ ఆస్తి అమ్మకం లేదా బదిలీ కొరకు ఎటువంటి తదుపరి చర్యలు తీసుకొనబడవని గమనించగలరు.

క్ర.సం. 1. రిఫరెన్స్ నెం. రిఫరెన్స్ నెం. **03/SARFAESI/13(2)/Sep/2023-24: 1) శ్రీ జితేంద్ర రెడ్డి (దరఖాస్తుదారు), తండ్రి శ్రీ ప్రతాప రెడ్డి, నివాసం: ఫ్లాట్ నెం.915, బహార్ సహారా ఎస్టేట్స్, మన్సూరాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ-500068. మరియు: శ్రీ జితేంద్ర రెడ్డి (దరఖాస్తుదారు), తండ్రి శ్రీ ప్రతాప రెడ్డి, మెయిన్ రోడ్, వేంసూర్ మండలం, అద్దర్లపాడు, ఖమ్మం, తెలంగాణ-507164. శ్రీ జితేంద్ర రెడ్డి (దరఖాస్తుదారు), తండ్రి శ్రీ ప్రతాప రెడ్డి, కెన్ ట్రేడింగ్ కంపెనీ, ఇం.నెం. 5-163/1, 2వ అంతస్తు, చింతలకుంట, ఎల్‌బి నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ-500074 2) శ్రీ స్రవంతి చింతపల్లి (సహ దరఖాస్తుదారు), తండ్రి శ్రీ వెంకట రెడ్డి చింతల, నివాసం: ఫ్లాట్ నం.915, బహార్ సహారా ఎస్టేట్స్, మన్సూరాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ-500068. మరియు: శ్రీ స్రవంతి చింతపల్లి (సహ-దరఖాస్తుదారు), తండ్రి శ్రీ వెంకట రెడ్డి చింతల, 2-91/1, రాజపురం, అబ్బుగూడెం, భద్రాద్రి, కొత్తగూడెం, తెలంగాణ, ఖమ్మం-507316. ఆస్తి చిరునామా: శ్రీ స్రవంతి చింతపల్లి, తండ్రి శ్రీ వెంకట రెడ్డి చింతల, ఫ్లాట్ నెం.47, 167 చ.గ.లు, సర్వే నెం.94, 95, 144 మరియు 145, మైత్రీ కన్నయ్య అవెన్యూ, అన్మగల్, హయత్‌నగర్, తానగర్ గ్రామం, హైదరాబాద్-501510. డిమాండ్ నోటీసు తేదీ: 21-09-2024 రుణ ఖాతా నెం. PHR113406786227, ఎన్‌పిఎ తేదీ: 08-09-2024, బకాయి మొత్తం:** తేది: 13.09.2024 నాటికి రూ. 55,27,357.00 (రూపాయలు యాభై ఐదు లక్షల ఇరవై ఏడు వేల మూడు వందల యాభై ఏడు మాత్రమే) ఈ మొత్తం 13-09-2024 వరకు వడ్డీతో కలుపుకొని, 14-09-2024 నుండి తిరిగి చెల్లించే తేదీ వరకు తదుపరి వడ్డీ. **ఆస్తి వివరాలు:** రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా హయత్ నగర్ క్రింద హయత్‌నగర్ సర్కిల్, జిహెచ్ఎంసి యొక్క బ్లాక్ నెం.11, వార్డు నెం.5 క్రింద రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మండలం, అన్మగల్ హయత్‌నగర్ గ్రామం వద్ద ఉన్న "మైత్రీ కన్నయ్య అవెన్యూ"లోని సర్వే నెం.లు 94, 95, 144 & 145లలో ఆర్‌సిసి రూఫింగ్‌తో 979,09 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన 139.62 చ.మీ.లకు సమానమైన లేదా 979 చ.గ.ల విస్తీర్ణము గల ప్లింత్ ఏరియా కలిగిన 139.62 చ.మీ.లకు సమానమైన లేదా 167 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం.47లోని నిర్మించబడిన నూతనముగా నిర్మించబడిన సగం పూర్తి అయిన గృహం యావదాస్తి. **సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం.46, దక్షిణం: ప్లాట్ నెం.48, తూర్పు: ప్లాట్ నెం.50, పడమర: 30 అ.ల వెడల్పు రోడ్డు.

**క్ర.సం.2: రిఫరెన్స్ నం. 01/SARFAESI/13(2)/Sep/2023-24: 1) శ్రీ వర ప్రసాద్ కొత్తపల్లి (దరఖాస్తుదారు), తండ్రి శ్రీ నరసయ్య కొత్తపల్లి** నివాసం: ఫ్లాట్ నెం. 402, పద్మకళ అపార్ట్‌మెంట్స్, స్ట్రీట్ నెం. 1, వెస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500026. మరియు: తండ్రి శ్రీ నరసయ్య కొత్తపల్లి అపర్ ఇంటర్నేషనల్ స్కూల్, సత్యం ఎంటర్‌ప్రైజెస్, సర్వే నెం.469-1, మెయిన్ రోడ్, పెద్దమ్మాడ్ గ్రామం, కోటబొమ్మాళి మండలం, శ్రీకాకుళం, ఆంధ్ర ప్రదేశ్-532474. **2) శ్రీమతి రజనీ గంగాపురం (సహ దరఖాస్తుదారు), భర్త వర ప్రసాద్ కొత్తపల్లి (దరఖాస్తుదారు),** తండ్రి శ్రీ నరసయ్య కొత్తపల్లి, నివాసం: ఫ్లాట్ నెం. 402, పద్మకళా అపార్ట్‌మెంట్స్, స్ట్రీట్ నెం.1, వెస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ- 500026. **డిమాండ్ నోటీసు తేదీ:** 21-09-2024, **రుణ ఖాతా నెం. PHR002706963861, ఎన్‌పిఎ తేదీ:** 09-07-2024. బకాయి మొత్తం: తేది: 13.09.2024 నాటికి రూ. 44,91,703/- (రూపాయిలు నలభై నాలుగు లక్షల తొంభై ఒక్క వేల ఏడు వందల మూడు మాత్రమే) ఈ మొత్తం 13-09-2024 వరకు వడ్డీతో కలుపుకొని, 14-09-2024 నుండి తిరిగి చెల్లించే తేదీ వరకు తదుపరి వడ్డీ. **ఆస్తి వివరాలు:** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, గుండిపోచంపల్లి గ్రామం మరియు మున్సిపాలిటీ వద్ద ఉన్న సర్వే నెం. 451 (పి)లోని ఎ.3-23 గుం.లు, సర్వే నెం. 452(పి)లోని ఎ.10-01.30 గుం.లు, సర్వే నెం. 459 (పి)లోని ఎ.0-04 గుం.లు మరియు సర్వే నెం. 461(పి)లోని ఎ.0-19.70 కలిగి ఉండి ఎ.14-08 గుం.లకు సమానమైన 57,504.44 చ.మీ.ల విస్తీర్ణము గల భూమిలో ఎ.13-30.4 గుం.లకు సమానమైన 55706.78 చ.మీ.ల విస్తీర్ణము గల భూమి యావదాస్తి. **సరిహద్దులు:** భూమి సరిహద్దులు: ఉత్తరం: సర్వే నెం.లు 452(పి) మరియు 459 (పి)లోని భూమి, దక్షిణం: అపర్ణ కనోపీ తులిప్ ప్రాజెక్ట్, తూర్పు: 25 మీ.ల వెడల్పు రోడ్డు, పడమర: ప్రహారీ గోడ. **ఫ్లాట్ యొక్క షెడ్యూల్ ఆస్తి:** షెడ్యూల్-ఎ లో "అపర్ణ కనోపీ మ్యారీగోల్డ్"గా పిలువబడే ప్రాజెక్ట్‌లో నిర్మించబడుతున్న 1 (ఒక) కార్ పార్కింగ్ స్లాట్‌తో పాటు 46 చ.గ.ల భూమి అవిభాజ్య వాటాతో పాటు 1525 చ.అ.ల కట్టుబడి ప్రదేశముతో మొత్తం 324 చ.అ.ల కామన్ ఏరియా మరియు 110 చ.అ.ల యుటిలిటీ ఏరియా మరియు బాల్కనీలు మరియు 75 చ.అ.ల యొక్క అంతర్గత గోడ ఏరియా మరియు 1016 చ.అ.ల కార్పెట్ ఏరియాతో కలుపుకొని 1525 చ.అ.ల అమ్మదగు ఏరియాతో బ్లాక్ నెం.కెలోని 7వ అంతస్తులో అపార్ట్‌మెంట్ నెం. 706 యావదాస్తి. సరిహద్దులు: ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: లిఫ్ట్, వెంటిలేషన్ కట్-అవుట్, కారిడార్ & స్టెయిర్‌కేస్.

**క్ర సం.:3: రిఫరెన్స్ నెం. 03/SARFAESI/13(2)/Sep/2023-24: 1) శ్రీ కాయంపర్తి జుబేదా (దరఖాస్తుదారు), తండ్రి కాయంపర్తి ఇబ్రహీం** నివాసం: ఫ్లాట్ నెం.208, 3వ అంతస్తు, శ్రావణి హైట్స్, వాడి కాలనీ, మియాపూర్, సిని టౌన్ థియేటర్ హైదరాబాద్, తెలంగాణ-500050. మరియు: శ్రీ కాయంపర్తి జుబేదా (దరఖాస్తుదారు), తండ్రి శ్రీ కాయంపర్తి ఇబ్రహీం, ఇం.నెం. 12-5/టి-1, సింధుజ ఎన్‌క్లేవ్, స్ట్రీట్ జీ నగర్ కాలనీ, అల్వాల్, తిరుమలగిరి, భాజియా బేకరీ, హైదరాబాద్, తెలంగాణ-500010. **2) శ్రీమతి మేరీ సరోజిని (సహ-దరఖాస్తుదారు), తండ్రి శ్రీ కాయంపర్తి జోసెఫ్** నివాసం: ఫ్లాట్ నెం.208, 3వ అంతస్తు, శ్రావణి హైట్స్, వాడి కాలనీ, మియాపూర్, సిని టౌన్ థియేటర్ హైదరాబాద్, తెలంగాణ-500050. మరియు: శ్రీమతి మేరీ సరోజిని (సహ-దరఖాస్తుదారు), తండ్రి శ్రీ కాయంపర్తి జోసెఫ్, ఇం.నెం.42-431/2, షిరిడి హిల్స్, అంజయ్య నగర్, జగద్గిరిగుట్ట, శివాలయం ప్రక్కన, హైదరాబాద్, తెలంగాణ-500037. **డిమాండ్ నోటీసు తేదీ:** 21-09-2024, **రుణ ఖాతా నెం. PHR002705220240. ఎన్‌పిఎ తేదీ:** 09-07-2024, బకాయి మొత్తం: తేది: 30-08-2024 నాటికి రూ. 49,89,774.77/- (రూపాయిలు నలభై తొమ్మిది లక్షల ఎనభై తొమ్మిది వేల ఏడు వందల డెబ్బై నాలుగు మరియు పైసలు డెబ్బై ఏడు మాత్రమే) ఈ మొత్తం 30.08.2024 వరకు వడ్డీతో కలుపుకొని, 31.08.2024 నుండి తదుపరి వడ్డీ మరియు 14.09.2024 నుండి చెల్లించు తేది వరకు తదుపరి వడ్డీ. **ఆస్తి వివరాలు:** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, గండిమైసమ్మ మండలం, దుండిగల్, కొంపల్లి మున్సిపల్ సర్కిల్ క్రింద కొంపల్లి గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 150 (బ్లాక్ నెం.23) క్రింద ఫ్లాట్ నెం.324 యొక్క భాగములో నిర్మించబడి ఉండి 163.89 చ.గ.లు లేదా 137.01 చ.మీ.ల విస్తీర్ణము గల 3666 చ.అ.లు (ఒక్కొక్క అంతస్తు 916.5 చ.అ.ల బిల్ట్ అప్ ఏరియా) బిల్ట్ అప్ ఏరియాతో బేస్‌మెంట్, గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు మరియు రెండవ అంతస్తు కలిగిన అస్సెట్ నెం. 3534, నెం. 3-100/324బి గల నివాస గృహం యావదాస్తి. **సరిహద్దులు:** మొత్తం ఫ్లాట్ నెం.303 సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి భూమి, దక్షిణం: ప్లాట్ నెం. 324 ప్లాట్ నెం. 325 భాగములోని ఇం.నెం. 3-100/324ఎ, తూర్పు: ప్లాట్ నెం.323, పడమర: 30' వెడల్పు రోడ్డు. మరియు ఎరుపు రంగులో మార్క్ చేయబడి ఉండి మరియు ఇచ్చట అనుబంధ ప్లాన్‌లో మరింత స్పష్టముగా తెలుపబడి ఉన్నది.

**క్ర.సం.4: రెఫరెన్స్ నెం. 03/SARFAESI/13(2)/Sep/2023-24: శ్రీ ఎన్ మమత (దరఖాస్తుదారు), భర్త ఎం.రాజ్ గోపాల్,** నివాసం: 11-11-68, ప్లాట్ నెం.34/ఎ, రోడ్ నెం,02, టెలిఫోన్ కాలనీ, కొత్తపేట, హైదరాబాద్, తెలంగాణ-500068. **శ్రీమతి రాజ్ గోపాల్ (సహ దరఖాస్తుదారు), తండ్రి శ్రీ రమణ చౌదరి,** నివాసం: 11-11-68, ప్లాట్ నెం.34/ఎ, రోడ్ నెం,02, టెలిఫోన్ కాలనీ, కొత్తపేట, హైదరాబాద్, తెలంగాణ-500068. మరియు: **శ్రీ ఎన్. మమత(దరఖాస్తుదారు), భర్త శ్రీ ఎం. రాజ్ గోపాల్,** నివాసం: 3-86, నింబగల్లు, అనంతపురం, ఎపి-515822. **శ్రీమతి రాజ్ గోపాల్ (సహ-దరఖాస్తుదారు), తండ్రి శ్రీ రమణ చౌదరి,** నివాసం: 3-86, నింబగల్లు, అనంతపురం, ఎపి-515822. శ్రీ ఎన్. మమత (దరఖాస్తుదారు), భర్త శ్రీ రాజ్ గోపాల్, పింక్ ది సెలూన్, 11-12-303, సోమల రెసిడెన్సీ, ఎస్ఆర్‌కె ప్రామ్, రోడ్ నెం.5, కొత్తపేట, హైదరాబాద్, తెలంగాణ-500035. **డిమాండ్ నోటీసు తేదీ:** 06-09-2024, **రుణ ఖాతా నం. PHR002704641908. ఎన్‌పిఎ తేదీ:** 09-07-2024, **బకాయి మొత్తం:** తేది: 06-09-2024 నాటికి రూ. 29,24,158/-(రూపాయిలు ఇరవై తొమ్మిది లక్షల ఇరవై నాలుగు వేల నూట యాభై ఎనిమిది మాత్రమే) ఈ మొత్తం 06-09-2024 వరకు వడ్డీతో కలుపుకొని, 07-09-2024 నుండి తదుపరి వడ్డీ మరియు 14-09-2024 నుండి తిరిగి చెల్లించే తేదీ వరకు తదుపరి వడ్డీ. **ఆస్తి వివరాలు:** తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఉప్పల్ మండలం, జిహెచ్ఎంసి ఎల్‌బి నగర్ సర్కిల్ క్రింద, నాగోల్ గ్రామం, చాణక్యపురి కాలనీ వద్ద ఉన్న వార్డు నెం.2, సర్వే నెం.లు 99, 100, 100/1 & 100/2 లలోని ప్లాట్ నెం.లు 83 & 84లలో 400 చ.గ.లలోని 40 చ.గ.లు లేదా 33.44 చ.మీ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు 1000 చ.అ.ల (కామన్ మరియు కార్ పార్కింగ్ ఏరియాలతో కలుపుకొని) ప్లింత్ ఏరియాతో "లావెండర్ మెడోస్"గా పిలువబడుతూ మున్సిపల్ డోర్ నం.2-3-696/1/402 (పిటిఐఎన్ నెం. 1030208142) కలిగిన 4వ అంతస్తులోని ఫ్లాట్ నెం.402 యావదాస్తి. **మొత్తం భూమి సరిహద్దులు:** ఉత్తరం: 40' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.లు 77 & 76, తూర్పు: ప్లాట్ నెం.82, పడమర: ప్లాట్ నెం.85. **4వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 402 కొరకు సరిహద్దులు:** ఉత్తరం: కారిడార్, లిఫ్ట్ మరియు స్టెయిర్‌కేస్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఫ్లాట్ నెం.401, పడమర: ఖాళీ ప్రదేశం.
**తేది: 10-10-2024** సం/- అధీకృత అధికారి
**ప్రదేశం: హైదరాబాద్** యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

## కార్యాలయాల్లో సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



**కొడంగల్ అక్టోబర్ 10 (నినాదం న్యూస్)**
బొంరాస్ పేట్ మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. ధరణి, భూసర్వే, కళ్యాణ లక్ష్మీ వంటి విభాగాలలో వచ్చిన ధరఖాస్తులను పరిశీలించారు. పెండింగులో ఉన్న దరఖాస్తులకు కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును వెంటనే పరిష్కరించాలని ఆర్ఐ శరీషతో అన్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. రెవెన్యూ సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి, ముందస్తు సమాచారం లేకుండా ఎవరూ కూడా సెలవులు పెట్టరాదనీ,అధికార దుర్వినియోగానికి పాల్పడరాదనీ సూచించారు. ప్రజాపాలనాలో దరఖాస్తులు సమర్పించడానికి వచ్చిన ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు ఏవి కూడా పెండింగ్‌లో ఉంచరాదనీ ఎంపిడిఓ వెంకన్ గౌడ్‌కు సూచించారు. అనంతరం పక్కనే ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి, ఆసుపత్రిలోని సిబ్బంది హాజరును పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు అందించే చికిత్స గురించి ఆరా తీశారు.

## ఝాన్సీ లక్ష్మీ బాయి మహిళా మండలి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు



**కొడంగల్ అక్టోబర్ 10 (నినాదం న్యూస్)**
కోస్గి పట్టణంలోని టీచర్స్ కాలనీలో ఝాన్సీ లక్ష్మీబాయి మహిళా మండలి ఆధ్వర్యంలో ఘనంగా బతకమ్మ వేడుకలు జరుపుకున్నారు. గురువారం రోజు సద్దుల బతుకమ్మ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బతుకమ్మకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆడపడుచుల ఆటపాటలు కోలాటాలతో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమంలో ఝాన్సీ లక్ష్మీబాయి మహిళా మండలి సభ్యులు వసంత, లలితమ్మ, అరుణారెడ్డి, అనంతలక్ష్మి, శోభా రాణి, నవీన, సరిత, కమలా బాయి, అనురాధ, ప్రియాంక, స్వర్ణలత, సత్యమ్మ, స్వరూప, నికిత, నిర్మల, వార్ల పద్మజ,రాధ సుధ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ శాఖ మార్కెట్ యార్డ్ నూతన కమిటీ ఎన్నిక

- శుభాకాంక్షలు తెలిపిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 10 (నినాదం న్యూస్)**
వ్యవసాయ, సహకార శాఖ మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా మార్కెట్ వ్యవసాయ సహకార శాఖ మార్కెట్ యార్డ్ నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా వ్యవసాయ, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీలో బొమ్మలపల్లి నర్సింహులు (చైర్మన్), తున్కి బిక్షపతి (డైరెక్టర్), గాదె వినోద్ (డైరెక్టర్), ఈగ శ్వేతా (డైరెక్టర్)లను హనుమంత రెడ్డి శాలువాతో సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూరారం 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పాలకృష్ణ, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, రజాక్, ముక్కు రామారావు, బాల నర్సింహులు, వెంకట్ రెడ్డి, యూసఫ్, మల్లేష్, నర్సింహులు, భాను చందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రథన్ టాటాకు నివాళులు




**కొడంగల్ నినాదం**
దుద్యాల మండలం హస్నాబాద్ గ్రామంలోని సర్వ్ టాటా వాటర్ కంపెనీలో రతన్ టాటాకు ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన సేవలను కొనియాడుతూ ఉప్పు నుండి ఉక్కు వరకు విలువలతో కూడిన వ్యాపారం చేసిన వ్యాపారం దిగ్గజం రథన్ టాటా యని పేర్కొన్నారు. భౌతికంగా ఆయన మన ముందు లేకపోవచ్చు కానీ, అరుదైన వ్యక్తిత్వంతో కోట్లాదిమందితో బంధుత్వం ఉన్న వ్యక్తి, ఆయన మనమధ్య లేకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి గోపి, షిఫ్ట్ ఇంచార్జ్, నాగేష్, జగన్, మురళి, పవన్, కృష్ణ, ఆపరేటర్స్, బిల్లు ఇంచార్జెస్, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని, పూలతో నివాళులర్పించారు.

## వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే రామావత్

**చింతపల్లి, అక్టోబర్ 10 ( నినాదం న్యూస్)**
మండల కేంద్రానికి చెందిన మండల టిఆర్ఎస్ మైనార్టీ నాయకుడు ఎండి. ఖాలేద్ కుమార్తె వివాహం స్థానిక సాయి సుమంగళి గార్డెన్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు ఉజ్జిని విద్యాసాగర్ రావు, ప్రముఖ పత్తి వ్యాపారి వరికుప్పల వెంకట్రాములు, ఎల్లంకి అశోక్, ఎండి. ఫయాజ్, జెల్ల యాదగిరి, వింజమూరి రవి, సిద్దె కృష్ణయ్య, ఎల్లంకి చంద్రశేఖర్, బాదేపల్లి నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.



## సద్దుల బతుకమ్మతో
# మణుగూరులో సందడే సందడి

● తాసిల్దార్ కార్యాలయంలో భారీ బతుకమ్మ ● పెద్ద ఎత్తులో తరలివచ్చిన మహిళలు

**మణుగూరు అక్టోబర్ 10 (నినాదం న్యూస్) :**
తెలంగాణ సాంప్రదాయాలకు పెట్టింది పేరు బతుకమ్మ పూల పండగ. బతుకమ్మ పండగ విశిష్టత సాంప్రదాయ బద్ధంగా తెలంగాణ ప్రాంతంలో నిర్వహించుకుంటారు. తెలంగాణ ప్రాంతంలో బతుకమ్మ అంటే తెలంగాణ, తెలంగాణ అంటే బతుకమ్మ ఇక్కడ ప్రజల ఊపిరి శ్వాస అంతా సద్దుల బతుకమ్మపై కేంద్రీకృతమై ఉంటుంది. తొమ్మిది రోజులు పాటు బతుకమ్మ తల్లి రోజుకొక రూపంలో భక్తులకు దర్శనమిస్తూ భక్తుల కోరికలను నెరవేరుస్తూ ఉంటదని నమ్మకం. తొమ్మిది రోజులు బతుకమ్మకు 9 రకాల నైవేద్యాన్ని సమర్పించి బతకమ్మకు ప్రతీకగా ఆడి పాడుతారు. దీనిలో భాగంగానే మణుగూరు మండలంలో స్థానిక తహసిల్దార్ రాఘవరెడ్డి సొంత ఖర్చులతో తన కార్యాలయంలో 25 అడుగుల భారీ బతుకమ్మను ఏర్పాటు చేశారు. బతుకమ్మ తల్లి సేవలతో ఆయన ఆయన కుటుంబ సభ్యులు తరించి పోయారు. ఈ బతుకమ్మ పండుగను పురస్కరించుకొని అన్ని రాజకీయ పార్టీ లకు చెందిన మహిళలు పురుషులు పెద్ద ఎత్తులో పాల్గొన్నారు. చివరి రోజు సద్దుల బతుకమ్మను చూసేందుకు ఊరు వాడ ఒకే చోట చేరుకున్నారు. సద్దులు బతుకమ్మను పురస్కరించుకొని మహిళలంతా ఉదయాన్నే లేచి పుణ్య స్థానాలు ఆచరించి ప్రకృతిలో దొరికే అన్నిపూలను తెచ్చుకుని తాంబూల పళ్లెంలో పేర్చుకొని పల్యాలు చేత భూ నీ రంగు రంగుల పూల పల్యాలతో తాసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. మణుగూరు పట్టణంలో అతిపెద్ద బతుకమ్మను స్వయంగా తహసిల్దార్ రాఘవరెడ్డి ఏర్పాటు చేయటం స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సద్దుల బతుకమ్మ వేడుకల్లో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని బతుకమ్మకు పూజలు నిర్వహించి ఆడి పాడి సందడి చేశారు. ఈ పూల పండుగ వేడుకను చూసిన వారందరూ కనువిందుపరిచింది. ఇంత పెద్ద ఎత్తులో బతుకమ్మని ఏర్పాటు చేయటం అందుకు అనుగుణంగానే మహిళలు కూడా భారీగా పాల్గొనడం ప్రతి ఒక్కరిని ఆశ్చర్యానికి గురిచేసింది. తాసిల్దార్ కార్యాలయంలో పెద్ద పెద్ద లైటింగ్ ఏర్పాటు చేసి పుర ప్రముఖులకు వేడుకలను తిలకించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. స్థానిక తహసిల్దార్ రాఘవరెడ్డి ఇంతటి భక్తి పార్వస్యం కలిగి ఉండటం పట్టణ ప్రజల అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మహిళలందరూ భక్తి శ్రద్ధలతో అమ్మవారి చుట్టూ ఆడి పాడి రకరకాల నైవేద్యాలను అమ్మవారికి సమర్పించారు. రాత్రి 9 గంటల వరకు ఆడి పాడి బతుకమ్మ సేవలో తరించిన మహిళలు, గోదావరి నదిలో నిమజ్జనం చేసి ఇస్తినమ్మ వాయినం పుచ్చుకుంటినమ్మా వాయినం అంటూ ఒకరినొకరు ఆ లింగం చేసుకొనడంతో బతుకమ్మ ప్రక్రియ ముగిసింది.





# మావోయిస్టు కదలికలపై ప్రత్యేక నిఘా

● జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**మహాముత్తారం, అక్టోబర్ 10 (నినాదం న్యూస్):**
మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ మావోయిస్టుల కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. గురువారం మహాముత్తారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది పని తీరు తెలుసుకుని, సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. పోలీసులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్‌లోని సిబ్బంది వివరాలు, రికార్డుల నిర్వహణ, పిఎస్ కేసుల స్థితిగతులు, పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరిగే ప్రాంతాలు, శాంతిభద్రతలు, సంఘ వ్యతిరేక కార్యకలాపాల గురించి అడిగి ఎస్సై మహేంద్ర కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. యువతను నిర్వీర్యం చేస్తున్న గంజాయి, పేకాట పై ఉక్కుపాదం మోపాలని ఎస్పీ అన్నారు. పోలీస్ స్టేషన్‌లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఎస్పీ ఆదేశించారు. మండలంలో మావోయిస్టులు ఎలాంటి చర్యలకు దిగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్ కేసులను సత్వరంగా పరిష్కరించాలని, పోలీస్ స్టేషన్లోని రికార్డులను ఫైళ్లను సక్రమంగా నిర్వహించాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి, సీఐ నాగార్జున రావు, ఎస్ఐ మహేంద్ర కుమార్, సీసీ ఫసియొద్దీన్, పోలీసు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# పోయిరా బతుకమ్మ పోయి రావమ్మా

● వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**మంగపేట, అక్టోబర్ 10 (నినాదం న్యూస్) :**
తెలంగాణ సంస్కృతిని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పే దసరా ఉత్సవాలలో భాగంగా సద్దుల బతుకమ్మ వేడుకలను గురువారం ములుగు జిల్లా మంగపేట మండల వ్యాప్తంగా వైభవంగా జరుపుకున్నారు. పారిశ్రామిక ప్రాంతమైన కమలాపురం నుండి జిల్లా సరిహద్దు గ్రామమైన అకినేపల్లి మల్లారం గ్రామం వరకు ఆయా గ్రామాలలో మహిళలు ఉదయమే పవిత్ర స్నానాలు చేసి సహజంగా ప్రకృతిలో లభించే తంగేడు, గునుగు, గోరంట, గుమ్మడి, మందార, అల్లి, చామంతి, కలువ వివిధ రకాల పువ్వులతో యువతులు, మహిళలు తాంబూలాలలో బతుకమ్మను పేర్చి ఇంటిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం డప్పు చప్పుళ్ల మధ్య బతుకమ్మను ఎత్తుకుని ఆయా గ్రామాలలో బతుకమ్మను నిమజ్జనం చేసే ప్రదేశంకు చేరుకుని అక్కడ బతుకమ్మ ఆడారు. అనంతరం ఆయా గ్రామాల సమీపంలోని వాగుల్లో, చెరువుల్లో, పవిత్ర గోదావరి నదిలో బతుకమ్మను నిమజ్జనం చేసి ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకుని మొక్కజొన్న, నువ్వులు, పల్లి, బెల్లంతో చేసిన ప్రసాదాలను పంచుకున్నారు. మండలంలోని కమలాపురంలో గ్రామ పంచాయతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ విగ్రహాన్ని గ్రామ పంచాయతి ప్రత్యేక అధికారి ఆర్.సురేష్, గ్రామ పంచాయితీ కార్యదర్శి జంపాల అరుణ్ ఆవిష్కరించారు. కమలాపురంలో బతుకమ్మ నిమజ్జనంకి వెళ్ళే గోదావరి రోడ్డులో వీధి దీపాలను, బతుకమ్మను నిమజ్జనం చేసే బిల్ట్ ఇంటెక్ వెల్ వద్ద లైటింగ్‌ను గ్రామ పంచాయితీ కార్యదర్శి జంపాల అరుణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. బతుకమ్మ నిమజ్జనం సంధర్భంగా మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మంగపేట ఎస్సై టీవీఆర్ సూరి పర్యవేక్షణలో పోలీసులు తగిన బందోబస్త్ నిర్వహించారు.

# మారని ఉపాధ్యాయుని తీరు....

ఇంటి కార్యక్రమానికి మధ్యాహ్న భోజన కార్మికులతో వంట

● ప్రధానోపాధ్యాయుడి నిర్వాకం

**సత్తుపల్లి, అక్టోబర్ 10 (నినాదం న్యూస్)**
ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణ పాత సెంటర్‌లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు నిర్వాకం స్థానికంగా చర్చనీయాంశం అయింది. ప్రధాన ఉపాధ్యాయుడి ఇంటి కార్యక్రమానికి వంటలను పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులతో చేయించడం వివాదాస్పదంగా మారింది. దసరా సెలవుల రోజులలో పాఠశాల నందు వంట ఎలా చేస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఉపాధ్యాయుడి ఇంట్లో వేడుకకు పాఠశాలలోని వంట గదిని ఎలా ఉపయోగిస్తారని సిబ్బందిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జరిగిన ఘటనపై మధ్యాహ్న భోజన కార్మికులను ప్రశ్నించగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆదేశాలతో వంట చేస్తున్నామని, సెలవు రోజుల్లో వంట చేయటం తప్పని తెలుసునని తెలిపారు. గతంలో ఇదే పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడి పై విద్యార్థులను విహారయాత్రకు తీసుకెళ్ళారని, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అనేక ఆరోపణలు ఉన్నాయి. అధికారులకు సమాచారం ఇవ్వకుండా సొంతంగా పాఠశాలకు సెలవు ప్రకటించటం అప్పట్లో దుమారం రేగింది. ఆ విషయంపై అధికారులు విచారణ చేపట్టి విధుల నుంచి తొలగించారు. కోర్టు అనుమతితో మరలా విధుల్లోకి చేరారు. అయినా అతను వైఖరిలో ఏ మాత్రం మార్పు రాలేదని పట్టణ ప్రజలు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదే తరహాలో ఇప్పుడు మరోసారి ఉపాధ్యాయుడి పై విమర్శలు రావడం అతని అహంకారానికి నిదర్శమని పలువురు అభిప్రాయపడుతున్నారు.



**ఎంఇఒ వివరణ**



ఈ విషయం గురించి మండల విద్యాశాఖాధి కారి రాజేశ్వరరావును వివరణ కోరగా జరిగిన సంఘటన యదార్థం అని తెలు పుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిత్తలూరి ప్రసాద్‌కి, మిడ్ డే మీల్స్ సొసైటీకి క్రమ శిక్షణ చర్యల్లో భాగంగా షోకాజ్ నోటీసులు జారీ చేసి పైఅధికారులకు నివేదిక పంపామని తెలిపారు.

## పోలీస్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

- పాల్గొన్న జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 నినాదం:**
జిల్లా పోలీస్ కార్యాలయం నందు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జిల్లా పోలీస్ శాఖలో పని చేసే పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు బతుకమ్మ వేడుకకు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే బతుకమ్మ పండుగను అత్యంత వైభవంగా జరుపుకోవాలన్నారు. జిల్లాలో ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో బతుకమ్మ పండుగ జరుపుకుంటున్నారు అన్నారు. ప్రకృతితో మమేకమయ్యే పండుగ బతుకమ్మ, ప్రపంచంలో పూలను పూజించే సంస్కృతి తెలంగాణలో మాత్రమే ఉందన్నారు. జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని,కష్టాలను తొలగించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు ఎస్పీగారు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో డేవిడ్ రాజ్, అంజాత్ పాషా, జిల్లా పోలీస్ ప్రసిడెంట్ ఆశోక్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరా మహిళ శక్తి లక్ష్యాన్ని పూర్తి చేయాలి

- మునిసిపల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్
- సిడిఎంఏతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ



**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 (నినాదం న్యూస్)**
ఇందిరా మహిళ శక్తి ఏర్పాటు లక్ష్యాన్ని పూర్తి చేయాలి రాష్ట్ర మునిసిపల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుండి డిఎంఏ (డైరెక్టరేట్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్) విపి గౌతమ్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పురోగతి, ఇందిరా మహిళ శక్తి పథకంలో భాగంగా క్యాంటీన్‌ల ఏర్పాటుపై రాష్ట్ర వ్యాప్త మునిసిపల్ కమిషనర్లు అధికారులతో దృశ్యమాధ్యమం ద్వారా సమీక్ష నిర్వహించారు. కమిషనర్ క్యాంప్ కార్యాలయం నుండి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాలొన్నారు. ఈసందర్భంగా కమిషనర్ బల్దియా పరిధిలో గల ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ల పురోగతిపై వివరణ ఇస్తూ నగర పరిధిలో 215 స్వయం సహాయక గ్రూపు యూనిట్లు లక్ష్యం కాగా ఇప్పటివరకు 42 యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగిందని,వ్యక్తిగత యూనిట్ల లక్ష్యం 1318 లక్ష్యం కాగా 409 గ్రూపులు ఏర్పాటు చేశామని, నవంబర్ చివరి వరకు పూర్తి చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు. బల్దియా వ్యక్తంగా సుమారు 80 వేల పైచిలుకు దరఖాస్తులు ఎల్ఆర్ఎస్ కోసం రావడం జరిగిందని, ఇరిగేషన్ రెవిన్యూ డిపార్ట్మెంట్‌ల సహకారంతో నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకొను న్నట్లు కమిషనర్ ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, టిపిఆర్ఓ కోలా రాజేష్ కుమార్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, టిపిఎస్‌లు ఏర్షాడ్, శ్రీకాంత్, టిఎంసి రమేష్ పాల్గొన్నారు.

## కాలనీ వాసులకు నీటి వసతి కల్పించిన మాజీ ఎంపిటిసి స్వాతి యాదగిరి



**చింతపల్లి, అక్టోబర్ 10 (నినాదం న్యూస్)**
మండలంలోని గడియ గౌరారం గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో ఉన్న కాలనీవాసులు నీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ఆ గ్రామ మాజీ ఎంపిటిసి, కాంగ్రెస్ నాయకులు కంబాలపల్లి స్వాతి యాదగిరి గురువారం నీటి వసతి కల్పించడం పట్ల కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఉజ్జిని హేమలత నరేందర్ రావు, మాజీ ఎంపిటిసి కంబాలపల్లి స్వాతి యాదగిరి లు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే బాలునాయక్ మంజూరు చేయించిన రెండు లక్షల 50 వేల రూపాయల నిధులతో కొంత పైపులైను పనులు చేయడంతో పాటు, రెండు మోటార్లను బోర్ బావుల్లో బిగించి కాలనీ వాసులకు నీటి సౌకర్యాన్ని కల్పించినట్లు తెలిపారు. గ్రామంలో నీటి సౌకర్యాన్ని కల్పించడానికి నిధులు మంజూరు చేయించిన స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్‌కు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగమళ్ళ గిరి, పున్న భీమేశ్వర్, కంబాలపల్లి నరేష్, పల్లపు ఈశ్వరయ్య, గ్రామ కార్యదర్శి సురేష్ , కోర్సు వెంకటరావు, సైదులు, వేముల నవీన్, నరసింహ, లైన్మెన్ లక్పతి, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గావతారంలో అమ్మవారు

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 10 (నినాదం న్యూస్)**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధి నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప సిద్ది బ్లాక్స్ వద్ద వారాహి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి నవరాత్రి వేడుకల్లో అమ్మవారు దుర్గతులను రూపుమాపే దుర్గావతారంలో దర్శనమిచ్చారు. ఈ నవరాత్రి వేడుకలకు ముఖ్య అతిధులుగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్‌లు హాజరై అమ్మవారికి హెూమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాయకులు సాంబాశివా రెడ్డి, మహిళా నాయకురాలు స్వర్ణ కుమారి, పద్మ ఆర్ఎంపీ డాక్టర్, వారాహి యూత్ అసోసియేషన్ సభ్యులు కార్తీక్,తేజ, రాధాకృష్ణ, రహీం,రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి మేలుకొలుపు ఉత్సవంలో కార్పొరేటర్ దంపతులు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 10 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ మహాదేవపురం రావి నారాయణరెడ్డి నగర్ సరిహద్దులో వెలసిన మాత యోగ అన్నపూర్ణేశ్వరి దేవి దేవాలయంలో నిర్వహించిన అమ్మవారి మేలు కొలుపు ఉత్సవంలో బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి దంపతులు పాల్గొన్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతల్ డివిజన్ అధ్య క్షులు పత్తి సతీష్ ఇతర భక్తులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ను నిర్ణీత సమయంలో అందించాలి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 నినాదం న్యూస్**
లక్ష్యాలకు అనుగుణంగా సిఎంఆర్‌ను నిర్ణీత గడువులోగా అందించాలని, 31.10.2024 లోపు డెలివరీ చేయాలని అదనపు జిల్లా కలెక్టర్ లింగ్యా నాయక్ మిల్లర్లకు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని అదనపు జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో సీఎంఆర్ ఖరీఫ్, రబీ 2023-24 డెలివరీల విషయంపై రైస్ మిల్లర్లు, పౌరసరఫరాల డిప్యూటీ తహసిల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లు పట్టిన బియ్యాన్ని (సీఎంఆర్) ఎఫ్.సి.ఐకి, సివిఎస్‌సీకి 31.10.2024 లోపు డెలివరీ చేయవలసిందిగా ఆదేశించారు. అదేవిధంగా ఖరీఫ్ 2024-25 ఖరీఫ్ సీజన్‌కి సంబంధించి మిల్లర్లు అగ్రిమెంట్ చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, జిల్లా మేనేజర్ వి. విజయ లక్మి, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బాలేశ్వర్ గుప్తా, కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, పౌరసరఫరాల డిప్యూటీ తహసిల్దార్లు పాల్గొన్నారు.



## మంత్రి, ఎమ్మెల్యేకు ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు కృతజ్ఞతలు



**ఇల్లందు, అక్టోబర్ 10 (నినాదం న్యూస్):**
ఇచ్చిన మాట ప్రకారం మాణిక్యారం గ్రామానికి చెందిన బానోత్ రాంబాబును ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించినందుకు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ధన్యవాదాలు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మండలంలో మాణిక్యారం గ్రామం నుంచి అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరిన క్రమంలో ప్రస్తుత మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్యలు బానోత్ రాంబాబును ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమిస్తామని మాణిక్యారం టీమ్‌కు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఆ మాట ప్రకారం రాంబాబును ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించడం సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాణిక్యారం టీమ్ సభ్యులు చెన్నూరు కృష్ణ, కిన్నెర నర్సయ్య, పుప్పాల ఉపేందర్, వెంకట కృష్ణ,చెన్నూరు శ్రీనివాస్, మాజీ యంపిటిసి బానోత్ రోజా తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ పిల్లల ఔదార్యం

**- అభినందించిన ఎస్ఐ రాజ్ కుమార్**



**పినపాక (అక్టోబర్ 10) నినాదం న్యూస్**
దొరికిన పర్స్‌ను పోలీస్ స్టేషన్‌లో అందించి ఔదార్యం చాటుకున్నారు. గురువారం నాడు ఆడుకుంటున్న పోలీస్‌ల పిల్లలకు పర్స్ దొరకడంతో వెంటనే ఏడూళ్ళ బయ్యారం ఎస్ఐ రాజ్ కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై రాజకుమార్ పిల్లలను శభాష్ అంటూ మెచ్చుకుని అభినందించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఆళ్లపల్లి అక్టోబర్ 10 నినాదం న్యూస్**
మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీలో 2013-14 10వ తరగతి అభ్యసించిన విద్యార్థులు గురువారం నాడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆప్యాయంగా పలకరించుకున్నారు. జిల్లా పరిషత్ పాఠశాలలో తను చదువుకున్నందుకు ఎంతో ఆనందదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముప్పిడి విజయ్, ముప్పారపు రాము, కాసబోయిన ఉదయ్, ముప్పిడి విజయ్, చామకూరి అరవింద్, కుర్ర శ్రీనాథ్, కీసరి అశోక్, పోతురాజుల సత్యనారాయణ, దొడ్డి సందీప్, కోతి ప్రవళిక,అనిత, కవిత, షేక్ రేష్మ పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అలివేలు పూజలు



**చింతపల్లి, అక్టోబర్ 10 (నినాదం న్యూస్)**
మండలంలోని వింజమూరు గ్రామంలో ఉన్న శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా తన గ్రామంలోని అమ్మవారి ఆలయంలో కుటుంబ సభ్యుల సమేతంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు దొంతం సంజీవరెడ్డి, వసంతరావు, కర్ణాటక శ్రీనివాస్, తదితరు

## నూకల నరేష్ రెడ్డి మరణం తీరని లోటు

**- కిసాన్ పరివార్ సంస్థ సీఈవో డాక్టర్ వివేక్**

**డోర్నకల్ /మరిపెడ అక్టోబర్ 10(నినాదం న్యూస్)**
ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిన నాయకుడు నూకల నరేష్ రెడ్డి మరణం రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు తీరని లోటని కిసాన్ పరివార్ సంస్థ సీఈవో డాక్టర్ వివేక్ అన్నారు. మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని పురుషోత్తమయ గూడెం నూకల నరేష్ రెడ్డి స్వగృహంలో గురువారం ఆయన చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్య సాహసాలను అందజేశారు. ప్రజలను సేవ చేయడంలో తండ్రి బాటలో తనయుడు నడిచే విధంగా ఆ దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఆ కుటుంబానికి ఇవ్వాలని కోరారు.వారి వెంట ఇండిపెండెంట్ జర్నలిస్టు డివైగిరి,రంగన్న గౌడ్,ఏడు మండలాల ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.




# గౌడన్నలకు అండగా ప్రభుత్వం

**కాటమయ్య రక్ష కిట్‌లను పంపిణీ చేసిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని**



**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 (నినాదం న్యూస్)**
కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత అన్ని వర్గాల ప్రజలకు, వృత్తి ఆధారిత కుటుంబాలకు అండగా ఉంటుందని వరంగల్ పశ్చిమ నియోజక వర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హనుమకొండ జిల్లా బిసి సంక్షేమం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గౌడ సోదరులకు కాటమయ్య రక్షా కిట్‌లను పంపిణి చేశారు. పండుగ వేళ గౌడన్నలకు రక్ష కిట్‌లను పంపిణీ చేయడం అదృష్టంగా భావిస్తున్నారు. ప్రభుత్వం తరపున అందిస్తున్న కిట్ వలన ప్రాణాపాయా స్థితుల నుంచి కాపాడటం ఆనందంగా ఉందని అన్నారు. గౌడ కులస్తులకు జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గౌడ సంఘ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి గౌడ్, జిల్లా అధ్యక్షులు శ్రీపతి గోపి, ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ చంద్రశేఖర్, జిల్లా వెనుకబడిన శాఖ అధికారి రామ్ రెడ్డి, గౌడ్ నేతలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక విప్లవకారుడు రతన్ టాటా

**- సామాజిక సేవా కార్యకర్త కోలా రవీందర్ ముదిరాజ్**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 10 (నినాదం న్యూస్)**
పారిశ్రామిక విప్లవకారుడు భారతమాత ముద్దుబిడ్డ మరణించడం భారతదేశానికే కాదు యావత్ ప్రపంచానికి తీరనిలోటని సామాజిక సేవా కార్యకర్త కోలా రవీందర్ ముదిరాజ్ తెలిపారు. గురువారం టాటా రతన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దయామయుడు, దేశభక్తిపరుడు, స్నేహశీలి, కార్మిక బంధు, పారిశ్రామిక విప్లవకారుడు, భారతదేశానికి దిక్సూచి టాటా రతన్ సేవలను కొనియాడారు. గుండు సూది మొదలు గాలి మోటార్ ( విమానం) వరకు తయారు చేసి భారత దేశానికి వన్నె తెచ్చిన మహనీయుడని, టాటా రథం తయారుచేసిన విమానాలను ప్రపంచ దేశాలకు అందించినటు వంటి మహా వ్యక్తి అన్నారు. రతన్ టాటా కరోనా సమయంలో ఏ పారిశ్రామికవేత్త, రాజకీయ నాయకుడు చేయునటువంటి ఆర్థిక సహాయాన్ని దేశానికి అందించిన మహాదాతగా పేర్కొన్నారు. సామాన్యుడు కూడా కారులో తిరుగాలి అనే సంకల్పంతో లక్ష రూపాయ కారు తయారు చేయించి అందించిన మహనీయుడు రతన్ టాటా అన్నారు. అటువంటి మహా వ్యక్తి పేరు పారిశ్రామిక వార్డులకు పెట్టాలని, జీడిమెట్ల పారిశ్రామిక వాడలో, పార్లమెంటులో అతని విగ్రహం ఏర్పాటు చేయాలని, ఏదైనా పారిశ్రామిక వాడకు ఆయన పేరు పెట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోల రవీందర్ ముదిరాజ్ కోరారు. రతన్ టాటా మృతితో అతని పేరు మరిచిపోకుండా శాశ్వత ప్రాతిపదికన టాటా రతన్ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. రతన్ టాటా ఆత్మకు శాంతి చేకూరాల ంటే టాటా తయారు చేసిన ఉత్పత్తులను కొంటామని, వాటిలోనే మేము ప్రమాణం చేస్తామని, విదేశీ వస్తువులు వద్దు, స్వదేశీ వస్తువులు ముద్దు అని మేము టాటా వస్తువులే కొంటామని తీర్మానించారు. ఈ పనుల వల్ల దేశానికి కావాల్సిన సంపద పెరుగుతుందని టాటా రతన్ ఆశయాలను నెరవేరుస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో బట్టణాకర్, నందగోపాల్, చెంది శీను, కృష్ణ, సురేందర్, హరికృష్ణ, పవన్ రెడ్డి, బాబు, వెంకటేష్, అనీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**- ప్రెస్ క్లబ్ యధావిధిగా కొనసాగుతుంది : ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పట్టెం కోటిలింగం**



**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి అక్టోబర్ 10 నినాదం న్యూస్**
జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని రేగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పట్టెం కోటిలింగం అన్నారు. గురువారం రేగొండ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల ప్రజలకు, రాజకీయ నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, రైతులకు రేగొండ ప్రెస్ క్లబ్ తరఫున సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం రోజున కొన్ని అనివార్య కారణాలవల్ల రేగొండ ప్రెస్ క్లబ్ నుండి కొందరు వారి పదవుల నుండి తప్పుకున్నారని, తిరిగి వారి స్థానంలో కొత్తవారిని తీసుకోవడం జరిగింద న్నారు. గౌరవ అధ్యక్షులుగా అంబాల రవీందర్, సహాయ కార్యదర్శిగా బొయిని రాజు, సంయుక్త కార్యదర్శిగా మంతెన మధు, కార్య వర్గ సభ్యులుగా బోట్ల ప్రవీణ్, మర్త రాజును నియమించడం జరిగిందని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పట్టేం కోటి లింగం తెలిపారు. ఆరు నెలల క్రితం జరిగిన ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో పోటీ చేసి ఒక్క ఓటు వచ్చి ఓడిపోయిన వారు వారి స్వలాభం కోసం ప్రెస్ క్లబ్ రద్దు అయిందని చెప్పడం హాస్యాస్పదం అన్నారు. రేగొండ ప్రెస్ క్లబ్ యధా విధిగా కొనసాగుతుందని అన్నారు. ఏదైనా సంఘం ఏర్పాటు చేసుకున్నామంటే రెండు సంవత్సరాలు కొనసాగుతుందని అన్నారు.

సంఘంలో నియమ నిబంధనలు తెలియకుండా అవగాహన రాహిత్య ంతో కొంతమంది జర్నలిస్టు మిత్రులను పక్కదోవ పట్టించడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. త్వరలోనే రేగొండలో ప్రెస్‌క్లబ్ భవనం నిర్మించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకటేష్, ఉపాధ్యక్షులు బండి కమలాకర్, కోశాధికారి మహమ్మద్ రహీం పాషా, మంతెన సురేష్, గన్ రెడ్డి కర్ణాకర్, పడకంటి ప్రకాష్, పకిడే నవీన్, అక్కల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులోనూ ఆర్థికసాయం కొనసాగింపు

**- కిసాన్ పరివార్ సంస్థ సీఈఓ డాక్టర్ వివేక్**
**- ఘన స్వాగతం పలికిన చిలకొయ్యలపాడు గ్రామ ప్రజలు**
**- సద్దుల బతుకమ్మ పండుగకు ముఖ్య అతిథిగా హాజరు**



**డోర్నకల్ /మరిపెడ అక్టోబర్ 10(నినాదం న్యూస్ )**
ప్రతి ఏటా దేవి నవరాత్రుల ఉత్సవాలకు,క్రీడలకు కిసాన్ పరివార్ సంస్థ ఆర్థిక సహాయ సహకారాలు ఇలాగే కొనసాగుతుందని కిసాన్ పరివార్ సంస్థ సీఈఓ డాక్టర్ వివేక్ అన్నారు. మహబూబాద్ జిల్లా కురవి మండలంలోని ఓ ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన దేవి నవరాత్రుల కిసాన్ పరివార్ సంస్థ సీఈఓ డాక్టర్ వివేక్ ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని కిషన్ పరివార్ సంస్థ సీఈవో డాక్టర్ వివేక్ ప్రత్యేక పూజలు నిర్వహించి క్రీడా పోటీల నిర్వహణ బహుమతుల అందజేతకు ఒక లక్ష వెయ్యి నూట పదహారు రూపాయల చెక్కును కమిటీ సభ్యులకు అందజేశారు. సరదాగా కాసేపు క్రికెట్ బ్యాట్‌తో మైదానంలో సందడి చేశారు. అనంతరం వారు మాట్లాడారు. కురవి మండలం అభివృద్ధిలో వెనుకబడి ఉంది కావున సంస్థ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామన్నారు.

**ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు**

సద్దుల బతుకమ్మ పండుగ నాడు మహబూబాద్ జిల్లా సీరోలు మండల కేంద్రంలోని చిలకొయ్యల పాడు గ్రామ ప్రజలు,ఆడపడుచులు డీజే చప్పులు మహిళల కోలాటంతో దారి పొడవునా పూల వర్షం కురిపిస్తూ సీరోలు మండల ఇంచార్జ్ విష్ణు నాయక్ ఆధ్వర్యంలో కిసాన్ పరివార్ సంస్థ సీఈఓ డాక్టర్ వివేక్‌కు కానీ విని ఎరుగని రీతిలో ఘన స్వాగతం పలికారు. మహిళ ఆడపడుచులతోపాటు బతుకమ్మను ఎత్తుకొని మహిళలతో కోలాటం ఆడి పాడారు. వివిధ రకాల పూలతో బతుకమ్మను అందంగా పేర్చిన ఆడపడుచులకు చీరలను అందజేసి వచ్చే సంవత్సరం బతకమ్మ వరకు ఎకరం స్థలం కొనుగోలు చేసి బతుకమ్మ ఆడుకోవడానికి విశాలమైన స్థలాన్ని అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇండిపెండెంట్ జర్నలిస్టు డివైగిరి,రంగన్న గౌడ్,సీరోలు మండల నాయకులు నాగటి ఉప్పలయ్య,భద్రయ్య,మేకల వెంకటేష్,రాము,ప్రభాకర్,లింగరాజు, ఏడు మండలాల ఇన్చార్జులు,గ్రామ మహిళా ఆడపడుచులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా సద్దుల బతుకమ్మ





**కోదాడ ,అక్టోబర్ 10 (నినాదం న్యూస్)**
అనంతగిరి మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు . రంగురంగుల పూలతో మహిళలు అందంగా పేర్చిన బతుకమ్మలను ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేసి ఆటపాటలతో అమ్మవారిని ఘనంగా పూజించారు. అనంతగిరి మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కనక దుర్గమ్మ చిరన్నవరాత్రుల ఆలయ ప్రాంగణంలో మహిళలు చిన్నారులు మళ్ళీ రా బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మను గంగమ్మ తల్లి ఒడిలోకి చేర్చారు.



**ఆళ్లపల్లి అక్టోబర్ 2 నినాదం న్యూస్**
ఆళ్లపల్లి మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో తెలంగాణ సాంప్రదాయం ప్రకారం అతి పెద్ద పండుగ దసరా పండుగను పురస్కరించుకొని ఎంగిలిపూల బతుకమ్మ మొదలుకొని తొమ్మిది రోజులు బతుకమ్మ ఆడపడుచులు ఆడిపాడి గురువారం సద్దుల బతుకమ్మ సంబురాలను అంబరాన్నంటిగా నిర్వహించారు. తొలుత చిన్నారులు, తిరొక్క పూలను సేకరించి బతుకమ్మలను ఆడపడుచులు అందంగా పేర్చి ఒకేసి, పువ్వేసి చందమామ అంటూ ఆటపాటలతో డిజె సౌండ్ సిస్టంతో నృత్యాలు వేస్తూ ఘనంగా వేడుకలు నిర్వహించి తెల్లవారుజామున గంగమ్మ నదిలో నిమజ్జనం చేశారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ శంకుస్థాపన పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ



**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి అక్టోబర్ 10 నినాదం న్యూస్**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం మైలారం వద్ద శుక్రవారం జరుగనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ శంకుస్థాపన పనులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో అత్యంత ప్రామాణికమైన విద్యను అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం గణపురం మండలం, మైలారంలో ప్రతిపాదించిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. గురువారం సాయంత్రం మైలారం వద్ద ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శుక్రవారం ఉదయం10 గంటలకు మొదటి దశలో చేపట్టనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని కొందుర్గ్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఇట్టి శంకుస్థాపన కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో, ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు.

## గొర్లవీడులో ఒకేసారి ఎనిమిది మందికి ఉద్యోగాలు




**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి అక్టోబర్ 10 నినాదం న్యూస్**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గొర్లవీడు గ్రామం డీఎస్సీలో ఎనిమిది మందికి ఉద్యోగాలు వచ్చాయి. గొర్లవీడు గ్రామానికి చెందిన దొడ్ల అరుణ జంపెల్లి శ్రీనివాస్ కొప్పుల మౌనిక నీలిగొండ అశ్విని కోలరాజు వర్మని వేణు కేతిరి పరమేష్ నూనెటి కవితలకు డీఎస్సీలో ఉద్యోగాలు లభించాయి. గ్రామానికి చెందిన ఎనిమిది మందికి ఉద్యోగాలు రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గొర్లవీడు హైస్కూల్లో నూతనంగా ఉద్యోగాలు సాధించిన ఎనిమిది మందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మందల లావణ్య సాగర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తాటికంటి శంకర్, ఉపాధ్యాయులు మందల రవీందర్ రెడ్డి, బిల్లా రఘునాథరెడ్డి, నంగావత్ బిక్షపతి తిరుపతిరెడ్డి, గోపు సునీల్, గ్రామస్తులు దుబాసి రమేష్, తిప్పని రమేష్, మందల రాజిరెడ్డి, బండి శ్రీనివాస్, గాజుల రవీందర్, ఆడెపు రవి రాజగోపాల్ రెడ్డి, చిత్రాల రవితేజ నూకల కుమారి తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో నేడు మూలమంత్ర చండీ హావనం

**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి అక్టోబర్ 10 నినాదం న్యూస్**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వర క్షేత్రంలో నేడు 12:30 గంటలకు మూల మంత్ర చండీ హవనం జరుపనున్నట్లు కాళేశ్వర-ముక్తీశ్వరా దేవస్థానం ఈఓ మారుతి గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిధంగా 1:00 గంటలకు బలిహరణం, పూర్ణాహుతి, మహాదాశీర్వచనం, తీర్థ ప్రసాదాల వితరణ, అన్నదాన కార్యక్రమం జరుపనున్నట్లు తెలిపారు. భక్తులు, ప్రజలు కార్యక్రమములో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి, అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నట్లు ప్రకటించారు.

## చింతపల్లిలో బతుకమ్మ వేడుకలు

**చింతపల్లి ,అక్టోబర్ 10 (నినాదం న్యూస్)**
మండలంలోని వివిధ గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో లభించిన వివిధ రకాల పూలు, తంగేడు, జిల్లేడు, సీత జడ పువ్వు, గడ్డిపువ్వు, బంతి ,చామంతి, గన్నేరు, గులాబీ, మందారం తదితర వివిధ రకాల పూలను వినియోగించి బతుకమ్మలను ఎంతో అందంగా పేర్చారు. కొందరు మహిళలు బతుకమ్మలలో అమ్మవారి రూపాన్ని ఏర్పాటు చేసి, దివ్వెలను వెలిగించారు. మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం, మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న ఆయా ఆలయాల ప్రాంగణాలలో మహిళలు నూతన పట్టు వస్త్రాలను, బంగారు ఆభరణాలను ధరించి, బతుకమ్మలను తలపై పెట్టుకుని ఆలయ ప్రాంతాన్ని చేరుకున్నారు. ఆలయ ప్రాంగణాలలో బతుకమ్మలను ఉంచి బతుకమ్మ పాటలను పాడుతూ ఎంతో ఆనందంగా బతుకమ్మ ఆటలు ఆడుతూ బతుకమ్మ పండుగను ఆస్వాదించారు.బతుకమ్మల నిమజ్జనం కోసం చెరువులు, కుంటల వద్ద గ్రామ కార్యదర్శులు, ఆలయాల కమిటీ చైర్మన్ల ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు.బతుకమ్మ పండుగ సందర్భంగా స్థానిక ఎస్సై భీమనమోని యాదయ్య పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.ఈ వేడుకల్లో ఆయా ఆలయాల కమిటీ చైర్మన్ లు కొమిరిశెట్టి వెంకటయ్య, మంచి కంటి ధనంజయ, ఊరే లక్ష్మణ్, అంగిరేకుల గోపాల్ తదితరులతో పాటు వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రముఖులు, యువతీ యువకులు పాల్గొన్నారు.



# స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి

## -ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల టౌన్ అక్టోబర్ 10 నినాదం న్యూస్ :** జిల్లాలో ఎలాంటి అవకతవకలు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించే దిశగా అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్ లో అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా రూపకల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఓటరు జాబితాను ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా తయారు చేయాలని, ప్రీ-రివిజన్, రివిజన్ యాక్టివిటీస్ ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రీ-రివిజన్ యాక్టివిటీస్లో భాగంగా ఆగస్టు 20వ తేదీ నుండి ఈ నెల 18వ తేదీ వరకు ఇంటింటి సర్వే, పోలింగ్ కేంద్రాల హేతుబద్దీకరణ, జాబితాలో తేడాలు ఉన్న వివరాలు నిబంధనల మేరకు తొలగింపు, జాబితాలో సెక్షన్లు, పార్టు, పోలింగ్ కేంద్రాల హద్దులు ఏర్పాటు చేసి అనుమతి కొరకు సమర్పించడం, సమస్యలను గుర్తించి పరిష్కారం కొరకు చర్యలు, కంట్రోల్ టేబుల్ అపడేషన్ ప్రక్రియ కొనసాగుతుందని, ఈ నెల 19 నుండి 28వ తేదీ వరకు 1 నుండి 8 వరకు దరఖాస్తు ఫారాలను పరిశీలించి ముసాయిదా జాబితా రూపొందించాలని తెలిపారు. రివిజన్ యాక్టివిటీస్లో భాగంగా ఈ నెల 29న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించాలని, 29 నుండి నవంబర్ 28వ తేదీ వరకు ముసాయిదా జాబితాపై ఫిర్యాదులు, అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని, నవంబర్ 9, 10 తేదీలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, డిసెంబర్ 24న ఫిర్యాదులు, అభ్యంతరాలను పరిష్కరించడం జరుగుతుందని, జనవరి 1, 2025న తుది జాబితా ప్రచురించడం కొరకు ఎన్నికల సంఘం అనుమతి పొందిన అనంతరం 6వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 002-చెన్నూర్ (ఎస్.సి.), 003-బెల్లంపల్లి (ఎస్.సి.), 004-మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గాలలో 741 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 1 పోలింగ్ కేంద్రం మార్పు కొరకు, చెన్నూర్, మంచిర్యాల నియోజకవర్గాలలో 3 చొప్పున నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదించడం జరిగిందని, నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు అనంతరం మొత్తం 747 పోలింగ్ కేంద్రాలు ఉంటాయని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎం.ఎల్.సి. ఎన్నికలకు సంబంధించి కార్యచరణలో భాగంగా నవంబర్ 6వ తేదీన నమోదు చేసుకునేందుకు ఆఖరి తేదీగా నిర్ణయించడం జరిగిందని, నవంబర్ 20వ తేదీన నమోదు అయిన దరఖాస్తులను పరిశీలించి ముసాయిదా జాబితా సిద్ధం చేసి 23న ప్రచురించడం జరుగుతుందని, 23 నుండి డిసెంబర్ 9వ తేదీ వరకు ముసాయిదా జాబితాపై ఫిర్యాదులు, అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని, డిసెంబర్ 25వ తేదీన ఫిర్యాదులు, అభ్యంతరాలను పరిష్కరించి సంబంధిత పత్రాలను పరిశీలించి 30వ తేదీన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. మెదక్-నిజామాబాద్ - ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గాలకు జరుగనున్న పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎం.ఎల్.సి. ఎన్నికలలో అర్హత గల ప్రతి ఒక్కరు తమ వివరాలు నమోదు చేసుకొని ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. అర్హత గల వారు పట్టభద్రుల ఎం.ఎల్.సి. కొరకు ఫారం-18, ఉపాధ్యాయుల ఎం.ఎల్.సి. కొరకు ఫారం-19 ద్వారా వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. అర్హత గల వారందరు ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల అధికారులకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు వి. రాములు, హరికృష్ణ, భూ సేకరణ ప్రత్యేక అధికారి చంద్రకళ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధికోసం మంత్రులను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**ఆసిఫాబాద్ అక్టోబర్ 10(నినాదం న్యూస్):**
ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గాధవేని మల్లేష్ గురువారం రోజున హైదరాబాదులోని ప్రజా భవన్ లో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా లోని సమస్యలను, అభివృద్ధి పనులను వివరించారు. జిల్లా అభివృద్ధి చెందాలంటే ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

## అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**బెల్లంపల్లి అక్టోబర్ 10 (నినాదం న్యూస్) :**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో గురువారం అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు అత్యంత ప్రీతిపాత్రమైన బతుకమ్మ పండుగ పురస్క రించుకొని ప్రకృతిలో లభించే ప్రతి పుష్పాన్ని బతుకమ్మలు అలంకరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. అంతేకాకుండా ప్ర తి ఇంట్లో పేర్చిన బతుకమ్మలతో సమీపంలోని బతుకమ్మ ఆడే సెంటర్ల వద్దకు చేరుకొని అలసిపోయే వరకు బతుకమ్మ ఆడి అనంతరం సమీపంలోని చెరువులు,కుంటలు,నదులలో బతుకమ్మలను పోయిరావమ్మా అంటు జారవిడుస్తుంటారు. చివరి రోజు ఆడే సద్దుల బతుకమ్మకు పెద్ద ఎత్తున మహిళలు రకరకాల బతుకమ్మలతో చేరుకొని ఆడుతు ఆనంద పరవశంలో తెలియాడుతుంటారు.

## లైన్స్ క్లబ్ బొమ్మకల్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ



**కరీంనగర్, అక్టోబర్ 10(నినాదం న్యూస్ ):**
లైన్స్ క్లబ్ బొమ్మకల్ ఆధ్వర్యంలో లయన్ పురుముల్ల లలిత - శ్రీనివాస్ కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ పుట్టినరోజు సందర్భంగా మాత శిశు ప్రభుత్వ ఆసుపత్రి నందు 200 మంది పైగా అవసరార్ధులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పురమళ్ళ శ్రీనివాస్ ను పలువురు అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో లయన్ కాంరెడ్డి నరసింహారెడ్డి, అధ్యక్షులు లయన్ చింతల కిషన్ పటేల్, జోన్ చైర్ పర్సన్ లయన్ కాంరెడ్డి రాంరెడ్డి,ఉపాధ్యక్షులు లయన్ కపిల్, మాధవ లయన్, జంగం తిరుపతి లయన్, రవికంటి కృష్ణ కిషోర్ లయన్, అరికొంతం రవీందర్ రెడ్డి లయన్, రంగురాజు లయన్, లంబు రాజిరెడ్డి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోయి రావమ్మా... మళ్లీ రావమ్మా

- తెలంగాణ సాంస్కృతిక వారసత్వ వైభవం బతుకమ్మ పండుగ
- ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



**పెద్దపల్లి, అక్టోబర్ 10(నినాదం న్యూస్):**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మహిళలు సద్దుల బతుకమ్మ సంబరాలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. పోయి రావమ్మా మళ్లీ రావమ్మా అంటూ బతుకమ్మను సాగనంపారు. తీరొక్క పూలతో అలంకరించి ఆటపాటలు, కొలాటాలు, అవదుల్లేని ఆడపడుచుల ఆనందాలతో బతుకమ్మ సంబరాలు అంబరాన్నం టాయి. బతుకమ్మా నిమజ్జనానికి అధికారులు మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చేశా రు. ప్రధాన కూడళ్లలో బతుకమ్మ వేడుకలకు అందంగా ముస్తాబు చేశారు. పట్టణంలో మహిళలు కుటుంబ సభ్యులతో కలిసి పాటలు పడారు. పట్టణంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

## ఒప్పంద సేవల పద్ధతిన పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

### -డా. కోటేశ్వర్

**మంచిర్యాల టౌన్ అక్టోబర్ 10 నినాదం న్యూస్ :**
తెలంగాణ వైద్య విధాన పరిషత్, జిల్లా ఆసుపత్రుల ప్రధాన అధికారి కార్యాలయం పరిధిలో ఆసుపత్రుల నందు ఒప్పంద సేవల పద్ధతిన పోస్టులు భర్తీ చేయడం జరుగుతుందని జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయం పర్యవేక్షకులు డా.కోటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్-9, సివిల్ అసిస్టెంట్ సర్జన్-1 పోస్టులను ఒప్పంద సేవల పద్ధతిన మార్చి 31వ తేదీ వరకు / అవసరం మేరకు నియమించడం జరుగుతుందని, వివరాలకు ఆన్లైన్లో www.mancherial.telangana.gov.in వెబ్సైట్లో సంప్రదించాలని తెలిపారు.

## కాగజ్ నగర్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**కాగజ్ నగర్ అక్టోబర్ 10 (నినాదం న్యూస్ ):**



కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో గురువారం సాయంత్రం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి .పట్టణంలోని ఎస్.పి.ఎం క్రీడా మైదానంలో ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు దంపతులు ,సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, ఎమ్మార్వో కిరణ్ కుమార్ ,టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తదితరులు బతుకమ్మలకు పూజలు నిర్వహించారు .అనంతరం బతకమ్మ ఆటపాటలతో మహిళలు జరుపుకున్నారు అనంతరం బతుకమ్మలను చింతగుడాలోని వాగులో నిమర్జనం చేశారు .

## నూతన ఉపాధ్యాయులు అంకితభావంతో నాణ్యమైన విద్యను అందించాలి



ఆసిఫాబాద్ అక్టబర్ 10(నినాదం న్యూస్ )
డీస్సి 2024 ద్వారా ఆసిఫాబాద్ జిల్లా నుండి ఉపాధ్యాయులుగా నియామకంపొంది బుధవారం రోజున ఎల్ బి స్టేడియంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్న ఉపాధ్యాయులు ఈరోజు పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతీ సత్యనారాయణ ఆధ్వర్యంలో గౌరవ జిల్లా పాలనాధికారి శ్రీ వెంకటేష్ దోత్రే మర్యాదపూర్వకంగా కలసీ నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన చేస్తూ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేలా అంకిత భావంతో పనిచేస్తూ తమ ఉపాధ్యాయులుగా నిలవాలని సూచిస్తూ, పూజనీయమైన ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించినందుకు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు . నూతనంగా ఉపాధ్యాయ వృత్తి లోనికి ప్రవేశించిన ఉపాధ్యాయులను గౌరవ అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీ దీపక్ తివారి అభినందించారుఅదేవిధంగా గౌరవ పాలనాధికారి గారిని పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతీ సత్యనారాయణ గారు సన్మానించారుఈ కార్యక్రమంలో వీరితో పాటుగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కటకం మధుకర్ , ఆసిఫాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ముడిమడుగుల తిరుపతి , ఆసిఫాబాద్ జిల్లా పరీక్షల సహాయ సంచాలకులు,మరియాల ఉదయ్ బాబు , జిల్లా ఆర్థిక మరియు గణాంక అధికారి జాడిదేవాజీ , జిల్లా కార్యదర్శిచిలుకూరి రవీందర్ , కాగజ్నగర్ మండల ప్రధాన కార్యదర్శి బామండ్ల పెల్లి స్వామి నూతనంగా ఉపాధ్యాయ వృత్తి లోనికి ప్రవేశించిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## డీఎస్సీలో ఉద్యోగం పొందిన నేరెళ్ల రజినికి ఘన సన్మానం



**సుల్తానాబాద్, అక్టోబర్ 10 (నినాదం న్యూస్):**
డీఎస్సీలో ఉద్యోగం పొందిన నేరెళ్ల రజిని కి మం డల రజక సంఘం అధ్యక్షుడు నిట్టూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సుల్తానా బాద్ మండలం తొగర్రాయి గ్రామానికి చెందిన నే రెళ్ల రజిని 2024 డీఎస్సీ లో జిల్లాలో 11 ర్యాం కు సాధించింది. రజక కమ్యూనిటీ కి చెందిన ర జిని స్కూల్ అసిస్టెంట్ బయో సైన్స్ ఉద్యోగం సా ధించిన పట్ల మండల రజక సంఘం హర్షం వ్య క్తం చేస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగామండల అధ్యక్షుడు నిట్టూరి శ్రీనివాస్ మా ట్లాడుతూ రజక కమ్యూనిటీ అంటేనే సమాజం లో కొంత హేళన స్వభావం చూపిస్తారని,కానీ అందులో కూడా రజిని లాంటి ఆణిముత్యాలు బయటవస్తున్నారనిఅన్నారు. ప్రతి రజక కమ్యూ నిటీ యువతీ యువకులు చక్కచదివి మంచి పే రు ప్రఖ్యాతి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం పట్టణ అధ్యక్షుడు నిట్టూరి రాజేశం,వైస్ ప్రెసిడెంట్ నిట్టూరి అంజ య్య,తోటపల్లి సంతోష్, ప్రధాన కార్యదర్శులు కొత్తకొండ శ్రీనివాస్,నిట్టూరి దీపక్ గౌరవ అధ్యక్షు లు మైసయ్య,సలహాదారుడు నిట్టూరి కృష్ణ, కో శాధికారి నిట్టూరిఆనంద్,కార్యవర్గ సభ్యులు శా తాల శివ,నిట్టూరిశ్రీనివాస్, బూత్కూరిశంకర్, పె ద్దపల్లి జిల్లా టగ్ ఆఫ్ వార్ సెక్రటరీ ఆలేటి సంప త్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర సినీ పరిశ్రమ వాదులను తెలంగాణ నుంచి పారద్రోలండి!

- తెలంగాణ సినీ పరిశ్రమను నటినటులు, కళాకారులను కాపాడండి.!
- మంత్రి కొండ సురేఖ కు అండగా ఉంటాం..!
- న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏష బోయిన సాంబయ్య యాదవ్



**వరంగల్ అక్టోబర్ 10 నినాదం న్యూస్ :** హన్మకొండ జిల్లా కేంద్రం లో యాదవుల సమావేశం సామాజిక న్యాయ వేదిక గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు జున్ను సదానందం యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు యే శబోయిన సాంబయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రజలు ఎన్నో పోరాటాలు త్యాగాలు ఆత్మబలిదానాలు చేసి తెలంగాణ రాష్ట్రం సాధించుకు న్నారు విభజన సమయం లో ఉద్యోగులను ఆంధ్ర రాష్ట్రానికి పంపి నప్పటికీ ఆంధ్ర సినీ పరిశ్రమ పారిశ్రామి కులు విద్యా సంస్థల వ్యాపారులు కాంట్రాక్టర్లు ఇక్కడే తిష్ట వేసి తెలంగాణ ప్రజల రక్తాన్ని జలగలా దోచుక తింటూ బలపడి ఇప్పుడు తెలంగాణ మంత్రి కొండ సురేఖ పై పరువూ నష్టం అంటూ కోర్టులకు లాగడం తెలంగాణ ప్రజలపై ఆధిపత్యాన్ని చెలాయిస్తూ అవమాన పరుస్తున్నారు. ఇక్కడ తెలంగాణ సినీ పరిశ్రమ వాదులకు ఉపాధి అవకాశాలు లేకుండా పోయింది. మన రాష్ట్ర సినీ పరిశ్రమను బ్రతికించు కోవాలంటే ఆంధ్ర సినీ పరిశ్రమ వాదులను రాష్ట్రం నుండి పారద్రోలి తెలంగాణ ప్రజలను సినీ పరిశ్రమ ను కళాకారులు కవులు రచయితలు కాపాడుకోవలసిన అవసరం ఉన్నది. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో స్పందించి ఆంధ్ర సినీ పరిశ్రమ వాదులను పారద్రోలి తెలంగాణ వాదులను కాపాడాలని కోరుచు న్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ, వరంగల్ ఉమ్మడి జిల్లాలోని యాదవ ప్రముఖులు దేవన బోయిన కుమార్ యాదవ్, బొల్ల చంద్ర మౌళి యాదవ్, ఎల్బులా కన్నయ్య యాదవ్, కోరే రవి యాదవ్ మారబోయిన, రాములు యాదవ్, బొల్లా మురళి యాదవ్, మాధం సాగర్ యాదవ్ పాల్గొన్నారు.

## మంథనిలో అమ్మవారి ఊరేగింపు



**మంథని అక్టోబర్ 10 నినాదం న్యూస్:** ఆశ్వయుజమాసం శుక్ల పక్షం ప్రతిపాద తేదీ అక్టోబర్ 3వ తేదీ మధ్యాహ్నం 12:19 గంటలకు ప్రారంభమయిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఈనెల 11న ముగియనున్నాయి. కొన్ని పంచాంగం ప్రకారం ఈసారి అష్టమి - నవమి తిథి రెండూ అక్టోబర్ 11 న వస్తున్నందున ఈనెల 12న నవమి తిథి పూజకు అనుకూలమైన సమయం గా నిర్ధారించారు. దసరా పండగ ఉదయం తిథిలో జరుపుకుంటారు కనుక 2024 శరన్నవరాత్రి ఉత్సవాలు 9 రోజులు కాదు మొత్తం10 రోజులు జరుపుకోనున్నారు. అమ్మలగన్నయమ్మ, ముగురమ్మల మూలపుటమ్మ, చాల బె ద్దమ్మ, సురారులమ్మ, కడుపారడి బుచ్చినయమ్మ, దన్నులోనమ్మిన వేల్పుటమ్మల మనమ్ముల నుండెడి యమ్మ దుర్గ, మాయమ్మ, కృపాబ్ధి ఇచ్చుట మహత్వ కవిత్వ పటుత్వ సంపదల్ అంటూ భక్తులు పూజించనున్నారు. పితృపక్షాలు ముగిసిన వెంటనే శరన్నవరాత్రులు మొదలు శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభ మయ్యాయి. ఈ నవరాత్రుల్లో 9 రోజుల పాటు దుర్గాదేవి అవతారాలైన తొమ్మిది మంది దేవతలను పూజిస్తారు. అమ్మవారి పేరుతో ఉపవాసం ఉంటారు. హిందూ మతంలో ఈ పండుగకు చాలా ప్రాముఖ్యత ఉంది. ఈసారి నవరాత్రులు 03 అక్టోబర్ 2024 నుంచి ప్రారంభంకానున్నాయి. నవరాత్రి ఉత్సవాలు 9 రోజుల పాటు జరుపుకోవడం సాంప్రదాయం. అయితే ఈసారి మాత్రం నవరాత్రి ఉత్సవాలను 10 రోజుల పాటు జరుపుకోనున్నారు. ఈ నేపధ్యంలో ఈ ఏడాది నవరాత్రులు 9 కాదు 10 రోజులు ఎందుకు జరుపుకుంటారో తెలుసుకుందాం.

**నవరాత్రులు ఎప్పుడు ప్రారంభమవుతాయంటే?**
నవరాత్రులు ఆశ్వయుజమాసంలోని శుక్ల పక్షం ప్రతిపాద తేదీ నుండి ప్రారంభ మవుతాయి. నవరాత్రులు 11 అక్టోబర్ 2024 వరకు కొనసాగనున్నాయి. విజయదశమి పండుగ అక్టోబర్ 12 న జరుపుకుంటారు. ఈ తొమ్మిది రోజులు దుర్గాదేవిని శైలపుత్రి, బ్రహ్మచారిణి, చంద్రఘంట, కూష్మాండ, స్కందమాత, కాత్యాయనీ, కాళరాత్రి, మహాగౌరి, సిద్ధిదాత్రిగా తొమ్మిది రూపాలను పూజిస్తారు. వారి పేర్లతో ఉపవాసం ఉంటారు. దీని తరువాత పదవ రోజున చెడుపై మంచి విజయం సాధించిన గుర్తుగా దసరా వేడుకను జరుపుకుంటారు.

**మంథని పురవీరుల గుండా అమ్మవారి ఉత్సవ విగ్రహం ఊరేగింపు :**
శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని గురువారం పట్టణ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. పురవాసులు అమ్మవారికి మంగళ హారతులు సమర్పించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి వీధిలోను ఉట్టిని కొట్టి అమ్మవారి ఘనంగా స్వాగతం పలికారు. పాత పాటలు నృత్యాలతో, కోలాటాలతో భక్తులు హోరెత్తించారు. అనంతరం మామ వారి ఉత్సవ విగ్రహానికి రావులచెరువులో స్నానం చేయించడం భక్తుల దర్శనార్థం ఆలయంలో ఉంచడం జరిగింది.

## నిబంధనలు పాటించని షాపింగ్ మాల్స్ పై చర్యలు తీసుకోవాలి

**కరీంనగర్, అక్టోబర్ 10(నినాదం న్యూస్ ):**



నగరంలో పుట్టగొడుగుల్ల పుట్టుకొస్తున్న షాపింగ్ మాల్ నిబంధనలను తుంగలో తొక్కి ప్రజల అసౌకర్యానికి గురి చేస్తున్నాయి. సెట్ బ్యాక్ తీసుకోకపోవడం సరైన పార్కింగ్ లేకపోవడం, ఫుట్ పాత్ లను ఆక్రమించి సీఎంఆర్, చెన్నై షాపింగ్ మాల్, కమల్, మాంగల్య, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ఇలా అనేక షాపులు నిబంధనను పాటించకుండా ట్రాఫిక్ పోలీసులకు మునిసిపల్ అధికారులకు ముడుపులు చెల్లించి ట్రాఫిక్ జామ్ చేస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని దీనిపైన మునిసిపల్ నగర కమిషనర్, పోలీస్ కమిషనర్ దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. పండుగ సీజన్ వచ్చిందంటే పది రోజులు ముందు నుండి సందడి మొదలై మార్కెట్లోకి వెళ్లలేని పరిస్థితి ఉందని, ద్విచక్ర వాహనాలు కాలినడకన వెళ్లేవారికి సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రోడ్డు పక్కన వెహికల్ నిలిపితే ఫోటోలు కొట్టి ఫైన్లు వేసే ట్రాఫిక్ పోలీసులకు ఫుట్ పాత్ లను ఆక్రమించిన విషయం తెలియడం లేదా అని ప్రశ్నించారు. ప్రతి పండుగ సమయంలో ఇదే తంతు కొనసాగుతుందని ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు.

## బతుకమ్మపై సీఎం ముఖచిత్రం వేసి అభిమానం చాటుకున్న దంపతులు



**సిరిసిల్ల, అక్టోబర్ 10 నినాదం న్యూస్:**
ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి ఓ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గోగూరి శ్రీ నివాస్ రెడ్డి అంజలి దంపతులు తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖచిత్రాన్ని బతుకమ్మ మీద రంగులతో అద్ది అభిమానాన్ని చాటుకున్నాడు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన గోగూరి శ్రీనివాస్ రెడ్డి అంజలి దంపతులు గత సంవత్సరం కూడా బతుకమ్మను పేర్చి చేతి గుర్తును వచ్చేలా తీర్చిదిద్ది పలువురిని అబ్బురపరిచారు. అదేవిధంగా గురువారం సద్దుల బతుకమ్మ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ముఖచిత్రాన్ని బతుకమ్మపై వచ్చేలా రంగులు అద్దించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. బతుకమ్మపై సీఎం ముఖచిత్రం వేసి చూడముచ్చటగా తీర్చిదిద్దడంతో గ్రామస్తులు వచ్చి బతుకమ్మను చూసివేళుతున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోగూరి శ్రీనివాస్ రెడ్డి అంజలి దంపతులను ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ఎల్లారెడ్డిపేట మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాహెబ్ , గిరిధర్ రెడ్డి, బండారి బాల్ రెడ్డి , ఓగ్గు బాలరాజు యాదవ్ లు అభినందించారు,

## సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి, అక్టోబర్ 10(నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్రంలో పూలను పూజించే గొప్ప సంస్కృతి సాంప్రదాయల పండుగని ఎంఎల్ఏ విజయ రమణారావు కొనియాడారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూఎల్లలు దాటుతూ దేశ విదేశాల్లో కూడా పండగను జరుపుకునే సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని ఎల్లమ్మ గుండమ్మ చెరువు వద్ద స్థానిక మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు మరియు స్థానిక నాయకులతో కలిసి సద్దుల బతుకమ్మ సంబరాల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్,ఎ.ఈ,పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# మానకొండూర్‌కు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మంజూరు



- పట్టుబట్టి సాధించిన ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ
- నేడు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి తో శంకుస్థాపన

**కరీంనగర్, అక్టోబర్ 10(నినాదం న్యూస్ ) :** తెలంగాణలో రాష్ట్రంలో ఐదు వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ప్రజా ప్రభుత్వం మొదటి విడుతగా 28 నియోజకవర్గాలకు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మానకొండూర్, హుస్నాబాద్,మంథని నియోజకవర్గాలకు మంజూరుమానకొండూర్ నియోజకవర్గానికి పట్టుబట్టి సాధించిన ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ రాష్ట్ర వ్యాప్తంగా మంజూరు అయిన ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి భూమిపూజ,మానకొండూర్ నియోజకవర్గం తిమ్మాపూర్ మండలం యాదవులపల్లి శివారులోని 20 ఎకరాల ఎస్సారెస్పీ భూమినీ అందించిన ప్రభుత్వం.శుక్రవారం రోజున పండుగా వాతావరణంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా శంకుస్థాపన స్కూల్ కి కేటాయించిన భూమినీ సందర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ , జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి , అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మికిరణ్, ఆర్డీవో మహేశ్వర్, ఎమ్మార్వో తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సహకరించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన ఎంఎల్ఏ సత్యనారాయణ

## శరన్నవరాత్రి ఉత్సవాల్లో దుర్గాదేవికి కన్య పూజ



**జమ్మికుంట, అక్టోబర్ 10( నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని గణేష్ నగర్ లోని 24 వ వార్డు నందు రాజేష్ ఠాకూర్, రాకేష్ ఠాగూర్ ఆధ్వర్యంలో కన్య పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అమ్మవారు ఎనిమిదవ రోజు దుర్గాదేవిగా భక్తులకు దర్శనం ఇస్తారని దుర్గామాత అని తలవగానే మన మదిలో త్రిశూలధారియై దర్శనం ఇస్తారని అన్నారు.. దుర్గాష్టమి నాడు 6 నుండి 12 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు పూజ చేసి, తాంబూలాలు, కాను కలు ఇస్తామని దీన్ని కన్యా పూజ వ పిలుస్తారని అన్నారు.. బాలికల్లో దుర్గాదేవి కొలువై ఉంటుందని నమ్ముతారు. అందుకే తొమ్మిది మంది బాలికలను ఇంటికి పిలిచి వారిని పూజించి ఆశీర్వాదం తీసుకున్నమని దీనితో దుర్గాదేవి ఆశీస్సులు పొందినట్లు అని తెలిపారు..పూజ చేసిన తర్వాత ఖీర్ సమర్పించి దక్షిణ తాంబూలం అందించినట్లు తెలిపారు...అనంతరం బొమ్మలకొలువు పేరంటం తో పాటు మహిళలు బతుకమ్మ పాటలతో కోలాట దండియా ఆటపాటలు కొనసాగించ మని అన్నారు... ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి రాజేష్ ఠాకూర్, జమ్మికుంట పట్టణ కార్యదర్శి రాకేష్ ఠాగూర్, కుటుంబ సభ్యులు బంధువులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## గోశాలలో జన్మదిన వేడుకలు

- నలుగురికి ఆదర్శంగా నిలిచిన దంపతులు



**జమ్మికుంట, అక్టోబర్ 10 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణానికి చెందిన రేషన్ డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు సుభద్ర దంపతులు గురువారం గోశాలలో పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. గర్రెపల్లి సుభద్ర జన్మదినం సందర్భంగా పట్టణంలో గల గోశాలలో సుభద్ర జన్మదిన వేడుకలు జరుపుకొని గోవులకు మిఠాయిలు తినిపించారు. వెంకటేశ్వర్లు అతని కుటుంబ సభ్యులు అందరూ కలిసి అమ్మకు ప్రతిరూపమైన గోవుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని వారు తెలిపారు. అభం శుభం తెలియ ని స్వచ్ఛమైన మనసు గల ఆవుల మధ్య వాటి ఆశీర్వాదంతో జన్మదినాన్ని జరుపుకోవాలని మా అదృష్టంగా భావిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గో సంరక్ష సభ్యులు ముత్యాల ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులు డీఈవో కార్యాలయంలో రిపోర్ట్ చేయాలి

**జగిత్యాల, అక్టోబర్10 (నినాదం న్యూస్) :** ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 2024 డీఎస్సి ద్వారా ఎంపికై హైదరాబాద్ లో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఉద్యోగ ఉత్తర్వులు పొందిన అన్ని క్యాటగిరీలకు చెందిన అభ్యర్థులందరు ఈ నెల 11న తప్పనిసరిగా తమ తమ ఉత్తర్వులతో జిల్లా విద్యాధికారి కార్యాలయంలో ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 గంటల లోపు రిపోర్ట్ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో సూచించారు.

## రతన్ టాటా మృతితో ఆణిముత్యాన్ని కోల్పోయాం

- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



**కరీంనగర్, అక్టోబర్ 10(నినాదం న్యూస్) :** పారిశ్రామిక దిగ్గజం, పద్మవిభూషణ్ రతన్ టాటా మరణం దేశానికి తీరని లోటని,ఆయన మృతితో భారత సమాజం ఒక ఆణిముత్యాన్ని కోల్పోయిందని మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. నీతి, నిజాయితీకి రతన్ మారుపేరు అని, విలువలకు కట్టుబడి వ్యాపారం చేస్తూ పారిశ్రామిక అభివృద్ధికి ఎంతగానో తోడ్పడ్డారని ఎమ్మెల్యే కొనియాడారు. ఒక మనిషిలో బోలెడు మంచి లక్షణాలు కలిగి ఉండడం అరుదైన విషయమని, రతన్ టాటాకే ఇది సాధ్యపడిందని, రతన్ టాటా లో అరుదైన అసాధారణ వ్యక్తిత్వానికి, నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనమని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. రతన్ టాటా తాత్వికత, దార్శనికత మనకు ఆదర్శమని పేర్కొంటూ ఆయన మృతి పట్ల డాక్టర్ కవ్వంపల్లి సంతాపం ప్రకటించారు.

## ఒకే ఒక్కడు.. నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు

- ప్రభుత్వ విద్యాసంస్థలలోనే విద్యాభ్యాసం చేసిన వినయ్
- అభినందనలు తెలిపిన స్థానికులు



**జమ్మికుంట, అక్టోబర్ 10( నినాదం న్యూస్) :** ప్రభుత్వ ఉద్యోగాలకు విపరీతమైన పోటీ ఉన్న ఈ రోజుల్లో ఒక ఉద్యోగం సాధించాలంటే ఎంతో కష్టపడాలి. అలాంటిది.. కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన ఆకునూరి వినయ్ ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా నాలుగు ఉద్యోగాలలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికై ఔరా అనిపిస్తున్నారు..జమ్మికుంట పట్టణానికి చెందిన ఆకునూరి రాజు -స్వరూప దంపతులు మొదటి నుండి రోజువారి కూలీ పనులు చేస్తూ వినయ్ ని ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తూ తాము ఎంత కష్టం పడినా తమ పిల్లలు తమ కష్టం వారికి రాకూడదని చదివించేవారు.. ఆకునూరి వినయ్ కూడా చిన్ననాటి నుండే తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా పాఠశాలలకు సెలవు వచ్చినప్పుడు తనకు చేతనైన పనులు చేస్తూ కుటుంబ పోషణలో పాలుపంచుకునేవాడు..ఆకునూరి వినయ్ మొదటి నుంచి ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే విద్యను అభ్యసించాడు.. ఐదో తరగతి నుండి ఇంటర్ వరకు కరీంనగర్ జిల్లా లోని రుక్మాపూర్ లోని రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యను అభ్యసించాడు.. బీపీఈడి కాకతీయ విశ్వవిద్యాలయంలో పూర్తి చేసి, ఎంపీడీ ఉస్మానియా యూనివర్సిటీలో విద్యాభ్యాసం చేశాడు.. కుస్తీ పోటీలలో కూడా రాష్ట్రస్థాయిలో విజేతగా నిలిచాడు..10నెలల క్రితం జహీరాబాద్ లోని జరసంఘం కేంద్రయ విద్యాలయం లో ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ టీచర్ గా ఉద్యోగం సాధించారు. దీనితో సంతృప్తి చెందని వినయ్ ఏదైనా ప్రభుత్వ ఉద్యోగం మరొకటి సాధించి చరిత్ర సృష్టించాలని పట్టుదలతో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ 2024 ఫలితాలలో పి ఈ టి విభాగంలో రాష్ట్ర మొదటి ర్యాంకును సాధించి యువతకు ఆదర్శంగా నిలిచాడు.. డీఎస్సీ 2024 స్కూల్ అసిస్టెంట్ పిడి ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకు సాధించాడు.. గురుకుల పిఈడి పోస్టులో రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు సాధించి వరుసగా నాలుగు ఉద్యోగాలను సాధించాడు.. దీనితోపాటు జూనియర్ రీసర్చ్ స్కాలర్ గా కూడా ఎంపిక అయ్యాడు.. ఈ సందర్భంగా ఆకునూరి వినయ్ మాట్లాడుతూ పుట్టుకతోనే పేదవాడిగా ఉండడం మన తప్పు కాదని జీవితాంతం పేదవాడిగా ఉండడం మన తప్పని చిన్ననాడు గురువులు చెప్పిన మాటలను దృష్టిలో పెట్టుకొని తన కుటుంబ పోషణ ఇబ్బందికరంగా ఉన్న పరిస్థితుల్లో తను ఎట్టైనా ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించాలని పట్టుదలతో చిన్ననాటి నుండే కష్టపడి చదివి ఈ నాలుగు ఉద్యోగాలను సాధించానని,ఈ ఉద్యోగాలలో స్కూల్ అసిస్టెంట్ పీడీగా ఉద్యోగాన్ని కొనసాగించాలని ఆసక్తి ఉందని తెలిపారు.. తనకు విద్యాబుద్ధులు నేర్పి చిన్ననాటి నుంచి ప్రోత్సహించిన గురువులకు తల్లిదండ్రులకు వెన్నంటి నిలిచిన మిత్రులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు..ఒకే సారి నాలుగు ఉద్యోగాలు సాధించిన ఆకునూరి వినయ్ ని జమ్మికుంట పట్టణ విద్యా అభిమానులు, విద్యావేత్తలు పలువురు అభినందించారు..

# కొలువు కల నెరవేరిన వేళ

- చివరి అవకాశంలో టీచర్ జాబ్
- సంవత్సరాల నిరీక్షణకు తెర
- 22 ఏళ్లకు టీచర్ కొలువు సాధించిన రైతు బిడ్డ
- ముఖ్యమంత్రి సభలో నియామక పత్రం
- దసరా మా జీవితాల్లో వెలుగులు నింపింది
- ఉద్యోగ గ్రహీత రామ్ రెడ్డి



**జమ్మికుంట,అక్టోబర్ 10 ( నినాదం న్యూస్) :** ప్రస్తుత రోజుల్లో గవర్నమెంట్ జాబ్ సాధించడం అనేక మంది కల. ఉన్న కొద్దిపాటి ఉద్యోగాలకు వేలు, లక్షల్లో పోటీ పడుతున్నప్పటికి తాము కలలు కన్న జాబ్ కోసం ఎన్ని కష్టాలు ఎదురైనా తట్టుకుని నిలబడి.. చివరికి ప్రభుత్వ ఉద్యోగం సాధించి చాలామందికి ఆదర్శంగా నిలుస్తున్నారు కొందరు యువత. ఆ కోవకు చెందిన వారే పల్లె రాం రెడ్డి కష్టపడి పోరాడితే సాధించనిది ఏదీ లేదని నిరూపించాడు.. లక్షల మంది పోటీలో ఉన్నా రెడ్డి సామాజిక వర్గానికి చెందినవాడు కావడంతో గత 22 ఏళ్లుగా టీచర్ ఉద్యోగం ఎలాగైనా సాధించాలనే పట్టుదలతో వచ్చిన ప్రతి అవకాశాన్ని వదలకుండా తన కుటుంబ పోషణ ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ప్రిపరేషన్ ఆపలేదు.. పరీక్షలకు హాజరు కావడం నిలిపి వేయలేదు..దీంతో పల్లె రాంరెడ్డి విజయాన్ని ఎవరు ఆపలేదు. అవకాశాన్ని అందిపుచ్చుకుని.. తన తలరాతను మార్చుకున్నాడు. ఏళ్ల కష్టం.. ఎన్నో అపజయాలు.. మరెన్నో ఒడుదొడుకులు.. సంవత్సరాల తరబడి నిరీక్షణ.. వెరసి చివరకు అతను ఇష్టంగా ఎంచుకున్న ఉపాధ్యాయ కొలువు సాధించాడు... జమ్మికుంట పట్టణంలో ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తూ తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గా పల్లె రాంరెడ్డి గత మూడు సంవత్సరాలుగా ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ సమస్యలపై పోరాటం చేస్తూ అండగా నిలిచారు.. తాజాగా డీఎస్సీ %-% 2024 ఫలితాల్లో ఈ డబ్ల్యు ఎస్ విభాగంలో ఎస్జీటీ జాబ్ సాధించాడు. ఈ సందర్భంగా పల్లె రాం రెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి తో మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా, శంకరపట్నం మండలం లోని చింతలపల్లి గ్రామం అని తండ్రి పల్లె బుచ్చిరెడ్డి తల్లి దేవేంద్ర వ్యవసాయ ఆధారిత కుటుంబమని అన్నారు...2002 నుండి కేశవపట్నం,హుజురాబాద్, జమ్మికుంట పట్టణాలలో వివిధ ప్రవేట్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తూ కుటుంబ పోషణ చేస్తున్నారు.... 22 ఏళ్లుగా కష్టపడి చదువుతున్నానని,ఇది తనకు చివరి అవకాశం అని, డీఎస్సీ 2024 ఫలితాల్లో ఈ డబ్ల్యు ఎస్ విభాగంలో టీచర్ జాబ్ వచ్చింది అని,బుధవారం హైదరాబాద్ లోని ఎల్ బి స్టేడియం లో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో నియామక పత్రం పొందనాని సంతోషం వ్యక్తం చేశారు.. గత 22 సంవత్సరాలు గా ఎంతో మంది విద్యార్థులకు విద్యాబోధన చేసి వారి భవిష్యత్తు కి బంగారు బాటలు వేశామని, ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగం తో మరింత బాధ్యత పెరిగిందని, ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి మెరుగైన విద్యను అందించుటకు కృషి చేస్తానని అన్నారు.. గురువుల మార్గనిర్దేశం, కుటుంబ సభ్యులు ప్రొత్సాహం వల్లే తాను జాబ్ కొట్టగలిగాను అని తెలిపారు.. తనకు అన్ని విధాలుగా సహకరించిన మిత్రులకు కుటుంబ సభ్యులకు విద్యాబోధన చేసిన గురువులకు ధన్యవాదాలు తెలిపారు..

# ఎట్టకేలకు కరుణించిన వరుణుడు

- సద్దుల బతుకమ్మ వేడుకలకు హాజరైన ప్రణవ్
- సంస్కృతి, సంప్రదాయాలకు పుట్టినిల్లు తెలంగాణ
- నియోజకవర్గ ప్రజలందరికీ బతుకమ్మ, విజయదశమి శుభాకాంక్షలు
- వర్షం లోనూ జన సంద్రమైన కాలేజీ మైదానం
- మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన ప్రణవ్



**జమ్మికుంట, అక్టోబర్ 10 (నినాదం న్యూస్) :** ప్రకృతికి మానవాళి మనుగడకు ప్రతిరూపం బతుకమ్మ పండుగ అని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సద్దుల బతుకమ్మ సందర్భంగా వివిధ మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మలను ఆసక్తిగా తిలకించారు.మహిళలకు బతుకమ్మ,విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రతీ సంవత్సరం బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని,మన సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శమని పూలను దేవుళ్ళుగా కొలిచే సంస్కృతి ప్రపంచంలో ఎక్కడా లేదని ఇలాంటి సంస్కృతి తెలంగాణలోనే ఉందని అన్నారు.హుజురాబాద్,జమ్మికుంట పట్టణాల్లో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో ఆయన పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు.బతుకమ్మ వేడుకల్లో వరణుడు నేను సైతం అంటూ తన జల్లులతో మహిళల వేడుకలకు ఉత్సాహాన్ని కలిగించగా,అటు ప్రణవ్,ఇటు వరణుడి రాకతో బతుకమ్మ ప్రాంగణమంతా సంబరాలతో మారుమ్రోగింది. తొమ్మిది రోజులుగా మహిళలు ఎంతో ఉత్సాహంగా బతుకమ్మ పండుగ నిర్వహించుకుంటూ ఉండగా చివరి రోజు అయిన సద్దుల బతుకమ్మ రోజు సాయంత్రం సమయంలో వర్షం రావడంతో మహిళల్లో కాసింత నిరుత్సాహం కనిపించింది. కానీ మహిళల మొర ఆలకించిన వరుణ దేవుడు కాస్త విరామం ఇవ్వడంతో మహిళలు ఉత్సాహంతో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మున్సిపల్ పాలకవర్గం భారీ ఎత్తున లైటింగ్ సౌండ్ సిస్టం ఏర్పాటు చేయడంతో మహిళలు సంతోషంతో సద్దుల బతుకమ్మ సంబరాలు చేసుకున్నారు.



## ఆలయ కమిటీ సభ్యులకు 2 లక్షల అందజేత

- ఆలయ నిర్మాణానికి అడగ్గానే స్పందించిన నరేందర్ రెడ్డి కి గ్రామస్తులు అభినందన



**కరీంనగర్, అక్టోబర్ 10(నినాదం న్యూస్) :** రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలో నల్ల పోచమ్మ హనుమాన్ దేవాలయాలను పునర్నిమిస్తున్నారు. వాటి నిర్మాణానికి అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి భారీ విరాళాన్ని అందజేసి ఉదారత చాటుకున్నారు .గోపాల్ రావు పేట గ్రామంలో ఆలయ కమిటీ సభ్యులకు 2 లక్షల విరాళాన్ని అందజేశారు. ఆలయ నిర్మాణానికి అడగ గానే స్పందించి భారీ విరాళాన్ని అందజేసిన నరేందర్ రెడ్డి ని గ్రామస్తులు అభినందించారు.

## భర్త వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్య

- వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో ఘటన



**జమ్మికుంట, అక్టోబర్ 10 (నినాదం న్యూస్) :** భర్త అనుమానంతో వేధిస్తున్నాడని మహిళా ఆత్మహత్య చేసుకున్న ఘటన వీణవంక మండలం బెతిగల్ గ్రామంలో చోటుచేసుకుంది. భీమ వంక ఎస్సై తోట తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం, ఆకుల శిరీష (37) అనే మహిళ తన భర్త తనని రోజు శారీరకంగా మానసికంగా వేధిస్తూ అనుమానం పెంచు కున్నాడని జీవితంపై విరక్తి చెంది పది రోజుల క్రితం పురుగుల మందు తాగిందని ఎస్ఐ తెలిపారు. అది గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హాస్పిటల్కు తరలించగా గురువారం మృతి చెందిందని ఎస్ఐ తెలిపారు. తన కూతురు చావుకు అల్లుడు ఆకుల రాములే కారణమని మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తోట తిరుపతి తెలిపారు.

## అంబరాన్ని తాకిన సంబురాలు

- జగిత్యాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



జగిత్యాల, అక్టోబర్ 10 (నినాదం న్యూస్): జగిత్యాల పట్టణంలోని కూడళ్లల్లో గురువారం బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలను పురస్కరించుకొని వార్డులలోని ప్రధాన కూడళ్ల వద్ద మహిళలు బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాలు నిర్వహించుకున్నారు. అంతేకాకుండా ఈ వేడుకల్లో స్థానిక మహిళ ప్రజా ప్రతినిధులు పాల్గొని ఆడపడుచులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలను పురస్కరించుకొని జగిత్యాల మున్సిపల్ ఆధ్వర్యంలో వద్ద వీధిలైట్లు, చెరువుల వద్ద నిమజ్జనానికి ఏర్పాట్లు చేశారు అనంతరం ఒకరినొకరు వాయినాలు ఇచ్చుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# ఆనందోత్సవాల మధ్య ఘనంగా సద్దుల బతుకమ్మ





**కోరుట్ల, అక్టోబర్ 10 (నినాదం న్యూస్):** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణము మహిళలు బతుకమ్మ పాటలు పాడుతు సద్దుల బతుకమ్మను పేర్చి సాయంత్రం పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ ఆనందోత్సవాలతో సద్దుల బతుకమ్మను జరుపు కున్నారు. తొమ్మిది రోజులుగా వివిధ రూపాల్లో బతుకమ్మను కొలిచిన మహిళలు తొమ్మిదో రోజైన గురువారం సద్దుల బతుకమ్మ జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో భీముని దుబ్బ ప్రాంతంలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాల నిర్వహించి మహిళలకు చీరలు మెమొంటోల్లు తో సత్కరించారు. జువ్వాడి కృష్ణారావు పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య తోటి మహిళలతో కలిసి బతుకమ్మను పేర్చి ఉత్సాహం గా సద్దుల బతుకమ్మ పండుగ జరుపుకున్నారు. ఆమె పట్టణ మహిళలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపి, పట్టణంలోని చెరువుల వద్ద వాగు వద్ద బతుకమ్మ నిమజ్జన ఘాట్లను ఏర్పాటు చేసి మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్టుగా తెలిపారు.



# రెండే రెండు ఖర్జూరాలు..
# వందలాది లాభాలు

- డైలీ ఉదయాన్నే తింటే మంచిది



అల్పాహారంలో ఆరోగ్యకరమైన పదార్థాలను చేర్చుకోవడం చాలా మంచిది. దీనివల్ల ఆరోగ్యం మెరుగుపడటంతోపాటు.. అనారోగ్య సమస్యలు దూరమవుతాయి.. శరీరానికి కూడా చాలా పోషకాలు అందుతాయి.. అలాంటి ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలలో ఖర్జూరాలు ఒకటి.. అల్పాహారంలో ఖచ్చితంగా చేర్చుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి.. ఉదయాన్నే కేవలం 2-3 ఖర్జూరాలను తినడం వల్ల అనేక వ్యాధులను నివారించవచ్చు. ఇవి రోజంతా మిమ్మల్ని శక్తివంతంగా ఉంచవచ్చు. ఖర్జూరం తినడం వల్ల శరీరం దృఢంగా మారుతుంది. మీకు అవసరమైన పోషకాలు కూడా సులభంగా లభిస్తాయి. కేవలం 2-3 ఖర్జూరాలు మన ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తాయి.. రెగ్యులర్ గా తింటే శరీరానికి ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకోండి..

**ఖర్జూరాలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు..**

శరీరానికి శక్తినిస్తాయి: అల్పాహారంలో ఖర్జూరం తింటే శరీరానికి కావలసినంత శక్తి లభిస్తుంది. ఉపవాస సమయంలో ప్రజలు శక్తి కోసం ఖర్జూరాన్ని తింటారు. ఖర్జూరంలో చాలా ఫైబర్ ఉంటుంది. ఇది చాలా కాలం పాటు ఆకలిని దూరం చేస్తుంది. పొటాషియం, మెగ్నీషియం ఉండటం వల్ల, ఖర్జూరాలు మిమ్మల్ని రోజంతా చురుకుగా ఉంచుతాయి. మానసిక ఆరోగ్యం: ఖర్జూరంలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి మెదడును ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షించడంలో సహాయపడతాయి. జ్ఞాపకశక్తి కోల్పోవడం, బుద్ధిమాంద్యం, మానసిక సమస్యలు వంటి మెదడు సంబంధిత వ్యాధులను దూరంగా ఉంచుతుంది. మలబద్ధకం దూరం: ఖర్జూరంలో ఫైబర్ అధికంగా ఉంటుంది. దీనివల్ల ఆహారం సులభంగా పేగుల గుండా వెళుతుంది. ఖర్జూరం తినడం వల్ల మలబద్ధకం, కడుపు ఉబ్బరం కూడా తగ్గు తాయి. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే ఖచ్చితంగా ఖర్జూరాలను మీ ఆహారంలో చేర్చుకోండి. ఇది ప్రేగులకు సంబంధించిన అనేక వ్యాధులను కూడా నయం చేస్తుంది. అంతేకాకుండా పేగులను ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మానికి మేలు: ఖర్జూరం తినడం వల్ల చర్మానికి చాలా ప్రయోజనాలు చేకూరుతాయి.. ఖర్జూరంలో యాంటీ-ఆక్సిడెంట్లు, ఫైటోహార్మోన్లు ఉంటాయి. ఇవి వృద్ధాప్య సమస్యను తగ్గిస్తాయి. చర్మం ఎక్కువ కాలం యవ్వనంగా ఉండాలంటే రోజూ ఖర్జూరం తినండి.. ఖర్జూరం చర్మాన్ని ఆక్సిడేటివ్ డ్యామేజ్ నుండి రక్షించడానికి పని చేస్తుంది.

**అంతేకాకుండా నిగారింపును పెంచుతాయి..**

రక్తహీనత దూరం: ఖర్జూరం ఐరన్ కు మంచి మూలంగా పరిగణిస్తారు. దీన్ని తీసుకోవడం వల్ల శరీరంలో రక్తహీనతను దూరం చేసుకోవచ్చు. రోజూ 2 ఖర్జూరాలు తింటే హిమోగ్లోబిన్ మెరుగుపడుతుంది. మహిళలు ముఖ్యంగా ఖర్జూరాన్ని తమ ఆహారంలో భాగం చేసుకోవాలి.



## జలుబు, దగ్గు చిటికెలో మాయం
### వాటిని ఆహారంలో తీసుకోండి

వరుస వర్షాల కారణంగా మనలో అధిక మంది జలుబు, దగ్గు బారిన పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మనల్ని మనం రక్షించుకోవడానికి నల్ల మిరియాల ఔషధంగా బలేగా పనిచేస్తుంది. నల్ల మిరియాల్లో యాంటీమైక్రోబయల్, యాంటీ అలెర్జిక్, యాంటీ బాక్టీరియల్, యాంటీ గ్యాస్, డైయూరిటిక్, డైజెస్టివ్ లక్షణాలు అధికంగా ఉంటాయి. ఇవి బరువు తగ్గడంలో కూడా సహాయపడతాయి, జీర్ణవ్యవస్థను, రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. వర్షా కాలంలో మిరియాల కషాయం తాగితే జలుబు, దగ్గు సమస్యల నుంచి తక్షణ ఉపశమనం లభిస్తుంది. అంతే కాకుండా మిరియాలు తినడం వల్ల గొంతు నొప్పి నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. బరువు తగ్గడానికి చాలా మంది రకరకాల ఇబ్బందులు పడుతుంటారు. మీరు కూడా ఊబకాయంతో సతమతమవుతున్నట్లయితే, దాన్ని తగ్గించుకోవడానికి మిరియాలు ఆహారంలో చేర్చుకోవచ్చు. వర్షాకాలంలో కండరాలు, కీళ్ల నొప్పులతో బాధపడుతుంటే మీ ఆహారంలో మిరియాలు తప్పక చేర్చుకోవాలి. మిరియాలు కీళ్ల నొప్పులు, వాపుల నుండి ఉపశమనాన్ని అందిస్తాయి. మిరియాల్లోని యాంటీ-అలెర్జిక్, ఆర్థరైటిక్ గుణాలు నొప్పి, మంటను తగ్గిస్తాయి.

# హార్ట్ బ్లాక్ అంటే ఏమిటో తెలుసా..?

- గుండెపోటు రాకముందే అలర్ట్వండి..
- ఇలాంటి లక్షణాలు కనిపిస్తే..



గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారిలో 95 శాతం మంది గుండెపోటుతో మరణిస్తున్నారు. వైద్యులు సాధారణంగా గుండెపోటును నిర్ధారించడానికి యాంజియోగ్రఫీని సిఫార్సు చేస్తారు. ఈ పరీక్ష తర్వాత, గుండెలో అడ్డుపడటం (హార్ట్ బ్లాక్) 70, 80 లేదా 90వ శాతంగా నివేదిస్తారు. గుండెలో అడ్డంకులు ఏర్పడితే గుండెపోటు వచ్చే ప్రమాదం కూడా ఎక్కువగా ఉంటుందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. దీనిని దశల వారిగా విభజిస్తారు. గుండెలోని రక్త నాళాల్లో రక్త ప్రసరణకు అడ్డంకులు ఏర్పడటం, రక్తనాళాలు పూడుకుపోవడం, రక్తాన్ని గుండె సరిగా సరఫరా చేయలేకపోవడం తదితర కారణాల వల్ల గుండెపోటు వస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

**గుండెలో అడ్డుపడటం అంటే ఏమిటి?**

గుండెలో అడ్డుపడటాన్ని అథెరోస్క్లెరోసిస్ అని కూడా పిలుస్తారు. గుండె అడ్డుపడటం మొదటి దశ.. ధమనులలో ఫలకం ఏర్పడటం. కొవ్వు, కొలెస్ట్రాల్, ఇతర పదార్థాలతో తయారైన ఈ ఫలకం ధమనులను తగ్గిస్తుంది. గుండెకు రక్త ప్రసరణను తగ్గించడంతోపాటు.. అడ్డంకిగా మారుతుంది.. 95శాతంగా పేర్కొంటే.. ప్రమాదంలో ఉన్నట్లు అర్థం. ఒక్కోసారి వైద్య అత్యవసర పరిస్థితి కూడా ఏర్పడవచ్చు.. హృదయంలో 95 శాతం హార్ట్ బ్లాక్ అయినప్పుడు.. శరీరంలో కొన్ని లక్షణాలు కనిపిస్తాయి.



**అవేంటో తెలుసుకోండి..**

ఛాతీలో భారంగా అనిపించడం: గుండె ధమనులలో అడ్డుపడినప్పుడు, ఛాతీ బరువుగా అనిపిస్తుంది. ఇది ఛాతీ గట్టిగా ఉన్నట్లు అనిపిస్తుంది. ఇలా జరిగినప్పుడు చాలా మంది సాధారణం అని అనుకుంటారు. గుండె సక్రమంగా కొట్టుకోలేకపోవడంతో ఇలాంటి లక్షణాలు కనిపిస్తే సాధారణమైనది కాదని గ్రహించాలి..

**ఛాతీ నొప్పి:** గుండెపోటు విషయంలో, రోగులు తీవ్రమైన ఛాతీ నొప్పిని అనుభవిస్తారు. ఈ స్థితిలో శరీరంలో రక్తప్రసరణ సరిగా జరగదు. దీని వల్ల ఛాతీ నొప్పి వస్తుంది. అప్పుడు ఛాతీ గట్టిగా బరువుగా మారుతుంది.

**శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది:** గుండెపోటు వచ్చినప్పుడు, రోగి శరీరంలో ఆక్సిజన్ కొరత ఏర్పడుతుంది. శ్వాస తీసుకోవడం కష్టంగా మారితే, నిర్లక్ష్యం చేయకండి. వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

**అలసట:** గుండె ధమనులు మూసుకుపోయినప్పుడు.. ఒక వ్యక్తి ఎటువంటి కారణం లేకుండా అలసిపోతాడు. చాలా మైకము లేదా బలహీనంగా అనిపిస్తుంది. వాంతులు, వికారం వంటి ఫిర్యాదులు వస్తాయి.. ఇలాంటి సందర్భంగా అప్రమత్తంగా ఉండాలి.. దంతాలు దవడలలో నొప్పి: గుండెపోటు విషయంలో, రోగులకు ఛాతీలో నొప్పి రావడం సాధారణం. కానీ క్రమంగా ఈ నొప్పి దవడల వరకు చేరుతుంది. ఇదే జరిగితే, ఆలస్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించండి.

# శరీరంలో కొలస్ట్రాల్‌ను పెంచే ఆహారాలు ఏంటో తెలుసా?
### ఇది శరీర పనితీరుకు అవసరం



కొలెస్ట్రాల్ అనేది శరీరంలోని కణాలలో కనిపించే మైనపు లాంటి పదార్థం. ఇది శరీరం పనితీరుకు అవసరం. కానీ అధిక కొలెస్ట్రాల్ కారణంగా శరీరంలో అధిక స్థాయిలు హానికరం. దీనిని హైపర్ కొలెస్టెరోలేమియా అని కూడా పిలుస్తారు. ఇది గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుంది. శరీరంలో మంచి, చెడు కొలెస్ట్రాల్ స్థాయిని పెంచడంలో లేదా తగ్గించడంలో మీ ఆహారం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా చలికాలంలో కొన్ని ఆహార పదార్థాలు ఎక్కువగా తింటే కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతాయి. అందుకే ఆ విషయాల గురించి తెలుసుకుందాం.

**చలికాలంలో కొలెస్ట్రాల్ పెరుగుతుందా?**

శీతాకాలం ఆరోగ్య పరంగా చాలా సవాలుగా ఉంటుంది. ఆహారం, జీవనశైలి, జన్యుశాస్త్రంతో సహా అనేక కారణాలు కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. చలి నేరుగా కొలెస్ట్రాల్ పెరగడానికి కారణం కాదు. కానీ ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామ దినచర్యను నిర్వహించడం ఈ చలికాలంలో పెద్ద సవాలుగా మారుతుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచడానికి దారితీస్తుంది.

**శీతాకాలంలో చెడు కొలెస్ట్రాల్‌ను ఏ ఆహారాలు పెంచుతాయి?**

ఉష్ణోగ్రత తగ్గినప్పుడు, శరీరం వెచ్చగా ఉండటానికి ఎక్కువ వేయించిన స్నాక్స్, కార్బోహైడ్రేట్-రిచ్ ఫుడ్స్ తినాలని భావిస్తుంది. ఈ ఆహారాలు చాలా వరకు సంవత్సరం పొడవునా అందుబాటులో ఉన్నప్పటికీ, ప్రజలు శీతాకాలంలో వీటిని ఎక్కువగా తింటారు. అధిక కొలెస్ట్రాల్‌కు కారణమయ్యే కొన్ని ఆహార పదార్థాల గురించి తెలుసుకుందాం.

**1. నెయ్యి:**

చలికాలంలో నెయ్యిని భారతీయ వంటకాల్లో విరివిగా ఉపయోగిస్తారు. ఇది ఆహారానికి రుచి, వాసనను జోడిస్తుందని నిపుణులు అంటున్నారు. ఇది ఆరోగ్యకరమైన కొవ్వుకు మంచి మూలం కానీ దాని అధిక వినియోగం కొలెస్ట్రాల్‌కు మంచిది కాదంటున్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయకపోవడం, అధిక పరిమాణంలో తినడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరుగుతుంది.

**2. వెన్న:** వెన్నను సాధారణంగా అనేక రకాల వంటలలో ఉపయోగిస్తారు. వీటిని అధికంగా తీసుకోవడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరుగుతుంది. మార్కెట్‌లో లభించే వెన్నలో అధిక మొత్తంలో సంతృప్త కొవ్వు ఉంటుంది.

**3. పనీర్ :** పనీర్ భారతీయ వంటకాలలో ముఖ్యంగా పాలక్ పనీర్, పనీర్ టిక్కా వంటి చలికాలపు వంటలలో ప్రసిద్ధి చెందిన పదార్థం. ఇందులో సంతృప్త కొవ్వు కూడా ఎక్కువగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది.

**4. రెడ్ మీట్:**

చలికాలంలో రెడ్ మీట్‌కు తరచుగా ప్రాధాన్యత ఇస్తారు. ఎందుకంటే దాని వేడెక్కడం ప్రభావం. అయితే ఇందులో శాచ్యురేటెడ్ ఫ్యాట్, కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండటం వల్ల గుండె సమస్యలు వస్తాయని డాక్టర్ మనోచా చెబుతున్నారు.

**5. వేయించిన స్నాక్స్:**

లసమోసాలు, పకోడాలు, కచోరీలు, ఫ్రైలు, వడ వంటి వేయించిన చిరుతిళ్లు చలికాలంలో ఎక్కువగా తింటారు. కానీ వాటిలో చాలా ట్రాన్స్ ఫ్యాట్ ఉంటుంది. ఇది శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుంది.




NINADAM
MARKET



# ఎస్‌బీఐ ఎఫ్‌డీ ఖాతాదారులకు గుడ్‌న్యూస్..

- ఆ ప్రత్యేక ఎఫ్‌డీ స్కీమ్ గడువు పెంపు




భారతదేశంలో ఏళ్లుగా ఫిక్స్‌డ్ డిపాజిట్లు ప్రజాదరణ పొందుతున్నాయి. అయితే ఇటీవల కాలంలో ఫిక్స్‌డ్ డిపాజిట్లల్లో పెట్టుబడి పెట్టే వారి సంఖ్య గణనీయంగా తగ్గింది. గతంలో బడ్జెట్ ప్రవేశ పెట్టే సమయంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ కూడా బ్యాంకులు ప్రత్యేక ఎఫ్‌డీ స్కీమ్స్ లాంచ్ చేసి ఖాతాదారులను పెట్టుబడి వైపు ఆకర్షితులయ్యే చేయాలని సూచించారు. ఈ నేపథ్యంలో చాలా బ్యాంకులు ఇప్పటికే అందిస్తున్న ప్రత్యేక ఎఫ్‌డీ స్కీమ్స్ గడువును పెంచాయి. క్రమేపి గడువు ముగుస్తున్న కొద్దీ మరకొద్ది రోజులు గడువును సవరిస్తున్నాయి. అధిక వడ్డీ రేటును అందించే ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ ఎస్‌బీఐ అమృత్ కలాష్'లో పెట్టుబడి పెట్టడానికి గడువును స్టేట్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి పొడిగించింది. ఈ పథకం అసలు గడువు సెప్టెంబర్ 30, 2024 కాగా ఇప్పటికే పలుమార్లు సవరిస్తూ ప్రస్తుతం ఈ పథకంలో పెట్టుబడికి చివరి తేదీ మార్చి 31, 2025గా పేర్కొంది. ఈ నేపథ్యంలో ఎస్‌బీఐ అమృత్ కలశ్ స్కీమ్ గురించి వివరాలను తెలుసుకుందాం. అమృత్ కలశ్ పథకం మార్చి 31, 2025 వరకు చెల్లుబాటులో ఉంటుంది .400 రోజులు" (అమృత్ కలాష్) నిర్దిష్ట వ్యవధి పథకం 7.10 శాతం అత్యధిక వడ్డీ రేటును అందిస్తుంది. సీనియర్ సిటిజన్లు 7.60 శాతం వడ్డీ రేటును అందిస్తుంది. సాధారణంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సాధారణ పౌరులకు 3.50 శాతం నంచి 7 శాతం మధ్య వడ్డీ రేటును అందిస్తుంది. అలాగే సీనియర్ సిటిజన్లకు బ్యాంక్ 7.50 శాతం వడ్డీను అందిస్తుంది. అయితే ఇతర ఎఫ్‌డీ పథకాలతో అమృత్ కలశ్ స్కీమ్‌లో పెట్టుబడిదారు లకు అధిక వడ్డీ సంపాదించవచ్చు.

**అమృత్ వృష్టి..**

జూలై 2024లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండి అమృత్ వృష్టి అనే కొత్త ప్రత్యేక డిపాజిట్‌ని ప్రారంభించింది. ఎస్‌బీఐ వెబ్‌సైట్ ప్రకారం 444 రోజులు" (అమృత్ వృష్టి) వడ్డీ రేటు 7.25 శాతం వడ్డీ రేటుతో వస్తుంది. ఈ పథకం జూలై 15, 2024 నుంచి అమలులోకి వచ్చింది. ఈ పథకంలో సీనియర్ సిటిజన్‌లకు 7.75 శాతం వడ్డీ రేటు అందిస్తున్నారు. ఈ పథకం కూడా మార్చి 31, 2025 వరకు చెల్లుబాటు అవుతుంది.

**ఎస్‌బీఐ గ్రీన్ డిపాజిట్..**

ఎస్‌బీఐ గ్రీన్ టర్మ్ డిపాజిట్ 1111, 1777 శాతం 2222 రోజుల మూడు నిర్దిష్ట కాల వ్యవధికి అందుబాటులో ఉంది. ఈ ఎస్‌బీఐ గ్రీన్ టర్మ్ డిపాజిట్‌లో పెట్టుబడి పెట్టడానికి చివరి తేదీ లేదు. సాధారణ ప్రజలకు ఎస్‌బీఐ గ్రీన్ రూపాయి టర్మ్ డిపాజిట్ (ఎస్‌జీఆర్‌టీడీ)) వడ్డీ రేటు బ్యాంక్ 1111 రోజులు, 1777 రోజుల కాలవ్యవధిపై 6.65 శాతం అందిస్తుంది. 2222 రోజుల పదవీకాలం కోసం రిటైల్ టర్మ్ డిపాజిట్లపై బ్యాంక్ 6.40 శాతం అందిస్తుంది. బల్క్ డిపాజిట్‌పై (రూ. 2 కోట్ల కంటే ఎక్కువ), బ్యాంక్ 1111 రోజులు, 1777 రోజుల వ్యవధిలో 6.15శాతం అందిస్తుంది. 2222 రోజుల పదవీకాలానికి, బ్యాంక్ 5.90 శాతం అందిస్తుంది. సీనియర్ సిటిజన్లకు ఎస్‌బీఐ గ్రీన్ రూపాయి టర్మ్ డిపాజిట్ పథకం కింద బ్యాంక్ 1111 రోజులు, 1777 రోజుల కాలవ్యవధిపై 7.15 శాతం అందిస్తుంది. 2222 రోజుల పదవీకాలం కోసం రిటైల్ టర్మ్ డిపాజిట్లపై బ్యాంక్ 7.40 శాతం వడ్డీ రేటు అందిస్తుంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 1111 రోజులు, 1777 రోజుల వ్యవధిలో 6.65 శాతం వడ్డీను అందిస్తుంది. 2222 రోజుల పదవీకాలానికి, బ్యాంక్ 6.40 శాతం అందిస్తుంది.

**ఎస్‌బీఐ సర్వోత్తమ్ ఎఫ్‌డీ వడ్డీ రేట్లు..**

ఎస్‌బీఐ సర్వోత్తమ్ టర్మ్ డిపాజిట్ల కింద బ్యాంక్ రెండేళ్ల కాలవ్యవధికి 7.4 శాతం వడ్డీ రేటును అందిస్తుంది. ఏడాది కాలవ్యవధికి వడ్డీ రేటు 7.10 శాతంగా నిర్ణయించారు. సీనియర్ సిటిజన్లు సాధారణ పెట్టుబడిదారులకు అందించిన వడ్డీ రేటుపై అదనంగా 50 బేసిస్ పాయింట్లు (బీపీఎస్) ప్రీమియం పొందుతారు. రెండేళ్లలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై వారు 7.9 శాతం వడ్డీని పొందుతారు. ఏడాది పాటు వారికి 7.6 శాతం వడ్డీ లభిస్తుంది.

## ఆన్‌లైన్ మోసాలను అరికట్టేందుకు
# ఆర్‌బీఐ కీలక చర్యలు

**ఆ రెండు చెల్లింపులు ఇప్పుడు మరింత సేఫ్**



ఇటీవల కాలంలో ఆన్‌లైన్ చెల్లింపుల్లో భారతదేశంలో ప్రపంచ దేశాలతో పోటీపడుతుంది. ఎక్కువ స్థాయి పేమెంట్స్ యూపీఐ ద్వారా సాగుతుంటే అఫిషియల్ పేమెంట్స్ మాత్రం ఇప్పటికీ ఆర్టీజీఎస్, ఎన్ఈఎఫ్‌టీ ద్వారా చేస్తున్నారు. అయితే పెరిగిన టెక్నాలజీ వల్ల ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో? అదే స్థాయిలో నష్టాలు ఉన్నాయి. ముఖ్యంగా ఆర్టీజీఎస్, ఎన్ఈఎఫ్‌టీ ద్వారా చేసే పేమెంట్స్ విషయంలో ఖాతా నంబర్ తప్పు నమోదు చేయడంతో ఇతర మోసాలను అరికట్టేందు ఆర్‌బీఐ కీలక చర్యలను తీసుకుంది. రియల్ టైమ్ గ్రాస్ సెటిల్‌మెంట్ సిస్టమ్ (ఆర్టీజీఎస్), నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ) సిస్టమ్ కోసం లబ్ధిదారుల పేరు ధ్రువీకరణ సౌకర్యాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఈ రెండు చెల్లింపుల విషయంలో ఆర్‌బీఐ తాజా నిర్ణయం వివరాలను తెలుసుకుందాం. ఆర్‌బీఐ తాజా నిర్ణయం కారణం పేమెంట్ ట్రాన్స్‌క్షన్‌ను అమలు చేయడానికి ముందు రిసీవర్ (లబ్దిదారు) పేరును ధ్రువీకరించే విషయంలో పేమెంట్ పంపేవారికి సహాయం చేస్తుంది. ఆర్టీజీఎస్, నెఫ్ట్ చెల్లింపుదారులు నిధుల బదిలీని ప్రారంభించే ముందు లబ్ధిదారుని ఖాతాదారుని పేరును ధ్రువీకరించడానికి, ఇప్పుడు షో బెన్‌ఫీయరీ నేమ్ ఆప్షన్‌ను ప్రవేశపెట్టనున్నారు. చెల్లింపుదారులు లబ్ధిదారుని ఖాతా నంబర్, బ్రాంచ్ ఐఎఫ్ఎస్‌సీ కోడ్‌ను ఇన్‌పుట్ చేయవచ్చు. దాని తర్వాత లబ్ధిదారుని పేరు ప్రదర్శితమవుతుంది. ఈ సదుపాయం కస్టమర్ విశ్వాసాన్ని పెంచుతుంది. ఎందుకంటే ఇది తప్పుడు క్రెడిట్‌లతో పాటు మోసాల సంభావ్యతను తగ్గిస్తుంది. వివరణాత్మక మార్గదర్శకాలు త్వరలో జారీ చేసే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. యూపీఐ, ఐఎంపీఎస్ వంటి చెల్లింపు వ్యవస్థల్లో ఇప్పటికే లావాదేవీని ప్రారంభించే ముందు రిసీవర్ (లబ్దిదారు) పేరును ధ్రువీకరించే సదుపాయం ఉంది. రియల్ టైమ్ గ్రాస్ సెటిల్‌మెంట్ సిస్టమ్, నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ (నెఫ్ట్ ) సిస్టమ్‌ల కోసం ఇలాంటి సౌకర్యాన్ని ప్రవేశపెట్టాలని అభ్యర్థనలు వచ్చాయని ఆర్‌బీఐ అధికారులు చెబుతున్నారు. ఈ సదుపాయం ద్వారా చెల్లింపుదారుడు ఆర్‌టీజీఎస్ లేదా నెఫ్ట్ ద్వారా అతనికి/ఆమెకు నిధుల బదిలీని చేసే ముందు ఖాతాదారుని పేరును ధ్రువీకరించుకుని నిధులు పంపే వెసులుబాటు ఉంటుంది. పేరు తప్పుగా చూపిస్తే లావాదేవీను నిలిపేసే సదుపాయం ఉంటుంది.

## సామాన్యులకు అందుబాటులోకి
# డిజిటల్ చెల్లింపులు

- యూపీఐ లైట్ వినియోగదారులకు తీపి కబురు
- లావాదేవీల పరిమితి భారీగా పెంపు




భారతదేశంలో ఇటీవల కాలంలో యూపీఐ సేవలు అత్యంత ప్రజాదరణ పొందాయి. అయితే ఈ పేమెంట్ చేయడానికి ఇంటర్నెట్ తప్పనిసరి కావడంతో నెట్ పని లేకుండా పని చేసేలా యూపీఐ లైట్ పేమెంట్స్‌ను అందుబాటులో తీసుకొచ్చారు. అయితే యూపీఐ లైట్ పేమెంట్స్ పరిమితి పెంచాలని ఎన్నో రోజుల వినియోగదారులు ఆర్‌బీఐను కోరుతున్నారు. తాజాగా యూపీఐ 123 పే, యూపీఐ లైట్ వాలెట్ వినియోగదారుల లావాదేవీల పరిమితిని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పెంచింది. ఈ విషయాన్ని ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఇటీవల ప్రకటించారు. ఈ నేపథ్యంలో యూపీఐ 123 పే, యూపీఐ లైట్ వ్యాలెట్ లావాదేవీల విషయంలో ఆర్‌బీఐ తాజా నిర్ణయం గురించి వివరాలను తెలుసుకుందాం. యూపీఐ 123 పే అనేది ఫీచర్ ఫోన్ వినియోగదారుల కోసం తక్షణ చెల్లింపు వ్యవస్థ. డిజిటల్ చెల్లింపులను సామాన్యులకు కూడా అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ యూపీఐ 123 పేను లాంచ్ చేశారు. ముఖ్యంగా యూపీఐ 123 పే, యూపీఐ లైట్ లావాదేవీల పరిమితి పెంపు ద్వారా చెల్లింపులు మరింత పెరుగుతాయని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. యూపీఐ 123 పే ద్వారా ప్రతి లావాదేవీ పరిమితిని రూ. 5,000 నుండి రూ. 10,000కి పెంచారు. అలాగే యూపీఐ లైట్ వాలెట్ పరిమితిని రూ. 2,000 నుంచి రూ. 5,000కి మరియు ప్రతి లావాదేవీ పరిమితిని రూ. 500 నుండి రూ. 1,000కి పెంచారు. ఈ తాజా నిర్ణయం వల్ల భారతదేశంలో ముఖ్యంగా గ్రామీణ, సెమీ-అర్బన్ ప్రాంతాల్లో డిజిటల్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్‌ను మెరుగుపర్చేందుకు ఆర్బీఐ చర్యలు హర్షణీయమని నిపుణులు చెబుతున్నారు. యూపీఐ 123 పే, యూపీఐ లైట్ పరిధిని విస్తరించడం ద్వారా ఆర్‌బీఐ అధిక సంఖ్యలో జనాభాకు ప్రత్యేకించి స్మార్ట్‌ఫోన్‌లు లేదా విశ్వసనీయ ఇంటర్నెట్ కనెక్షన్ లేని వారి రోజువారీ జీవితంలో డిజిటల్ లావాదేవీలను నిర్వహించడానికి వీలు కల్పిస్తుందని పేర్కొంటున్నారు. ఆర్‌బీఐ చేసిన ఈ ప్రకటన భారతదేశ ఆర్థిక వ్యవస్థలో డిజిటల్ చెల్లింపులు ప్రధాన పాత్రను కొనసాగించబోతున్నాయని సూచిస్తున్నాయని వివరిస్తున్నారు. యూపీఐ 123పే ద్వరా ఫీచర్ ఫోన్ వినియోగదారులు నాలుగు సాంకేతిక ప్రత్యామ్నాయాల ఆధారంగా అనేక లావాదేవీలను చేపట్టవచ్చు. వాటిలో ఐవీఆర్(ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్) నంబర్‌కు కాల్ చేయడం, ఫీచర్ ఫోన్‌లలో యాప్ ఫంక్షనాలిటీ, మిస్డ్ కాల్ ఆధారిత విధానం, సామీప్య సౌండ్ ఆధారిత చెల్లింపులు కూడా ఉన్నాయి. యూపీఐ లైట్ అనేది తక్కువ విలువ ఉన్న లావాదేవీలను ప్రాసెస్ చేయడానికి విశ్వసనీయ ఎన్‌పీసీఐ కామన్ లైబ్రరీ అప్లికేషన్‌ను ప్రభావితం చేసే చెల్లింపు పరిష్కారం. యూపీఐ లైట్ అనుభవం అనేది రిమిటర్ బ్యాంక్‌కు సంబంధించిన కోర్ బ్యాంకింగ్ సిస్టమ్‌లను రియల్ టైమ్‌లో ఉపయోగించకుండా తక్కువ విలువ లావాదేవీలను ప్రారంభించడానికి కస్టమర్ స్నేహపూర్వక విధానంగా ఉంటుంది.

## భజనలు.. కోలాటాలు

-వైభవంగా అమ్మవారి శోభాయాత్ర



**మంథని టౌన్, అక్టోబర్10( నినాదం):** దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంథని పట్టణంలో శుక్రవారం మహాలక్ష్మీ అమ్మవారి శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు.మహాలక్ష్మి ఆలయంలో నాద బ్రహ్మ సప్తాహదీక్ష ముగింపును పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించారు. మహాలక్ష్మి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు అనంతరం చల్ల చిలికే కార్యక్రమం నిర్వహించారు. అలాగే మహాలక్ష్మి ఆలయం, మందాట, తమ్మ చెరువు, పెంజేరుకట్ట, లక్ష్మీనారాయణ ఆలయం వద్ద గోపాల కాలువలు వేడుకగా నిర్వహించగా ఉట్టి కొట్టేందుకు భక్తులు పోటీపడ్డారు. అమ్మవారి శోభాయాత్ర సందర్భంగా భజనలు, కోలాటాలతో భక్తులు సందడి చేశారు. యువతులు, చిన్నారులు నృత్యాలతో అలరించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు శోభయాత్ర కొనసాగింది. మహిళలు మంగళహారతులతో ఎదురేగి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

## అధికారులకేమీపట్టదేమో

- పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ ఆవరణ అస్తవ్యస్తం
- ఎటు చూసినా పిచ్చి మొక్కలే
- నీళ్ల ట్యాంకుల కింద మందుబాబుల అడ్డా



**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 10( నినాదం):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ తీరు చూస్తే పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా ఉంది. సరైన నిర్వహణ లేక మార్కెట్ ఆవరణ అంతా అధ్వానంగా కనిపిస్తోంది. వ్యవసాయ మార్కెట్ కు 17 ఎకరాల స్థలం ఉంది. ఇందులో కార్యాలయంతో పాటు,ఆరు గోదాములు, ఇతర నిర్మాణాలున్నాయి. ఎటు చూసినా పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయి. అధికారులు పట్టించుకోవడం లేదనడానికి సాక్ష్యంగా నిలుస్తున్నాయి. లైటింగ్ కోసం ఏర్పాటు చేసిన టవర్ కు తీగెలు అల్లుకుపోయిన తీరు నిర్లక్ష్యాన్ని చాటుతోంది. వాటర్ ట్యాంక్ తో పాటు పక్కనే ఉన్న గదుల చుట్టూ అశుభ్ర వాతావరణం నెలకొన్నది. వ్యవసాయ మార్కెట్ మార్కెట్ ఆవరణలోనే మిషన్ భగీరథ నీళ్ల ట్యాంకులు ఉండగా వాటి కింద మందుబాబులు తమ అడ్డాగా మార్చుకున్నారు. మరోవైపు పనికిరాని గన్నీ సంచులు గోదాం నీడలో ఉండగా, శుద్ధి చేసే యంత్రాలు ఆరుబయట ఉంచారు.



## ముత్తారం ఎస్సై పల్లె నిద్ర



**మంథని అక్టోబర్ 10 (నినాదం న్యూస్):** ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో నేరాల నియంత్రణ కై పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టినట్లు ముత్తారం ఎస్సై గోపతి నరేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు., సైబర్ నేరాల పట్ల, అప్రమత్తంగా ఉండాలన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణతో చదివి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారు. అనుమానస్పదంగా వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే100 డైల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్సీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ



**సుల్తానాబాద్, అక్టోబర్ 10 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో గు రువారం కరీంనగర్ ఆదిలాబాద్ మెదక్ నిజామా బాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పులి ప్రసన్న హరి కృష్ణ కుమార్ గౌడ్,హనుమాన్ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప లు దుర్గామాతమండపాలనుదర్శించుకున్నారు .అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి పులి ప్రసన్న హ రికృష్ణ కుమార్ గౌడ్ మాట్లాడుతూ దుర్గమాత హనుమాన్ ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరారు.రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టబద్రులు తనను బలపరచాలని అభ్యర్థించా రు. పట్టబద్రులు తప్పకుండా తమ యొక్క ఓ టు హక్కును ఎన్రోల్మెంట్ చేసుకోవాలని సూచిం చారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా మేధావులు ఉద్యోగస్తులు పట్టబద్రులు తనను ఆశీర్వదించాలని కోరారు.ఆయన వెంట గర్రెప ల్లిమాజీ సర్పంచ్ పడాల అజయ్ గౌడ్ తో పాటు పోరండ్ల చంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నా రు.

# ప్రయాణికుల సౌకర్యార్థం నూతన బస్సులు ప్రారంభించిన ఎమ్మెల్యే

- కాంగ్రెస్ హయాంలో మారుమూల ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు
- పల్లెలకు ఆర్టీసీ బస్సులు సంతోషం వ్యక్తం చేసిన గ్రామస్తులు





**పెద్దపల్లి రూరల్ అక్టోబర్ 10 నినాదం:** కరీంనగర్ నుండి ప్రారంభమై ఓదెల మండలంలో రూపునారాయణపేట, శానగొండ,పాత్కపల్లి గ్రామాల మీదుగా సుల్తానాబాద్,జమ్మికుంట వరకు బస్సు రవాణా సదుపాయాన్ని గురువారం రోజున స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు ముందుగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే విజయరమణ కు గ్రామస్తులు,నాయకులు పుష్పగుచ్ఛంతో,ఘన స్వాగతం తెలిపి శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,రాష్ట్రంలో ఉన్న మహిళలందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీలో బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం,రేవంత్ సర్కార్ తోనే సాధ్యమైందని ఎమ్మెల్యే విజయరమణ అన్నారు. రూపునారాయణపేట,గొల్లపల్లి గ్రామాల ప్రజలు బస్సు సౌకర్యం లేదని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా హుజురాబాద్ డిపో మేనేజర్తో మాట్లాడి,జమ్మికుంట,గుంపుల, మీదుగా ఇందుర్తి, బయమ్మపల్లి, శానగొండ,గొల్లపల్లి, రూపునారాయణపేట, మీదుగా పాత్కపల్లి,మడక,కనగర్తి మీదుగా సుల్తానాబాద్, కరీంనగర్ బస్టాండుకు చేరుకుంటుందన్నారు.బస్సు సౌకర్యాన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దసరా తర్వాత రూపునారాయణపేట, బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసుకొని రెండు 2 సం,రాల లోపే బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేసుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రూపునారా యణపేట, గొల్లపల్లి మధ్యలో ఉన్న రైల్వే ట్రాక్ పై ఫ్లైఓవర్ నిర్మాణానికి అధికారులు సర్వే నిర్వహించారని, త్వరలోనే ఫ్లైఓవర్ పనులు ప్రారంభం అవుతుందన్నారు. మారుమూల గ్రామాల్లోని ఉన్న ప్రజలందరికీ రవాణా సౌకర్యం సులభతరం చేయడానికి అన్ని విధాలుగా కృషి చేస్తామని తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే ప్రారంభించిన నూతన బస్సులో మొదటి టికెట్ తీసుకొని కొంత దూరం ప్రయాణించారు.ఈ కార్యక్రమంలో ఓదెల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్,ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మిల్లర్లు తరుగు పేరిట కోతలు విధించొద్దు

- నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోలు
- సన్న రకం ధాన్యం ప్రత్యేకంగా కేటాయించిన రైస్ మిల్లులకు తరలింపు
- ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ శ్రీహర్ష సమీక్ష



**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్10( నినాదం):** తరుగు పేరుతో మిల్లర్లు రైతుల ధాన్యానికి కోతలు విధించొద్దని పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం నాణ్యతను పరిశీలించాలన్నారు. జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోళ్ల పై సన్నాహక సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉందన్నారు. అక్టోబర్ 15 నుంచి 20 వరకు ప్రతి మండలంలో రెండు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలన్నారు. వరి కోతలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాల సంఖ్య పెంచాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న వడ్లు, దొడ్డు వడ్లకు వేర్వేరు కౌంటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. సన్న వడ్లు సంచులకు రెడ్ ట్యాగ్ వేయాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో డబ్బులు చెల్లిస్తామన్నారు. నాణ్యత విషయంలో ఒత్తిళ్లకు తలొగ్గకుండా ధాన్యం సేకరించాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద, రైస్ మిల్లుల వద్ద ఎక్కడ హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్, తేమ యంత్రాలు, వేయింగ్ మిషన్లు, గన్నీ సంచులు అందుబాటులో ఉన్నాయో లేదో ఈ నెల 16 వరకు నివేదిక ఇవ్వాలన్నారు. వాతావరణ శాఖ సూచనలు గమనించాలని, ఈ అంశాన్ని రైతులకు చేరేలా వ్యవసాయ విస్తరణ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత గన్ని సంచులకు ట్యాగ్, సెంటర్ నెంబర్ వేయాలన్నారు.కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక కల్పించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లపై పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలను ఎప్పటికప్పుడు పరిశీలించి లోపాలుంటే సవరించుకోవాలన్నారు.

# బతుకమ్మ సంబరాలలో డేగ కన్ను..

- అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవు
- ప్రశాంతమైన వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి
- పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ



**పెద్దపల్లి,అక్టోబర్ 10(నినాదం న్యూస్):** సద్దుల బతుకమ్మతో పాటు దసరా వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ సూచించారు.గురువారం పెద్దపల్లి ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసిపి మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా కేంద్రంలోనీ ప్రజలు సద్దుల బతుకమ్మ దసరా ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రామగుండం సిపి శ్రీనివాస్ ఆదేశాల మేరకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. సద్దుల బతుకమ్మ వేడుకలు జరిగే ప్రదేశంలో పోలీసులు మఫ్టీలో ఉంటారని స్త్రీల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే కఠినంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు. దసరా వేడుకల రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ చేస్తామని వెల్లడించారు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేశామన్నారు కార్యక్రమంలో సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై లక్ష్మణ్ రావు పాల్గొన్నారు.

## బతుకమ్మ, దసరా పండగల సందర్భంగా ఇసుక లారీలను నిలిపివేయాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గణేష్



**మంథని టౌన్ అక్టోబర్ 10 (నినాదం) :** బతుకమ్మ ,దసరా పండుగను దృష్టి లో ఉంచుకొని ఇసుక లారీలను నిలిపివేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ గురువారం డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సాంప్రదాయాలకు, సంస్కృతికి అతిపెద్ద పూల బతుకమ్మ అయినా సద్దుల బతుకమ్మను మహిళలు ఘనంగా నిర్వహించు కుంటారు కావున మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలతో ఊరేగింపుగా రోడ్డుమీద నుండి చెరువు గట్టు వద్దకు వెళ్లి చెరువులో నిమజ్జనం చేస్తారన్నారు. జన సందడి ఎక్కువగా ఉంటుంది కనుక ముందస్తుగా భారీ వాహనాలైనా ఇసుక లారీలు మరియు ఇసుక ట్రాక్టర్లను నిలిపివేయాలన్నారు. అలాగే దసరా పండుగ సందర్భంగా కూడా ప్రజలు జమ్మి చెట్టు వద్దకు పెద్ద ఎత్తున తరలి వస్తారని ఇట్టి పండగలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా ఇసుక లారీలు మరియు ట్రాక్టర్లను నిలిపివేసే విధంగా సంబంధిత అధికారులు ముందుస్తుగా చర్యలు తీసుకొని ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

# విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించే దిశగా కృషి చేయాలి

- కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల టౌన్ అక్టోబర్ 10 నినాదం న్యూస్ :** విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి, మంచి భవిష్యత్తు అందించే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన ఉపాధ్యాయులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్యతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులకే ఉంటుందని, పిల్లలు ఎక్కువ సమయంలో పాఠశాలలో ఉపాధ్యాయులతోనే గడుపుతారని అన్నారు. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి కట్టుబడి ఉందని, ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయడం ద్వారా సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. అతి తక్కువ సమయంలో డి.ఎస్.సి. పరీక్ష నిర్వహించడం, ఫలితాలు ప్రకటించడం, ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వడం జరిగిందని, త్వరలోనే పాఠశాలల కేటాయింపు ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. నియామక పత్రాలు పొందిన ఉపాధ్యాయులు జిల్లాలోని వివిధ పాఠశాలలకు ఎంపిక అవుతారని, ఎక్కడ పని చేసినా ఆ పాఠశాలలోని విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను మెరుగుపర్చడమే లక్ష్యంగా పని చేయాలని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తోటి ఉపాధ్యాయులతో సత్సంబంధాలు కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు అభ్యాసన సామర్థ్యాలలో వెనుకబడిన 5 మంది విద్యార్థులను దత్తత తీసుకొని, మిగతా విద్యార్థులతో సమానంగా తీర్చిదిద్దేలా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. నిబద్ధతతో పని చేస్తూ విద్యార్థుల భవిష్యత్తును సన్మార్గంలో ఉన్నతంగా తీర్చిదిద్దాలని, మంచిర్యాల జిల్లాను రాష్ట్రంలోనే ముందు వరుసలో నిలిపేందుకు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సమన్వయకర్తలు చౌదరి, సత్యనారాయణమూర్తి, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రతన్ టాటాకు ఘనంగా నివాలులర్పించిన సీనియర్ సిటిజన్లు



**కాగజ్ నగర్ అక్టోబర్ 10 (నినాదం న్యూస్):** కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ లో ని సీనియర్ సిటిజన్ కార్యాలయంలో గురువారం పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటాకు ఘనంగా నివాళులర్పించారు .ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ మాట్లాడుతూ పారిశ్రామిక దిగ్గజం,లక్షలాది కార్మికులకు ఉపాది కల్పించిన ఘనుడు,బాధితుల పాలిట ఆపన్న హస్తము, ధాత, వినయశీలని ,గర్వము లేని గర్వించదగ్గ గొప్ప వ్యక్తి మరణం దేశానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు, ఈ ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణ, బి. నర్సయ్య, కోటేశ్వర రావు, రామయ్య, ఏ.నాగేశ్వర్ రావు, చిలుక లక్ష్మీనారాయణ, సామాజిక కార్యకర్త దుబ్బుల జనార్దన్, యువ నాయకులు మార్త రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణా చేస్తున్న నిందితుల అరెస్ట్



**బెల్లంపల్లి అక్టోబర్ 10 (నినాదం న్యూస్):** అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు తాండూరు సిఐ కుమారస్వామి తెలిపారు.గురువారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఈస్ గాం గ్రామానికి చెందిన ఐదుగురు వ్యక్తులు గంజాయి తరలిస్తున్నట్లు అందిన విశ్వసినీయ సమాచార మేరకు మాదారం ఎస్ఐ సౌజన్య తమ సిబ్బందితో ఆకస్మిక తనిఖీలు చేసి వారిని పట్టుకున్నట్లు సిఐ తెలిపారు.నిందితుల వద్ద నుండి1కిలో100 గ్రాముల గంజాయి,ఒక మోటార్ సైకిల్,4సెల్ ఫోన్ లు,27వేల500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు.షేక్ హసమ్,గొర్లపల్లి సందీప్ కుమార్,బండారి శ్యాం,విజయ్ హల్దార్,రాజ్‌కుమార్ సర్కార్ లను అరెస్టు చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ రైస్ స్వాధీనం



**బెల్లంపల్లి అక్టోబర్ 10 (నినాదం న్యూస్):** కాగజ్ నగర్ కు చెందిన సయ్యద్ జావిద్ అనే వ్యక్తి అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ రైస్ ను గురువారం స్వాధీనం చేసుకున్నట్లు కన్నెపల్లి ఎస్ఐ గంగారం తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం టిఎస్19టిఎ6503 వాహనం ద్వారా సుమారు13క్వింటాళ్ల పిడిఎస్ రైస్ సుర్జాపూర్ లోని ఇందూరు లక్ష్మణ్ దగ్గర కొనుగోలు చేసి తీసుకువెళుతుండగా వెంకటాపూర్ గ్రామ శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా పట్టుబడినట్లు ఎస్ఐ తెలిపారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కొత్తపల్లిలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**కరీంనగర్, అక్టోబర్ 10(నినాదం న్యూస్ ):** కొత్తపల్లి మున్సిపల్ పట్టణంలో సద్దుల బతుకమ్మ సంద ర్భంగా కరీంనగర్ పట్టణానికి చెందిన ఆడపడుచులు, చా లామంది కొత్తపల్లి చెరువు వద్దకు వచ్చి వాళ్ళు ఆనందంగా ఉ త్సా హ ం గా బతుకమ్మ ఆడుకొని



ఎంతో ఉత్సాహంగా బతుకమ్మ వేడుకలు జరుపుకొని, కొత్తపల్లి చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేయడం జరిగింది. మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు వీటి ఏర్పాటు దగ్గరుండి పర్యవేక్షించడం జరిగింది.

### పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు

# తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి

- గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి
- మేడిపల్లి పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు బేష్
- మేడిపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ అశోక్ కుమార్




**జగిత్యాల, అక్టోబర్ 10 (నినాదం న్యూస్):** ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని జిల్లా ఎస్ పి అశోక్ కుమార్ సూచించారు.వార్షిక తనిఖీలో భాగంగా మేడిపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని,బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చని అన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం నేరాలు తగ్గుముఖం పట్టాయని అసాం ఘిక కార్యకలాపాలు ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పోలీస్ స్టేషన్ లో పెట్రోల్ కార్ బ్లూ కోట్ సిబ్బంది సమర్థవం తంగా విధులు నిర్వహిస్తున్నారని పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు దూరంగా ఉన్నప్పటికీ 10 నిమిషాల్లో చేరుకునే విధంగా పని చేస్తున్నారని తెలిపారు. పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు. ఈ సంద ర్భంగా పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి, పెం డింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్‌స్టేషన్‌ల పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు.

అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణంలో 5s అమలు చేసిన తీరును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి డ్యూటీల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రిసెప్షన్ వర్టికల్ నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లను పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటాను తనిఖీ చేశారు. రిసెప్షన్ గా ప్రతి దరఖాస్తుపై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్‌లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5%వా% విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్నివిభాగాలు తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నా లజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచిం చారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలి అని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటడం జరిగింది. కార్యక్రమంలో డిఎస్పీ ఉమా మహేశ్వర రావు, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సైలు శ్యామ్ రాజ్,శ్రీకాంత్, నవీన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## మహాగౌరి రూపంలో కనక దుర్గ అమ్మవారు



**జగిత్యాల, అక్టోబర్ 10(నినాదం న్యూస్):** కనక దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో అష్ట లక్ష్మి దేవాలయ అవరణలో నిర్వహిస్తున్న అష్టమ దుర్గా శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.ఇందులో భాగంగా ఎనిమిదవ రోజు గురువారం కనక దుర్గ అమ్మవారు సిద్ధిధాత్రి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. వేదపండితులచే చండిహవనం సామూహిక సప్త హారతులు నక్షత్ర హారతి, మహిళలు, భవానీ దీక్ష స్వాములతో , మాతలు భక్తులతో అమ్మవారు మండపం భక్తుల కోలాహలం తో నిండిపోయింది అనంతరం భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. అనంతరం సప్త హారతులతో మండపం ప్రాంగణం భక్త కీర్తనలతో మారుమోగిందని కనక దుర్గా సేవా సమితి సభ్యులు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**అల్వాల్, అక్టోబర్ 10 (నినాదం న్యూస్):** అల్వాల్ సర్కిల్ పరిధిలోని 135 డివిజన్ అంబేద్కర్ నగర్లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారి మండపం లో ప్రత్యేక పూజలు నిర్వ హించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్. తదనంతరం పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం ఆయన ప్రారంభించారు. భక్తి శ్రద్ధలతో సుఖశాంతులతో ఉత్సవాలను జరుపుకోవాలని అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అమ్మవారిని కోరుకోవడం జరిగిందని అయినా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మాణిక్య రెడ్డి, రవికిరణ్ అంతోని మురళీకృష్ణ, మహిపాల్ రెడ్డి, సుజాత ,భక్తులు కార్యకర్తలు పాల్గొన్నారు .



ప్రత్యేక పూజలో పాల్గొన్న మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, కాలనీ వాసులు

## వీడ్కోలు మిత్రమా..!



రతన్ టాటా మాజీ ప్రేయసీ, బాలీవుడ్ నటీ సిమి గరెవాల్ దిగ్గజ పారిశ్రామికవేత్త, టాటా గ్రూప్ గౌరవ చైర్మన్ రతన్ టాటా మరణం యావత్తు దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేస్తోంది. రతన్ టాటా మృతిపట్ల సినీ, రాజకీయ ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రతన్ టాటా మరణం పట్ల ఆయన మాజీ ప్రేయసి, బాలీవుడ్ నటి సిమి గరెవాల్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మీరు ఇక లేరని అంటున్నారు. ఆ లోటు భరించడం చాలా కష్టం.. వీడ్కోలు మిత్రమా' అంటూ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్‌గా మారింది. బాలీవుడ్ నటి అయిన సిమి గరెవాల్ గతంలో రతన్ టాటాతో ప్రేమలో పడ్డారు. ఈ విషయాన్ని ఆమె స్వయంగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. రతన్ టాటాతో సన్నిహితంగా మెలిగినట్లు తెలిపారు. ఆ తర్వాత విడిపోయామని, అప్పటి నుంచి మంచి స్నేహితులుగా కొనసాగుతున్నట్లు వెల్లడించారు. రతన్ టాటా ఇప్పటికీ అవివాహితుడు. నాలుగు సార్లు పెళ్లి దాకా వచ్చారు కానీ మూడు ముళ్ల బంధంతో ఒక్కటి కాలేదు. లాస్ ఏంజెల్స్‌లో ఉన్నప్పుడు ఒకమ్మాయితో ప్రేమలో పడ్డాను అని టాటా చెప్పారు. 1962 ఇండో..చైనా యుద్ధం కారణంగా ఆమె తల్లిదండ్రులు ఇండియాకు పంపించేందుకు అంగీకరించలేదు. అలా లవ్ మ్యారేజ్‌కు బ్రేక్ పడిందని తెలిపారు.

## సినిమా నినాదం

# వార్2కి తారక్ రెడీ

తారక్ లేటెస్ట్ ఫిల్మ్ 'దేవర' హిట్టవ్వడంతో ఆయన మరింత జోష్‌లో సినిమాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన ప్రశాంత్ నీల్‌తో పాటు యశ్ రాజ్ ఫిల్మ్స్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్ లోని వార్ 2 సినిమాలో పనిచేస్తున్నాడు. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ హీరోగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఎన్టీయార్ విలన్‌గా నటిస్తున్నారు. ఈ సినిమాలో తారక్ -హృతిక్ రోషన్‌కు మధ్యలో భారీ యాక్షన్ ప్యాక్‌డ్ సీక్వెన్స్ ప్లాన్ చేస్తున్నారట ఫిల్మ్ మేకర్స్.



ఈ యాక్షన్ సీక్వెన్స్‌కి సంబంధించిన ఓ అప్డేట్ బయటకొచ్చింది.. ఇంతకీ అదేంటంటే..వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్‌లో భాగంగా నిర్మిస్తున్న ఈ ఫిల్మ్ షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. ఇప్పటికే సినిమా మేజర్ పోర్షన్ షూటింగ్ పూర్తయింది. ఎన్టీయార్, హృతిక్ రోషన్ మధ్య జరగనున్న యాక్షన్ ప్యాక్‌డ్ క్లైమాక్స్ ఒక్కటి ఇంకా బాకీ ఉంది. దీంతో వచ్చే ఏడాది నవంబర్‌లో ఈ పార్ట్‌ని చిత్రీకరించడానికి సినీ యూనిట్ సిద్ధమైంది. డైరెక్టర్ ఆయాన్ ముఖర్జీ ఎన్టీయార్‌ని ఎలా ఉపయోగించుకొన్నాడని సర్వత్రా ఆసక్తి నెలకొంది. వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్‌లో భాగంగా దర్శక నిర్మాత ఆదిత్యా చోప్రా ఇప్పటికే ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్ సినిమాలని ఇన్‌క్లూడ్ చేశాడు. ఫ్యూచర్‌లో టైగర్ 3, ఆల్ఫా, పఠాన్ 2, టైగర్ వర్సెస్ పఠాన్ చిత్రాలను ప్లాన్ చేస్తున్నాడు.

### ఓటీటీ ప్లాట్‌ఫాంపైకి

# వెట్టైయాన్



తమిళ సూపర్‌స్టార్ రజినీకాంత్ నటించిన చిత్రం వెట్టైయాన్. జై భీమ్ ఫేం టీజే జ్ఞానవేళ్ దర్శకత్వం వహించిన ఈ మూవీ నేడు ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైంది. వెట్టైయాన్ మిక్స్‌డ్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. కాగా ఇప్పుడిక డిజిటల్ ప్లాట్‌ఫాంకు సంబంధించిన వార్త బయటకు వచ్చింది. వెట్టైయాన్ పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రీమియర్ కానుంది. అమెజాన్ ప్రైమ్ భారీ మొత్తానికి ఓటీటీ స్ట్రీమింగ్ రైట్స్ దక్కించుకున్నట్టు సమాచారం. అయితే ప్రీమియర్ తేదీపై క్లారిటీ రావాల్సి ఉంది. ఈ మూవీలో దుషారా విజయన్, రితికా సింగ్ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. ఫహద్ ఫాసిల్, మంజు వారియర్, రానా దగ్గుబాటి, రావు రమేశ్, రోహిణి మొల్లేటి కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుబాస్కరన్ తెరకెక్కించారు. ఈ మూవీకి మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ దేశంలో ఆడపిల్లలకు భద్రత లేదు.. కానీ పోరంబోకులకు బాగా భద్రత ఉందంటూ బాధితురాలికి న్యాయం కావాలని డిమాండ్ చేస్తున్న సన్నివేశాలతో షురూ అయిన ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది.

## స్మోకింగ్ చేస్తూ ... కెమెరాకు చిక్కిన విష్ణుప్రియ



బిగబాస్ తెలుగు సీజన్ 8 అనుకున్న విధంగానే రోజుకో మలుపు తిరుగుతూ ఉంది. సెప్టెంబర్ 1న మొదలైన ఈ రియాలిటీ షోకు వచ్చిన 14 మందిలో ఆరుగురు ఎలిమినేట్ అయి ఇంటికి వెళ్లిపోయారు. ఆపై అంతకుముందు సీజన్‌లలో పాల్గొన్న వారు 8 మంది కొత్తగా వైల్డ్ కార్డ్ ద్వారా ఎంట్రీ ఇవ్వడంతో హౌజ్ ఇప్పుడు కంటెస్టెంట్స్‌తో కలకలలాడుతుంది. వాళ్లు రాగానే ఎలిమినేషన్ జరగడం రెండు వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడం కూడా జరిగిపోయి మళ్లీ అంతా నార్మల్ గేమ్‌కు వచ్చారు. అయితే ముఖ్యంగా ఈ సమయంలోనే హౌజ్‌లోని మెంబర్స్ నడవడికను బిగ్‌బాస్ యావత్ రాష్ట్ర ప్రజల ముందు ఉంచుతోంది. ఇక కంటెస్టెంట్స్ తమ ఓపికను,అలవాట్లను కంట్రోల్ చేసుకోలేక తమ వాస్తవ ప్రవర్తనతో అడ్డంగా బుక్ అవుతున్నారు. రెండు వారాల క్రితం ఇద్దరు మేల్, ఫిమేల్ కంటెస్టెంట్స్ మధ్య ఏదో జరుగుతుందంటూ సోషల్ మీడియాలో రచ్చ కాగా తాజాగా విష్ణుప్రియ ఆ లిస్టులో చేరింది. ప్రస్తుతం ఈ సీజన్లో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్, ప్రజల్లో గుర్తింపు ఉన్న యాంకర్ విష్ణుప్రియ పొగ తాగుతూ కెమెరాలకు చిక్కింది. ఇటీవల హౌజ్‌లోకి వచ్చిన అనంతరం ఓ ఎపిసోడ్‌లో నిఖిల్ మణికంఠను అమాంతం ఎత్తుకెళ్లి స్విమ్మింగ్ పూల్ పడేస్తున్న సమయంలో బ్యాగ్రౌండ్‌లో ఉన్న స్మోకింగ్ జోన్‌లో విష్ణుప్రియ సిగరెట్ తాగుతూ కనిపించింది. అయితే, అక్కడున్నది సీత అని కొందరు డౌట్ పడినప్పటికీ ఆరోజు ఎపిసోడ్‌లో విష్ణుప్రియ ధరించిన బ్లాక్ అండ్ వైట్ బుల్లి గౌను బట్టి అక్కడున్నది విష్ణు ప్రియనే అని నిర్ధారణ చేస్తున్నారు.

# మళ్లీ తెరపైకి పూర్ణా మార్కెట్..

అక్కినేని నాగార్జున హీరోగా నటించిన శివమణి సినిమాలో వచ్చే పూర్ణా మార్కెట్ ఎంత పాపులర్ అయిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అయితే చాలా రోజుల తర్వాత పూర్ణా మార్కెట్‌ను సిల్వర్ స్క్రీన్‌పై మరోసారి చూడబోతున్నారు టాలీవుడ్ సినీ జనాలు. ఇంతకీ ఎలా అనే కదా మీ డౌటు. వరుణ్ తేజ్ నటిస్తోన్న మట్కా సినిమా కోసం వింటేజ్ వైజాగ్ బ్యాక్ డ్రాప్‌లో పూర్ణా మార్కెట్ (ప్రస్తుతం లేదు)తోపాటు పలు ప్రాంతాలను రీక్రియేట్ చేశారు. పూర్ణా మార్కెట్.. మట్కా.. బిహైండ్ ది గేమ్.. యాక్ట్ 1 అంటూ మేకర్స్ ఓ వీడియోను రిలీజ్ చేశారు. పూర్ణా మార్కెట్ సినిమాకే హైలెట్‌గా నిలువబోతున్నట్టు విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి. మట్కా కోసం మేకర్స్ ఇప్పటికే 1980 బ్యాక్‌డ్రాప్ వైజాగ్ లొకేషన్స్ రీక్రియేషన్‌కు సంబంధించి లాంచ్ చేసిన స్పెషల్ గ్లింప్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. పలాస 1978 ఫేం కరుణకుమార్ దర్శకత్వంలో పీరియాడిక్ బ్యాక్ డ్రాప్‌లో వస్తోన్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని నవంబర్ 14న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు తెలియజేస్తూ.. వరుణ్ తేజ్ సూట్‌లో సూపర్ స్టైలిష్‌గా సిగరెట్ తాగుతూ.. మెట్లు దిగుతున్న పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రాన్ని వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు.



# త్వరలో మహాకాళి..

హనుమాన్' తో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ తన సినిమాటిక్ యూనివర్స్‌లో వరుస చిత్రాలు వస్తాయని ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ క్రమంలో జై హనుమాన్ రూపొందుతున్నట్లు ప్రకటించి ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచారు.



ఈ నేపథ్యంలో ఈ యూనివర్స్‌లో తానొక్కడినే కాకుండా ఇతరుల దర్శకత్వం లోనూ సినిమాలు వస్తాయని తెలిపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా ఈ యూనివర్స్‌లో మూడో చిత్రంగా ఫస్ట్ ఇండియన్ ఉమెన్ సూపర్ హీరో చిత్రం మహాకాళి రాబోతున్నట్లు తాజాగా ఈ రోజు(గురువారం) అధికారికంగా ప్రకటించి సినిమా ఎనౌన్స్‌మెంట్ గ్లిమ్స్ విడుదల చేశారు. ప్రశాంత్ వర్మ కథ, స్క్రీన్ ప్లే అందించిన ఈ మూవీకి పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహిస్తుండగా దుగ్గల్ సమర్పణలో స్టూడియోస్ బ్యానర్‌పై రివాజ్ రమేష్ దుగ్గల్ నిర్మాణ రంగంలోకి అడుగుపెడుతోంది. ఈ సినిమాను పాన్ ఇండియాగా ఐమాక్స్ 3డీలో విడుదల చేయనున్నారు. బెంగాల్ నేపథ్యంలో ఆధ్యాత్మిక, పౌరాణిక అంశాలను మిళితం చేస్తూ అద్భుతమైన విజువల్స్, ఎమోషనల్ గ్రిప్పింగ్ కథనంతో ఈ 'మహాకాళి' అనే సినిమాను తెరకెక్కిస్తున్నట్లు ప్రకటించారు. ఇది భారతదేశం నుంచి వస్తున్న మొదటి మహిళా సూపర్ హీరో చిత్రం, విశ్వంలోనే అత్యంత క్రూరమైన సూపర్ హీరో చిత్రంగా మేకర్స్ అభివర్ణించారు. తజాగా విడుదల చేసిన పోస్టర్‌లో ఒక అమ్మాయి తన తలను పులికి తాకించి ఉండడం బ్యాగ్రౌండ్‌లో విలేజ్ సెటప్ ఉండి ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741